శ్రీ శ్రీధరాయనమః.

శ్రీమద్వేంకటేశ్వరవరప్రసాదలబ్ధసారస్వతవిచిత్రహరితసగోత్ర
పవిత్రాపస్తంబసూత్రశృంగారకవిత్వవైభవతక్కెళ్ళపాటి
వేంకటమంత్రి తనూభవ సరసపాండిత్య లింగనా
మాత్య ప్రణీతంబయిన పద్యకావ్యమగు

ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము.

ఇయ్యది

శ్రీమదముద్రిత గ్రంథచింతామణి పత్రికాధిపతులచేఁ

బరిష్కరింపఁబడి

శ్రీమత్సరస్వతీ నిలయ ముద్రాక్షరశాలయందు ముద్రితమై
పత్రికాధిపతులచేఁ బ్రకటింపఁబడియె.

నెల్లూరు.

1-5-91.

వెల అణాలు పండ్రెండు.

కాపీరైటు చేయఁబడినది.

శ్రీ శ్రీధరాయనమః.

శ్రీమద్వేంకటేశ్వరవరప్రసాదలబ్ధసారస్వతవిచిత్రహరితసగోత్ర
పవిత్రాపస్తంబసూత్రశృంగారకవిత్వవైభవతక్కెళ్ళపాటి
వేంకటమంత్రి తనూభవ సరసపాండిత్య లింగనా
మాత్య ప్రణీతంబయిన పద్యకావ్యమగు

ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము.

894.8131
LIN-U

ఇయ్యది

శ్రీమదముద్రిత గ్రంథచింతామణి పత్రికాధిపతులచేఁ

పరిష్కరింపఁబడి

శ్రీమత్సరస్వతీ నిలయ ముద్రాక్షరశాలయందు ముద్రితమై
పత్రికాధిపతులచేఁ బ్రకటింపఁబడియె.

నెల్లూరు.

1891.

వెల అణాలు పండ్రెండు.

కాపీరైటు చేయఁబడినది.

లోహితాస్యుని పూర్వజన్మవృత్తాంతము ౬౧
నలకూబర శాపకారణము ౬౩
నలకూబర శాపానుగ్రహము ౬౪
వీరబాహునిపూర్వజన్మవృత్తాంతము... ... ... ౬౫
శమనుని విశ్వామిత్రుఁడు చండాలునిగశపించుట ౬౭
కాలకౌశికుని పూర్వజన్మవృత్తాంతము ౬౯
విశ్వామిత్రుని మనఃఖేదంబుసుయజ్ఞుండుడుపుట ౭౦

ఈగ్రంథముపై నితరుల యభిప్రాయంబులు.

1. అయ్యా! తమరువెనుకటిపత్రిక లిప్పించేపక్షమునకు నొకరిద్దరుచందాపంపించి చందాళ్లోఁజేరవలెననియున్నారు. ఉత్తరహరిశ్చంద్రకథప్రారంభించిన మొదటిపత్రికమొదలుకొని కావలెనన్నారు. కనుకవైనము దెల్పఁగోరుతాను.

ఖింగినిపల్లె. 22—1—91 } మద్దిపాటి, రామకృష్ణమాచార్యులు.

2. అయ్యా! తమరిప్పుడు ముద్రించుచున్న "ఉత్తరహరిశ్చంద్రచరిత్రము" లోని కొన్నిపద్యములువిని యానందించియస్మన్మిత్రులును, యిక్కడి, డి॥కోర్టుప్లీడరును అగు, మ॥ నిడమర్తిజలదుర్గప్రసాదరాయఁడుగారు మీచింతామణికిఁ జందాదారుగానుండఁగోరినారు.

చిత్తగించవలెను.
మిత్రుఁడు.
రాజమంద్రి. 8—3—91 } డ్డాది, సుబ్బారాయఁడు.

3. పండితవర్యా! మార్చినెలపత్రికయందినది. ఉత్తరహరిశ్చంద్రకథయందలియుత్తర శబ్దము సార్థకమగునట్లుదలంచఁదగియున్నది.

ఇచ్ఛాపురము. గంజాముజిల్లా. 10—3—91 } యుష్మద్విధేయుఁడు, మచ్చ, వేంకటకవి.

ఈగ్రంథమందలివిషయసూచిక.

విషయములు.	పుట
(ప్రథమాశ్వాసము.)	
అవతారిక	
వస్తువ్యంతములు	
కథాప్రారంభము	
సాయంతనవర్ణనము	౧
ప్రాతఃకాలవర్ణనము	౧
ఆశ్వాసాంతము	౧
(ద్వితీయాశ్వాసము.)	
చంద్రమతిపూర్వచరిత్రము	౧
మణిమాలికావృత్తాంతము	[illegible]
కుశానాభూధరుని చరిత్రము	[illegible]
ఆశ్వాసాంతము	౩
(తృతీయాశ్వాసము.)	
వసంతవర్ణనము	౩
వనవిహారవర్ణనము	౩
వార్విహారవర్ణనము	౩
చంద్రమతీ సతీవర్ణనము	౩
సాయంసమయాదివర్ణనము	౪
ఆశ్వాసాంతము	౪
(చతుర్థాశ్వాసము.)	
చంద్రమతి పూర్వజన్మవృత్తాంతము	౫
కలకంధరాభివర్ణనము	౫
కేదారగౌరీవ్రత నిర్ణయవర్ణనము	౫
హరిశ్చంద్రుని పూర్వ జన్మవృత్తాంతము	౫

శ్రీ శ్రీధరాయనమః.

ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము

పీఠిక.

(:*:)

1. ఈగ్రంథమును దక్కొల్లపాటిలింగనామాత్యుఁడు రచియించెను. ఇతనితల్లి సూరమ్మ. తండ్రి వేంకటపతి. తాత బిట్టయ్య. హరితసగోత్రుఁడు. ఆపస్తంబసూత్రుఁడు. శ్రీమద్వేంకటేశ్వరవరప్రసాదలబ్ధవిచిత్రశృంగారకవిత్వవైభవుండు. ఈకవి తన యౌవనమునందు "మదనమోహినీ విలాసమును" ప్రౌఢిమదశయందు "సూర్యతనయాపరిణయమును" ఆవెనుక "విద్యుత్ప్రభావిలాసమును యక్షగానముగాను" దరువాత యఱువది యేండ్ల ప్రాయముననీ ప్రబంధమును వ్రాసినట్టవతారికయందలి 16 పద్యమువలనఁ దెలియుచున్నది. ఇక్కవికృతకృతులలో విద్యుత్ప్రభావిలాసము దక్కఁ దక్కిన గ్రంథములిలవెలయుచున్నవి. సూర్యతనయాపరిణయమును మేమీమధ్య చెన్నపట్టణమునఁ "ప్రాచ్యభాషాలిఖితగ్రంథసర్వతీ భండారము" (ఓరియంటల్ లైబ్రరీ)లోఁ జూచితిమి.

2. ఉత్తరరామాయణము, ఉత్తరహరివంశములోనగు గ్రంథములవలెనీగ్రంథము "ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము" అని వాడఁబడుటవలనఁ బూర్వహరిశ్చంద్రోపాఖ్యానమొకటియున్నట్టు "ఉత్తర" శబ్దము చెప్పకయ చెప్పుచున్నది. లోకమునందంతటఁ బ్రశస్తమయియున్న శంకరకవి హరిశ్చంద్రపద్యకావ్యకథను బూర్వహరిశ్చంద్రోపాఖ్యానముగా నెన్నఁదగియున్నది. అది సనఁగా, గాధిపట్టి చలపట్టి త్రిశంకుపట్టి నిరాజ్యపదభ్రష్టునిఁ జేయఁబూనినది మొదలుకొట్టి చివరకునతఁడు సత్యవాక్యపరిపాలనము చేమరల రాజ్యమేలు వఱకునుగల కథను బూర్వహరిశ్చంద్రోపాఖ్యానముగా గ్రంథములవలనఁ దెలియఁబడుచున్నది. తర్వాత హరిశ్చంద్రాదుల పూర్వవృత్తాంతములను దెలుపు కథయంతయు నుత్తరహరిశ్చంద్రోపాఖ్యానముగా నెన్నినట్టు దెలియుచున్నది.

3. ధర్మజుఁడరణ్యవాససంశీలుఁడై యుండుతఱి మార్కండేయమునిచే నీహరిశ్చంద్రుని చారిత్రముఁ దెలుపఁబడినట్టు మార్కండేయపురాణమువలన స్పష్టము. పూర్వహరిశ్చంద్రోపాఖ్యానమును శంకరకవి యైదాశ్వాసములుగల పద్యకావ్యముగా వ్రాసియున్నాఁడు. ఇది "నెల్లూరికావ్యము" అని వాడఁబడుచున్నట్టును, దీని "నెల్లూరిశంకరకవి" వ్రాసినట్టు ప్రాణ్యమునందు వ్రాయఁబడియున్నను గ్రంథమునందగుపడదు. ఇందుషుమారు వేయిపద్యములకుఁ బైగానున్నయవి. ఈపూర్వహరిశ్చంద్రోపాఖ్యాన

ముసే, వీరశరభేంద్రుఁడను మఱియొకకవియైదాశ్వాసములుగలవేఱొండుపద్య ముగావ్రాసియున్నాఁడు. ఈప్రబంధము "కంచికావ్యము" అనివాడఁబడు ట్టును, దీనిని "కంచిశరభయ్య" వ్రాసినట్టును, యిందు దాదాపుగా 1050 ప లున్నట్టును బౌర్ణ్యమునందే వ్రాయఁబడియున్నయవి. ఇది, ఓరియంటల్ యందున్నయది. ఇంతియగాక యీపూర్వహరిశ్చంద్రోపాఖ్యానమును "గౌరన షుమారు 5400 పాదములుగల ద్విపదకావ్యముగాను; ధనాల దేవరాజనా గ్రణి 1859 సంవత్సరమున వాక్యగ్రంథముగాను; కందుకూరువీరేశలింగము గారు గద్యపద్యాత్మకమగు "సత్యహరిశ్చంద్రనాటకము" గాను, పేరుతెలియ యొకరు "హరిశ్చంద్రచరిత్రము" అనికొంతకథవచనరచనగాను, మఱికొందఱ గానములుగాను వ్రాసియున్నారు. ఈపూర్వహరిశ్చంద్రకథనుసంధించివస కాఁడగు బట్టురామరాజభూషణుఁడు "హరిశ్చంద్రనళోపాఖ్యానము" అ శ్లేషకావ్యమునువ్రాసియున్నాఁడు. పెండియునడిదము బాలభాస్కరకవితను డగుసూరనకవిప్రణీతంబై 'పిల్లవసుచరిత్రము, పాణింధమము' అనిపేర్కొ "కవిజనరంజనము" అనుమహాప్రబంధమునందుఁ జంద్రమతీవివాహచరిత్రము త్రిముగూర్పఁబడియున్నది. ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానమును జంద్రశేఖరుఁ కకవిద్విపదకావ్యముగాను, శ్రీమాన్ కొమాండూరు అనంతాచార్యులవారు హరిశ్చంద్రకథ"యనుపేర, వచనముగానువ్రాసియున్నారు.

4. ఇయ్యుత్తరహరిశ్చంద్రపద్యకావ్యముదాదాపుగా 670 పద్యములు ద్భుతంపుఁగథలనొప్పి నాలుగాశ్వాసములుగశోభిల్లుచున్నయవి. వీనిలో మొ శ్వాసమునందు హరిశ్చంద్రుఁడు చక్రవర్తియగుటకుఁ గారణమునుదెలుప న్నది. రెండవయాశ్వాసమునందుఁ జంద్రమతీసతీగళమంగళసూత్రముపరుఁ నుపట్టకయుండుటకుఁగారణమునుమిగులఁ జిత్రముగాలిఖియింపఁబడియున్న డవయాశ్వాసమునందువసంతర్తువర్ణనమును, జంద్రమతీలీలోద్యానవిహారవ విహారమును, హరిశ్చంద్రుఁడుమృగయాసక్తుండయివిచ్చేసి చంద్రమతినిమం మంబునఁజూచివరించుటయును, మయునిచేఁ జంద్రమతిహరిశ్చంద్రునకు వివా ర్పఁబడుటయుఁ గుమారోత్పత్తియులోనుగాఁగల కథలు గలిగియున్నయవి యాశ్వాసమునందుఁ జంద్రమతీహరిశ్చంద్రులుపూర్వదేహంబునహాళి కాం కలకంధరానీలలోహితరాజన్యులవృత్తాంతంబును, కేదారగౌరీవ్రతమాహాత్మ్య త్తృకశాపంబుననలకూబరుండు లోహింతుండైజన్మించుటయు, యముండువీర డగుటయు, యమశనైశ్చరాశ్వనేయులజననప్రకారంబును, శని కాలకౌశి యు, హరిశ్చంద్రుండురాజసూయంబొనర్చుటయు లోనగుకథలొప్పియున్న

5. ఇక్కవి కవితారచనానైపుణ్యముంబట్టి నిఘంటుకర్తలగు శ్రీమాన్ బహుజనపల్లి సీతారామాచార్యులవారి "శబ్దరత్నాకరము" అను తెలుఁగు నిఘంటువునందు, విభజించఁబడిన 6 తెగల కృతులలో నీగ్రంథము నాలవ తెగయందుఁ జేర్చఁబడియున్నది. ఆది సరియనితోఁచెడి. ఈప్రబంధమందలి కథలించుక చిత్రములుగానున్నను గొన్నికొన్ని స్ఖాలిత్యంబులగు పడుచున్నవి. అవియనఁగా, రెండవ యాశ్వాసమందలి, 49 పద్యములో "యాపన" శబ్దప్రాసమునుగూర్చి విచారించుఁడు. యౌవనశబ్దమునువ్రాయునపుడు "యవ్వనము" అనివకారద్విత్వమువలనఁ బ్రయోజనమగుపడదు. ఇప్పద్యమునందు వకారద్విత్వరహితమయ్యెనేని బ్రాసభంగమయ్యెడి. అటులగాక వకారద్విత్వసహితమయ్యెనేనిలక్షణవిరుద్ధంబౌనని శంకవొడమెడి. "తారుణ్యంయౌవనంసమే" అనిఅమరము ద్వితీయకాండ 299 శ్లోకమునందగుపడుచున్నది. "యూనోభావః యౌవనం" అనువిగ్రహమునుబట్టియు మఱియునప్పకవీయము ద్వితీయాశ్వాసమునందు వ్రాయఁబడిన "క॥యౌవనయౌతకకౌస్తుభ। సౌవర్ణకయౌవరాజ్యసౌవీరమహీ।దౌవారికశబ్దంబులఁ।దావుకొను ద్వితీయవక్రతమములు మొదలన్॥" అను నీపద్యమునుబట్టియు, పెండియమనుచరిత్రము ప్రథమాశ్వాసమునందలి, ఉ॥"యౌవనమందు యజ్వాయుధనాథ్యుఁడు నైకమనీయకౌతుక। శ్రీవిధికూఁకటుల్గొలిచిచేసినకూరిమిసోమిదమ్మసా।ఖ్యానహన్యైభజింపసుఖులైతలిదండ్రులుగూడిదేవియుం। దేవరవోలె" ననుపద్యముఁబట్టియు, పటియుఁబింగళి, సూరనార్యకృతమగు "ప్రభావతీప్రద్యుమ్నము" పంచమాశ్వాసమునందు, క॥ ఏవిధిఁబతి వేడినపుం। భావాదినిలజ్జవెట్టిపడఁగానితుడన్ । యౌవనవుఁజీదరంగొని।భావజుసివమెత్తియతివప్రౌఢిమగఆపెన్॥ అనునీపద్యముంబట్టియు, యౌవనశబ్దమువకారద్విత్వరహితముగాననేకప్రయోగంబులగుపడుచున్ననునిక్కవియౌవనశబ్దమునుప్రాసమందువకారద్విత్వసహితములగు "ఎవ్వరు- ఇవ్వన- నెవ్వగ" ననుపదములతోఁగూర్చివ్రాసినందుననదీనివకారద్విత్వసహితమగు పదమని కవి యభిప్రాయపడినట్టుతోఁచుచున్నది. అట్టియాధారమెచ్చటనుమాకుఁ గన్పట్టకుండుటచేద్విత్వరహితముగానే ప్రాసస్థానమందు యౌవనశబ్దమునుముద్రింపించితిమి. కవికర్ణరసాయనమును ముద్రింపించిన కొందఱుపండితలుమాత్రముమూడవయాశ్వాసము 13–143 పద్యములలో "సరసిజనేత్రిపాల్వ్రెగశైశవయవ్వనసంధిచూడఁగన్" అనియును, "మహితయవ్వనమంథానమథితశిన" అనియునివ్విధముగ వకారద్విత్వసహితముగా "యవ్వనము" అనిముద్రింపియున్నారైనను బైనవ్రాయఁబడిన లక్ష్యలక్షణములఁబట్టియిట్లువ్రాయుటయసంభావ్యము. మఱియుద్వితీయాశ్వాసము 70 పద్యమునందు "దుష్టజనమానినీవ్రతనిష్ఠలడఁతునను చేటగిలిప్రాసమును జూడుఁడు. దుష్టశబ్దముతో నిష్ఠశబ్దముఁబ్రాసయతిఁ జెప

బడియున్నది. ఇచ్చట ప్రాసభంగము గాననిది విచార్యము. ఇంతియగాక చతుర్థాశ్వాసము 186 పద్యములోని ప్రాసమును జూడుఁడు. సంజ్ఞాశబ్దముతో, ప్రాజ్ఞము-ఆజ్ఞానము - సర్వజ్ఞము, అనుశబ్దములు కూర్పఁబడియున్నవి. సంజ్ఞాశబ్దము బిందుపూర్వక "జ్ఞ" కలిగియుండవలయును. ఇట్టి బిందుపూర్వకశబ్దములతో బిందురహిత శబ్దములఁ బ్రాసములఁ జెప్పఁజెల్లను. "క॥ పొందింపవలయు నెల్లెడ । బృందావనచారి పూర్ణబిందు ప్రాసం । బిందీవరాక్షి శిష్యక । నందనఁ జేకొనియె నందనందనుఁ డనఁగన్ ॥" అని అప్పకవీయమున లక్ష్యలక్షణమగుపడుచున్నది. ఈనియమ మిక్కిలికిఁ దెలియదనుటకు 187 పద్యప్రాసమును బట్టి వెదుదీయవలసియున్నది గాననిందుకుఁ గారణము విచారించఁదగ్గది. ఇంతియగాక నిక్కవి కొన్ని కొన్ని స్థలములోను కారసంధిని వదలి వ్రాసియున్నాఁడు. ఎట్లనిన ద్వితీయాశ్వాసము 115 పద్యము. తృతీయాశ్వాసము 161 పద్యములోనగు మఱికొన్నిచోట్లఁ దత లుచుగఁ గనుపడుచున్నది. పైనుదహరించిన సంశయాంశములఁ దీర్మానించుటకు నాలుగైదు ప్రాఁతప్రతులం జూచియుఁ బ్రయోజనమగుపడదయ్యె. మఱియు "వెళ్లు-మళ్లు- యోసమ్మా" లోనగు నప్రశస్త ప్రయోగములచేతను "తింగు తింగున రాట్నంబుఁ ద్రిప్పుచుండె" మొదలగు ననియత ద్విరేఫవృత్తులచేతనిక్కవిత్వము కళంకమును పొందుచున్నది.

6. ఈయుత్తరహరిశ్చంద్రకథను విశ్వామిత్రశిష్యుఁడగు సుయజ్ఞునకు వసిష్ఠుఁడు చెప్పినట్లగుపడుచున్నయది. హరిశ్చంద్రుఁడు విశ్వామిత్రునకు రాజ్యము ధారవోసి వనమునకేఁగఁగా సుయజ్ఞుఁడను భూదేవుని విశ్వామిత్రుఁడు రాజ్యపాలముఁ జేయనియమించినట్లును గడపట హరిశ్చంద్రునకు రాజ్యము నివ్వుమని విశ్వామిత్రుఁడు సుయజ్ఞునాజ్ఞాపించినట్లీగ్రంథముయొక్క ప్రథమాశ్వాసము కథాప్రారంభమందలి 16 పద్యమువలనను, అయ్యుత్తరువుప్రకారము సుయజ్ఞుఁడు హరిశ్చంద్రునకుఁ దనని గాదినములందలి జమాకర్చులెక్క తేర్పఱచి యొప్పగించినట్లు ప్రథమాశ్వాసము 65 పద్యము మొదలు 74 పద్యము వఱకుఁ జూడ స్పష్టమగుచున్నది. ఇఁక శంకరకవికృతపూర్వహరిశ్చంద్రోపాఖ్యాన తృతీయాశ్వాసములోని పద్యములఁ జూడుఁడు. "క. ॥ అని కౌశికునాడఁబడఁ జె । ప్పిన రేశ్వరుఁడంగెనాత్మఁ బెనఁగొను ధైర్యం । బునమఱియేమి బలుకక । వనితాసుత సహితుఁడగుచు వనభూములకున్ ॥ చ. ॥ మునివరుఁడుం దినేశకులముఖ్యుని నిర్మలచిత్తశుద్ధికిన్ । మనమున బాపురే యనుచు మస్తకమూఁచుచుఁ దానయోధ్యకున్ । జనినయమార్గశీలతఁ బ్రజాపరిపాలనమాచరింపస । జ్జనసుతుసత్యకీర్తిఁ బ్రియసంగతితో నియమించి చయ్యనన్ ॥" అని సత్యకీర్తిని బ్రజాపాలనంబు సేయుటకుగా విశ్వామిత్రుఁడు నియమించినట్లగుపడుచున్నది గాని సుయజ్ఞుని రాజ్యపరిపాలనంబు సేయుటకు నియమించినట్లగుపడదు. వీరశరభేంద్రకృతమగు పూర్వహరి

శ్చంద్రోపాఖ్యానమునందు నిప్పట్టున "సకలధరిత్రీపరిపాలనంబున కనువగుదండనాథజనంబులనియోగించె" అని వ్రాయఁబడియున్నది గాని సుయజ్ఞునినియమించి నట్టగుపడము గాన, హరిశ్చంద్రుఁడు రాజ్యపదభ్రష్టుఁడైనతర్వాత ప్రజాపాలన మొనరించినది హరిశ్చంద్రుని మంత్రియగు సత్యకీర్తియో గాదేని విశ్వామిత్రునిశిష్యుఁడగు సుయజ్ఞుండో మనమివ్విషయమును బూర్తిగ విచారించవలసినదిగా నున్నది.

7. ఈగ్రంథమునందలి రెండవ యాశ్వాసములోఁ గోసలదేశాధినాథుఁడగు జ్యోతిష్మంతుఁడనెడిరాజు తనభార్యయగు మాగధీలతాంగియందుఁగలిగిన కన్యకకుఁ జంద్రమతియని నామకరణముఁ జేసినట్లు 24-28 పద్యములయందును, అవ్వల నాకన్యకకు బాల్యంబు జాఱి యౌవనదశ సంప్రాప్తించు తరుణమున నొక యశుభలగ్నంబునఁ బుష్పవతి కాఁగా, నయవిశారదుఁడను సచివపురోహితోపదేశంబున జ్యోతిష్మంతుఁడు నిదురించుతనపట్టింబట్టి యొకపెట్టెం బెట్టి యెట్టకేలకున ట్టేటనెట్టించెననియు నావలఁ గరుణామయుఁడగు మయుఁడా పెట్టెం బట్టుకొని చంద్రమతిన్ది వివి తనవదనుంచుకొని పెంచుకొనుచుండెననులోనగు వృత్తాంతంబులు 30 వ, పద్యము మొదలుగ నాశ్వాసాంతమువఱకుఁ జూచిన గోచరించును. తర్వాత మూఁడవ యాశ్వాసమునందుఁ జంద్రమతిని హరిశ్చంద్రునకిచ్చి మయుఁడు తనయాశ్రమమున నే వివాహ మొనర్చినట్లు 122 మొదలు 150 పద్యములవలనఁ దెల్లమగుచున్నది. శంకరకవికృతపూర్వహరిశ్చంద్రోపాఖ్యానమునఁగాని, వీరశరభేంద్రవిరచితమగు మఱియొండు పద్యకావ్యమగు పూర్వహరిశ్చంద్రోపాఖ్యానమునఁగాని, గౌరనమంత్రిద్విపదమునఁగాని హరిశ్చంద్రునివివాహమునుగూర్చి వ్రాసియుండనందున హరిశ్చంద్రున కెచ్చటవివాహమైనదియో, వివాహమహము నొనర్చినవారెవరో, నిర్ణయించుటమిక్కిలిఁ జిక్కుగనున్న యది వినుఁడు. ఇయ్యుత్తరహరిశ్చంద్రపద్యకావ్యమునందుఁ జంద్రమతితల్లి మాగధీలతాంగి యనియుఁదండ్రి జ్యోతిష్మంతుఁడను రాజనియు నీతఁడు పరిపాలించు దేశము కోసలమనియు నీచంద్రమతిని మయుఁడు హరిశ్చంద్రునకిచ్చి వివాహ మొనర్చి నట్లీగ్రంథము నందును నుత్తరహరిశ్చంద్రద్విపదమందుచు నగుపడుచున్నది. ఇందిట్లుండఁగా నిఁక "కవిజనరంజనము" అనుగ్రంథమునందుఁ జంద్రమతీపరిణయమును గూర్చి వ్రాసియున్న వృత్తాంతమును జూడుఁడు. ఇందిరాసుందరీకేళిమందిరంబగు విజయాస్పదంబను పురవరంబున కధీశుండగు నుశీనరక్షితిపవరాళికిఁ జంద్రమతియనుకన్య జనన మొందిదినదినప్రవృద్ధమానయగుచు యౌవనాభిరామయగుసమయమున జనకుఁడు చంద్రమతిని హరిశ్చంద్రునకిచ్చి నిజపురంబుననేవివాహ మొనర్చినట్లును దర్వాతజాయాపతులు సాకేతంబుఁ జేరినట్లును వ్రాయఁబడియున్నది. హితులారా? ఈసంశయాంశమును విచారించుఁడు. పైరెండుగ్రంథములయందుఁ జంద్రమతీవివాహమును గుఱించి రెండువిధ

ములుగా వ్రాయఁబడియున్నది. ఒకగ్రంథమునందుఁ జంద్రమతీపరిణయము మయుని యాశ్రమంబునజరిగినట్లును మఱియొక గ్రంథమునందుఁ బట్టణంబున జరిగినట్లును, జ్యోతిష్మంతుఁడనురాజుచంద్రమతితండ్రియైనట్లొకగ్రంథమందును, ఉశీనరక్షితిపమౌళిచంద్రమతితండ్రియైనట్లు మఱియొకగ్రంథమందును, చంద్రమతితండ్రి పాలించురాజ్యముకోసలమని యొకగ్రంథమందును, విజయాస్పదపురంబని మఱియొకగ్రంథమునందునిట్లు భిన్నముగావ్రాయఁబడియున్నది. ఇట్టిపరస్పరవిరోధవిషయములఁబట్టియాలోచించఁగా నీయిరువురు మఱియొక హరిశ్చంద్రచంద్రమతులుగా నుండవచ్చునని కొందఱికిసంశయముగలుగుచున్నది. ఇందుముందుహరిశ్చంద్రుని విషయమును విచారింతము.

8. హరిశ్చంద్రుఁడు త్రిశంకునిసుతుఁడని పూర్వోత్తరహరిశ్చంద్రోపాఖ్యానములవలన నగుపడుచున్నందునఁ త్రిశంకుఁడెవనికొడుకని విచారించఁగా నిక్ష్వాకువంశములోని సూర్యారణ్యునికొడుకగు సత్యవ్రతునకుఁ ద్రిశంకు నామాంతరమని "పురాణనామచంద్రిక"యందును హరివంశమందునువ్రాయఁబడియున్నది. విష్ణుపురాణమునందుఁజూడఁగాఁ ద్రియారుణునికి సత్యవ్రతుండుబుట్టినట్లును, ఆసత్యవ్రతుండుత్రిశంకునామంబున వసిష్ఠుశాపంబునఁ జండాలుండైనట్లును వ్రాయఁబడియున్నది. పైరెండుగ్రంథములలో సత్యవ్రతుని (త్రిశంకుని) తండ్రినిగుఱించిభేదముగ వ్రాయఁబడియున్నందున నివ్విషయమును భాగవతమునఁజూడఁగాఁ ద్రిబంధనునకు సత్యవ్రతుండుజన్మించినట్లును సత్యవ్రతునకుఁ ద్రిశంకుండు జన్మించినట్లును వ్రాయఁబడియున్నదిగాఁ బట్టిత్రిశంకుఁడెవరైనది త్రిశంకునితండ్రియెవరైనది పురాణములవలననిర్ణయించుటసంకటముగనున్నయది. * (త్రిశంకుఁడు త్రి=మూఁడు, శంకువు=దోషము, ఆవిగలవాఁడు. అవియెవ్వియన. తండ్రిచిత్తంబునకురామియు, గురుదోగ్ధ్రివధంబును, ప్రోక్షితమాంసోపయోగంబుననునవి.) కాఁబట్టి యియ్యిరువు రెవరైనహరిశ్చంద్రుఁడు త్రిశంకుని కొడుకనిగ్రంథములవలన స్పష్టముగాన హరిశ్చంద్రులిరువురనుట యసంభావితముగనుండునుగదా ? ఇఁకచంద్రమతివిషయమును విచారింతము.

9. చంద్రమతీవిషయమునుగుఱించి 7 వ కలమునందుఁగనుపఱచిన విధముగఁ జంద్రమతీతలిదండ్రులపేరులును వారిపట్టణనామములును భేదముగనున్నందున నొక దానియందలి తలిదండ్రులపేరులకును బట్టణనామములకును మఱియొకదానియందలి విపర్యాయపదములుగనుండునాయని సంశయించి "పురాణనామచంద్రికం" జూడ ["జ్యోతిష్మంతుఁడు. స్వాయంభువు మనువుకొడుకులలో నొకఁడు. కుశద్వీపమునకు రాజు. ఇతనికేడ్గురుకొడుకులు" "ఉశీనరుఁడు. శిబితండ్రి. మహామనువుని పెద్దకొ

* ఈకథ ఎఱ్ఱాప్రగడవిరచిత హరివంశమునఁజూడఁదగు.

ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానపీఠిక.

డుకు. ఇతనిది ఉశీనరదేశము." "కోసలము. సరయూనదీప్రాంతమునసుండు దేశ
మునకు నయోధ్యముఖ్యపట్టణముగాఁగలది యుత్తరకోసలము. మఱియువింధ్యపర్వత
సమీపదేశమునకు శ్రీరాముల పెద్దకొడుకగు కుశునిచేనిర్మింపఁబడిన కుశస్థలినిరాజ
ధానిగాఁగలది దక్షిణకోసలము."] విజయాస్పదము. ఈపేరాచంద్రికయందుఁగా
నఁబడకక్లైనిర్విధముగ వ్రాయఁబడియున్నదిగాని పర్యాయపదములుగ నెచ్చటనుగ
నృట్టనందునఁ చంద్రమతులిద్దఱైరిగదాయని సంశయించుచుండబ్రహ్మశ్రీనోరిగురులిం
గశాస్త్రిగారిచేఁ దెలుఁగునవచనముగా వ్రాయఁబడుచున్న మార్కండేయ పురాణ
మునందు హరిశ్చంద్రుని భార్య "శైబ్య"యనుయువతి యని యున్నయది. లోహితా
స్యుని తల్లి యైనట్లును వ్రాయఁబడియున్నందున మఱియొక సంశయమున కెడమయ్యె.
లోహితాస్యునితల్లి చంద్రమతియనియిదివఱకు మన్నముగ్రంథములవలనఁ దెలిసికొని
యుంటిమిగాని శైబ్యయని తెలియమైతిమి. నిక్కముగ లోహితాస్యుని తల్లి శైబ్యయైనప
క్షమున శైబ్యకుఁ జంద్రమతియనునామాంతరమున్నట్లు మనము రూఢిజేయవలయును.
ఒకపక్షమున శైబ్యకుఁజంద్రమతియని నామాంతరమున్నట్లు మనము రూఢిజేసినను మ
ఱియొకజంద్రమతి గూర్చి యేమిగవిచారించవలయునో దెలియకున్నది. రాజశ్రీ యెన
మండ్రము వెంకటరామయ్యగారి పురాణనామ చంద్రికయందు హరిశ్చంద్రుని భార్య
చంద్రమతియని వ్రాయఁబడియున్నదిగాక శైబ్యయని గాని శైబ్యకుఁజంద్రమతియను
నామాంతరమున్నట్లుగాని వ్రాయఁబడియుండలేదు గాన నీసంశయాంశమును గూ
ర్చి మీరును బూర్ణముగ విచారించుఁడు.

10. ఎనిమిదవకలమునందు వ్రాయఁబడిన సంశయాంశమునుగూర్చి భాగవత
మునుజూచునపుడు మఱియొకచిత్రమగుపడినది. ఎద్దియన. త్రిశంకుఁడుగురుశాపవ
శమునఁ జండాలుఁడై కౌశికునాశ్రయించి యతనిలావునదివిజాలయంబున కరిగిననమ
రులుమన్నింపకఁ ద్రోయఁదలక్రిందుగాఁబడి వైశ్యంబుతోరాఁగఁ గౌశికుఁడు నాకస
మునని లిపెననియు నట్టిత్రిశంకుఁడు హరిశ్చంద్రునిఁగనియెననియు నాహరిశ్చంద్రునిఁ
గౌశికుఁడు యాగదక్షిణమిషమున సర్వస్వమునుహరించి కులహీనుఁగొలువఁబెట్టనతఁ
డుబొంకకనలజడిఁ బొందెననియును, దర్వాత హరిశ్చంద్రునికిఁ బుత్రులులేకనారదు
నుపదేశంబున వరుణోపాసనసతిభక్తితోఁ జేయవరుణుండు ప్రత్యక్షంబుగాఁగ వర
ధీరగుణములచేనొప్పకొడుకుపుట్టెనేని వానిఁబట్టివేల్తుననతండు వరంబిచ్చెననియు
ననియు నవ్వల వరుణప్రసాదంబున రోహితుండనుకుమారుండు జన్మించవరుణుండు
హరిశ్చంద్రునుద్దేశించి పురిటిలోఁబుత్రువేల్వుమనఁగాఁబురుడువెళ్ళినఁగాని పొసఁగ
దన్నట్టును, పురుడువెళ్ళినపిమ్మటఁబండ్లురామిన యాజ్యుఁడనినట్టును, పండ్లువచ్చిన పి
మ్మటఁబడిపండ్లురామిన యోగ్యుఁడనినట్టును,బడిపండ్లువచ్చినపిమ్మట పోకుల కొఁడగ

కపోసంగదన్నట్టును నిట్లుకొడుకుపై మోహంబునం బ్రొద్దుఁబుచ్చుచుండఁగాఁ దతలఁపునెఱింగి వరధీరగుణయుతుఁడగు రోహితుండింట నిలకనడవికేగనిట హరిశ్చంద్రుండు వరుణగ్రస్తుండై మహోదరవ్యాధిచేఁబీడితుండై యుండుటవినిరోహితుండు పురంబునకుఁదిరిగిరా గమకింపనింద్రుండు ముసలితపస్వియైవచ్చి తీర్థాభిగమనంబుఁ జేయుమని చెప్పనతఁడు తిరిగి వనిమొక్కయేఁడు వనంబున సంచరించి క్రమ్మఱఁజనుదెరఁదొంటియట్లనింద్రుఁడై దేండ్లుమరల్చఁగా నాఱవయేటవాఁడడవినుండి యింటికివచ్చుచునజగర్తుమధ్యమపుత్రుఁడైన శునశ్శేపునిఁగొని తనకుబదులు యాగపశువుగాఁ దండ్రికిసమర్పింపనతఁడు పురుషమేధముఁజేసి దేవతలను దనిపెననియు నియ్యాగమునకుఁగౌశికుఁడు హోతగనుండి హరిశ్చంద్రుని [illegible] సంబుగ్రుపజేసెననులోనగు కథనవమస్కంధమందు వ్రాయఁబడియున్నది. ఇందలిసంశయాంశములఁ జూడుఁడు. యాగదక్షిణమిషమున విశ్వామిత్రుఁడు హరిశ్చంద్రుని రాజ్యమును గొనుటకుముందే హరిశ్చంద్రునకు లోహితుఁడు (రోహితుఁడు) అనుసుతుఁడున్నట్టు పూర్వోత్తర హరిశ్చంద్రోపాఖ్యానములవలనఁ దెలియుచుండఁగా భాగవతమునందు హరిశ్చంద్రుఁడు విశ్వామిత్రునివలన నలజడిఁబడినపిమ్మట కొడుకులులేకవరుణోపాస్తిఁజేసెననుట కడునక్కజము. మఱియుసత్యవాక్యపరిపాలనమునకై కులహీనునైనఁగొలిచి సూనృతవాక్యప్రతిష్ఠాపకుఁడని పేరొందిన హరిశ్చంద్రుఁడు తనపుత్రునికిబదులుమఱియొకబాలుని యాగపశువుగఁ జేయుటయుఁద్రిశంకుపట్టినట్టులేనియు బొంకింపసమకట్టి చలపట్టినగాధిపట్టి యట్టియజ్ఞమునకు హోతగనుండిసంతసించి ముఖ్యజ్ఞానంబుఁగృపసేసెననుట నంతకన్నమిగులనబ్బురంబుగనున్నయదిగదా. మఱియుఁజూడుఁడు. పోకలశేషాచలను నాయనిగారిచే రచియింపఁబడిన వసిష్ఠ శ్రీరామసంవాదంబనునగు శ్రీరామహృదయంబను "మద్ఛక్రవర్తుల యింద్రజాలపుఁగథల"లో భాగవతమునందు వ్రాయఁబడినవిధముగఁ బుత్రునివిషయమై వరుణదేవునితో బొంకినకారణముచేత నీవు సత్యశీలుండవుగావని య నసత్యవేణిదర్శనమునీకుఁగలుగునేగాని సత్యవేణిదర్శనమునీకుఁ గలుగనేరదని కుండలిశక్తిప్రత్యక్షంబై హరిశ్చంద్రునితోఁ జెప్పినట్లుగ వ్రాయఁబడియున్నదిగాన నిదియింద్రమహేంద్రజాలపుఁగథగాక నిక్కమైన చారిత్రమేయైనయెడల హరిశ్చంద్రునియొక్క సత్యవాచాధురీణతకు భంగముగలుగుచున్నది. ఆలోచించుఁడు. ఇట్టిపరస్పరవిరోధాంశములను నిక్కముగనిర్ణయించి వ్రాయుటకుఁ బూర్వోత్తరహరిశ్చంద్రోపాఖ్యానము లెందుండి యాంధ్రీకరింపఁబడినవోయట్టి మాతృకలిప్పటికిని మాకుఁ జిక్కనందున మామిత్రులయభిప్రాయములను గనుటకు దీనివిస్తరముగవ్రాసితిమి.

11. ఈగ్రంథ చతుర్థాశ్వాసమునందు " వీరబాహుని పూర్వజన్మవృత్తాంతకథలోఁ ”ద్రిశంకుఁడు సశరీరస్వర్గమపేక్షించి కులగురువగు వసిష్ఠునాశ్రయించ నతఁడు నాకమునకు మెయితోఁ జనఁగూడదనఁ ద్రిశంకుండు వెఱ్ఱిపోకలఁబోయిన కారణముచేనతనిఁ జండాలుండగునట్లుగ వసిష్ఠుండు శపియించినట్లు వ్రాసియున్నది. వెన్నెలగంటిసూరన ప్రణీతమగు తెలుఁగు విష్ణుపురాణమునందును మఱియుఁ దెలుఁగు భాగవతమునందును వసిష్ఠుఁడు త్రిశంకునిఁ జండాలునిగ శపియించినట్లగుపడుచున్నది. వీనియందిట్లు వ్రాసియుండఁగా రాజశ్రీ యెనమండ్రము వేంకటరామయ్యగారి "పురాణనామచంద్రిక"యందుఁ ద్రిశంకుఁడు బొందితో స్వర్గమునకుఁ బోవలెనని వసిష్ఠుని వేఁడినట్టును అందుకతఁడు సమ్మతించనందున నతని (వసిష్ఠుని) కొడుకులదగ్గఱకుఁ బోయి తనయపేక్షఁ దీర్పుఁడని వారిని నిర్బంధించఁగా వారువిసికి త్రిశంకునిఁ జండాలుండగునట్లు శపియించినట్లు వ్రాయఁబడియున్నది. పూర్వోత్తర హరిశ్చంద్రోపాఖ్యానములయందును విష్ణుపురాణమందును భాగవతమునందును వ్రాయఁబడినదానికి విరోధముగ వసిష్ఠునికొడుకులు త్రిశంకుని శపియించిరని వ్రాయుటకు వేంకటరామయ్యగారికెయ్యదియాధారమని గ్రంథములఁ జూడఁగా భాస్కరరామాయణ బాలకాండమునఁ" త్రిశంకుమహారాజు చరిత్రములో" వసిష్ఠపుత్రులగు వాసిష్ఠులు త్రిశంకునికిఁ జండాలత్వముఁ బొందునట్లు శపియించిరని వ్రాయఁబడియున్నదిగాఁబట్టి త్రిశంకునిఁ జండాలునిగ శపియించినది కులగురుఁడగు వసిష్ఠుఁడో గాదేని గురుపుత్రులగు వాసిష్ఠులో నివ్విషయమును బూర్ణముగ విచారించవలయును.

12. ఈప్రబంధముయొక్క చతుర్థాశ్వాసము 147 వ, పద్యమునందు హరిశ్చంద్రునితల్లి " తారకా" రాకాచంద్రనిభాస్యయని వ్రాయఁబడియున్నదిగదా. ఇఁక హరివంశమునందుఁ దెలుపఁబడిన వృత్తాంతమును జూడుఁడు. " సత్యవ్రతుభార్య కేకయకన్య 'సత్యవ్రత ' యనునది హరిశ్చంద్రునింగనియె " ననియెఱ్ఱాప్రగడవిరచిత హరివంశమునందు " సత్యవ్రతుండను రాజు వసిష్ఠునివలనఁ ద్రిశంకుండయ్యె " నను ఘట్టమున వ్రాయఁబడియున్నదిగాన హరిశ్చంద్రునితల్లి తారకయో గాదేని సత్యవ్రతయో యీసంశయాంశమును మనము నిక్కముగఁ దెలుసుకొనవలసినదిగానున్నది.

13. ఈగ్రంథమును మేము 1885 సంవత్సరములోఁ బ్రకటించిన ప్రకటనపట్టిక గ్రంథములలో నొకటిగానున్నందున నీపత్రికకు రెండవతరగతి నిత్యపోషకులగు మహారాజశ్రీ పెరుమారెడ్డి వెంకటరెడ్డిగారు మొదట దీనిం బ్రకటింపఁ బ్రోత్సాహపఱచి తామొక వ్రాఁతప్రతిని మాకుఁ బంపుటఁబట్టి మఱికొన్ని లిఖితగ్రంథముల కొండఱు మిత్రులవలన మేముగసంపాదించి, యీగ్రంథమును ముద్రింపించుటకు 188
నవరి నెలలో నారంభించియుఁ గొన్నియసందర్భములచేనంతరాయములు

ను దిరుగముద్రింపించ సమకట్టి యిప్పటికిముగించి కృతార్థులమైమంటిమి. మఱియునీ గ్రంథముయొక్క మాతృకలిచ్చినవారినామములిందుఁబొందుపరచితిమి.

మ॥రా॥రా॥శ్రీ నెల్లూరుజిల్లా కోర్టుప్లీడరుగారగు నేలటూరు వెంకటరంగాచార్యుల వారు.

,, శ్రీవెంకటగిరిరాజాగారి హిందూహైస్కూలు తెలుఁగుపండితులగు శ్రీమాన్ సరస్వతీ, నృసింహాచార్యులవారు.

,, చెన్నపట్టణముననుండు చెర్చిఆఫ్‌స్కాట్ లెండుమిషన్ కాలేజి తెలుఁగుపండితులగు శ్రీమాన్ కోమాండూరు, అనంతాచార్యులవారు.

,, నెల్లూరు కాపురస్థులగు బ్రహ్మశ్రీ గట్టుపల్లి ఆదినారాయణశాస్త్రులవారు.

,, శ్రీమాన్ శిరోభూషణము రాఘవాచార్యులవారు.

,, పిట్టి వెంకటరెడ్డిగారులోనగు భాషాభిమానుల సహాయమువలననీగ్రంథమునుముద్రింపించి ప్రకటించితిమని విన్నవించుచు నింకనునిందెవ్విధమగు తప్పులున్న మాకుఁదెలుపుటకుఁగాఁబ్రార్థించుచున్నట్టి,

1—5—91.
నెల్లూరు.

ఒడయరు, వీరనాగయ్య,
పూండ్ల, రామకృష్ణయ్య.
శ్రీ "అముద్రితగ్రంథచింతామణి" పత్రికాధిపతులు.

పీఠికలో నెనిమిదవకలమున వ్రాయఁబడినవిధముగ హరిశ్చంద్రునివంశవృక్షము.

హరివంశమునందును పురాణనామచంద్రిక యందును వ్రాయఁబడినవిషయము.	విష్ణుపురాణమునందు వ్రాయఁబడిన విషయము.	భాగవతమునందు వ్రాయఁబడిన విషయము.
సూర్యారణ్యుఁడు	ప్రియారణుఁడు	త్రిబంధనుఁడు
సత్యవ్రతుఁడు. (నామాంతరము త్రిశంకుఁడు.)	సత్యవ్రతుఁడు. (నామాంతరము త్రిశంకుఁడు)	సత్యవ్రతుఁడు.
		త్రిశంకుఁడు
హరిశ్చంద్రుఁడు.	హరిశ్చంద్రుఁడు.	హరిశ్చంద్రుఁడు.
లోహితాస్యుఁడు	లోహితాస్యుఁడు.	రోహితుఁడు.

ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము.

పద్యకావ్యము.

శ్రీకొల్లపాటి లింగనామాత్యప్రణీతము.





శ్రీ శ్రీధరాయనమః.

ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము. పద్యకావ్యము.

ప్రథమాశ్వాసము.

అవతారిక.

౧. శా॥ శ్రీరంజిల్లఁగ శంఖచక్రముల నర్థింజంటకేల్ జేకొనన్ । మారామా
మణికంధరాగ్రకుచసీమల్ సోఁటికింబూనితా । నారాయబ్జకరద్వయంబలరఁగా నానం
దమున్ జెందున । కూరితస్తుత్యచరిత్రు వృష్ణికులచంద్రుం గృష్ణుఁ గీర్తించెదన్ ॥
౨. సీ॥ గ్రుచ్చి శ్రీహరియెత్తుకొనఁగ నేమఱుపాటు బెదరుచే నెదగుండెయదరు
చుండ । మనువిన్నవైఖరిగను పట్టుప్రాణేశు నాననాబ్జము మోదమందియియ్య । కాం
తుండు కౌఁగిటఁగదియించుకుచపాళి నెనయుహస్తము నీగ్గుకిరవొసంగ । మోమరవాం
చ నిమ్ములను బెక్కునపాంగదృక్ప్రభల్ ధవళాబ్జవృష్టిగురియ । నీరధరగతసౌదా
మనీలతికవి । ధంబున స్వయంవరమునధవుని చేతఁ । దవిలి చెలువొందునట్టి మాతల్లిక
మల । రుక్మిణీదేవిమము పేడ్కఁ బ్రోచుఁగాత॥ ౩. చ॥ అలయుమయల్గియుండినఁబ
నాగ్రములంబడి తెమ్మరేటికిం । దలకశిరంబుచేకొనిన నాచురికత్తెను నేనుజూడని ।
చ్ఛలముగనొక్కరీతి నెగసక్కెము సేయఁగవచ్చితంచుమి । క్కిలిజలమూనుగౌరిరతి
కేళికి వేడుశివుండలంచెదన్॥ ౪. ఉ॥ పొంకముగాఁగ నాఁదలను బొంచుకయుండెడు
టిబోటిప । ర్యంకముఁబాయువేళల నిజాధిపుహత్తునటంచు నేమొకా । శంకరుపీ
కెప్పుడును సాముశరీరముతా నెయాయుమా । పంకరుహాయతాక్షి పదపద్మము లె

వృషనాశ్రయించెదన్॥ ౫. ఉ॥ సుద్దులకత్తెయై యెచటఁ జూచిన యేచి చరించు నేరికి
బుద్ధులు చెప్పితాను పలుఁబోఁకలు బోవదొడంగునంచు నో । వద్దను బాయకుండి
వాఁకిలిఁ బాటఁగనీక నాలినే। ప్రొద్దును గాచు క్రొంబనిఁడి బొజ్జగురుస్తును బ్రస్తుతించెదన్॥
౬. గీ॥ వేదవేదాంగ సాహిత్య వివిధగాన । సకలభాషలనీ రేడుజగములందు ।
రలు నిజరూపమేఁ బడివర్ణధామ । మనకుఁ జిక్కినవాణి నెప్పుడు భజింతు ॥ ౭. క॥
రమతి దనునర్చింపని । నరువిద్యోద్యోగనిచయనలినంబులు తా। కరకరి పెకలించుట
ద్విరదముఖుండైన విఘ్నవిభునింగొలుతున్॥ ౮. ఉ॥ పుట్టకుఁబట్టియై పదుచుఁబోఁ
కిఁబుట్టుచు సత్తిహత్తిచేఁ । బట్టగరెంతుగాను కొలుబల్కఁగ జన్నపు బాపఁడైతగన్
జట్టుడిదంబు జేజెమెయి సొమ్ములుగాఁ జముపుల్ ఘటింపుచున్ । బిట్టు ప్రసిద్ధులౌను.
విఖ్యందములన్మదినెంచి మ్రొక్కెదన్॥ ౯. క॥ గర్భితరస రచనాసం।దర్భంబులు
తెలియలేక తగుకావ్యములన్ । నిర్భయతఁ దప్పులెంచే । నిర్భాగ్యపుదుష్కవులకు
యమమగలదే॥ ౧౦. చ॥ నవరసభవ్యకావ్యము ఘనంబుగఁ దారనీకాత్మఁగా
మా । రవితతి మెచ్చఁజేయు నొకొకాంతి విలాస మనోహరాంగియా । యువతి వయో
విభూతి సొబగొందెడు గాంతు వలంచుగాకిలన్ । బ్రవిమలరీతి బాలుమది రంజిలఁగా
టియింపనేర్చునే ॥ ౧౧. వ॥ అని యిష్టదేవతావందనంబును, శిష్టకవిబహూకర
ణంబును, దుష్టకవినిరాకరణంబు నొనర్చుచు నొక్క ప్రబంధంబు నిర్మింప నుద్యోగించి, యా
ర్యజనానుమతంబునఁ బ్రసన్నుండైన వెన్నుండగు శ్రీకృష్ణునకు నంకితంబుగాఁ జే
దలంచుచు॥ ౧౨. ఉ॥ శ్రీరమణీయ నైఖరులఁ జెన్నగుతక్కెడపాటి వంశవి। స్తా
డుగుర్వనార్యుఁడురుధర్మయశోమహితుండు భార్యయా । వీరమయందుఁ గాంచె ను
వేకులఁ జిట్టయ వెంకటామ్రులన్ । వారలలోనఁ జిట్టసచివప్రభుఁ డొప్పె ముకుందభక్తిం
డై॥ ౧౩ ॥క॥ అంగరకులాబ్ధిలక్ష్మిక । లింగమయను సాధ్వి నతఁడు లీలన్ బెండ్లై
సంగతి వెంకటపతియన । నంగజనిభు సుతునిఁ గాంచె నా సతియందున్॥ ౧౪.
పరమసుకృతియా వెంకటపతియు సుజన। మానితాంబుజమార్తాండ ధేనుకొండ । నా
గయామాత్యసత్పుత్రి నన్యతరసు । వర్ణగాత్రి సూరమను వివాహమయ్యె॥ ౧౫. ఉ॥
సారపతివ్రతామహిత సద్గుణశోభిత చిత్తయైన యా । సూరమయందుఁ గాంచె మధు
సూదన పాదసరోజసేవనా । చారుఁడు బంధువర్గవనచైత్రుఁడు వెంకటమంత్రి నన్ను
శ్శం । గారకవిత్వసారపరికల్పకతన్ దగునట్టిసత్కవిన్॥ ౧౬. సీ॥ తగరచించితిని
మదనమోహినీవిలాసంబు మెప్పగ యౌవనంబునందు । భక్తిసూర్యతనయా పరిణ
యంబనెడు ప్రబంధంబు జెప్పితిఁ బ్రౌఢిమమున । నా పెన్క విద్యుత్ప్రభావిలాసము
ద్క ఘటియించితి నియతుగాన రీతి । నలువది యేండ్ల ప్రాయమున నుత్తరహరిశ్చంద్ర
థ నొనర్చు సారమతిని । వెంకటేశ్వర శ్రీరామవిభుల కెలమి। నంకితంబుగ వును జె
ప్పి కృతుల।రీతిని దిగృష్ణునకు సమర్పించియిపుడు। యిలను ధన్యుఁడనైతి నార్యులు నతిం

షష్ఠ్యంతములు.

౧ క॥ చక్రవరాయుధధరునకుఁ । జక్రహితాహితవిశాల ✻ చక్షుష్కృతికిన్ ।
జక్రవ్యాపితతేజ । శ్చక్రునకును విభవనిర్జిత ✻ శతమన్యునకున్॥ ౨ క॥ మధుసూద
నునకు రాధా । మధురాధరసీధుపాన ✻ మదచిత్తునకున్ । మధురానగరవరాధిప ।
మధనునకు సహస్రకోటి ✻ మదనాకృతికిన్॥ ౩ క॥ రామానుజునకు బృందా । రా
మాచరునకు జగదభి ✻ రామాకృతికిన్ । రామావతారునకు వ్రజ । రామాసందో
హహృదయ ✻ రతిరాజునకున్॥ ౪ క॥ హరిశుభనామాంకితునకు । హరివాహనజనకు
నకును హరితేజునకున్ । హరినాయకమిత్రునకును । హరివాహశ్యామునకును ✻ హ
రిశౌర్యునకున్॥ ౫ క॥ శకటాసురబకదైత్యాం । తకునకు షోడశసహస్రతరుణీకృ
గా । ౬ కమలవనభానునకున్ । శుకయోగిప్రణుతపుణ్య ✻ సుచరిత్రునకున్॥

కథాప్రారంభము

వ॥ సమర్పణంబుగా నాయొనర్పంబూనిన సత్యహరిశ్చంద్రోపాఖ్యానంబను మహా
ప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన॥ ౧ క॥ శ్రీయుతదయారతుఁడు కౌం । తే
యాగ్రజుఁ డధికవినయదీపితగంభీ । రాయతపృథుకీర్తి మార్కం । డేయమహామునికి
మ్రొక్కి యేవంబలికెన్॥ ౨ ఉ॥ సాంద్రయశః ప్రతాపజితచంద్రదినేంద్రవిహారుఁడా
హరి । శ్చంద్రధరాతలాధిపుని సత్యవచోవిభవప్రసిద్ధికై । యింద్రసభన్ వసిష్ఠము
మునీశునఁ గౌశికుఁ డెచ్చి దివ్యమౌ । నీంద్రులవద్ద వాదుఘటియించిన నాటి మొదల్
సమస్తమున్॥ ౩ క॥ నృపుఁ బొంకింపఁగ లేకా । తపసియుఁ దుది మోసపోవు తత్కథ
లెల్లన్ । నిపుణతగా వినుపించితి । రిపువన్నెలనేమి నడచె నెఱుఁగింపుదగన్॥ ౪ గీ॥
ముదముతోడ మార్కండేయముని యుఁగాండ । వాగ్రజునిఁ జూచి పల్కె నట్లు భవ్యచింత ।
నాహరిశ్చంద్రుచే దీవులాఱునొకటి । లీల నేలింతు ననుచు గాధేయుఁ డపుడు॥ ౫ సీ॥
కరశంఖచక్రముల్ గరుడాశ్వకలితాంగ । ధవళారుణద్యుతుల్ దవిలి మెఱయఁ । గౌ
టీకరవిదీప్తివాటిల వికసించు । తెలిదమ్మిలన నేత్రదీప్తులడరఁ । గౌస్తుభరత్నము క్తా
దామకము లెదజొడైన హేమోదరపాడి నెఱప । నీలదేహ సువర్ణ చేలప్రభోన్నతుల్ త
తపయోధరతటిత్ప్రతిభఁ దెలుపఁ । బన్నగాధీశుఁ డెసగించు బడగగొడుగు । నీ
డఁ జెలువొందు నిందిరా నేతఁ జేరి । కేల నాహరిశ్చంద్రుఁ మ్రొక్కించి నిలిపి । వినయము
ననిట్టులనె గాధితనయుఁ డపుడు॥ ౬ మ॥ పురుషశ్రేష్ఠ మహాత్మ యీజనపతిన్ బొం
కింప లేకున్నచో । నరుదౌ మత్స్థిరపుణ్యరాశి సగమే నర్పించి యాశాష్టబం । ధురలీ
లంగడగట్టుదాఁ కనిలనెంతో పేర్మి నేలింపుచున్ । సరిగద్దెన్ సురనాథుచెంతఁ బుడ

నుంచఁ బూనితిఁ భూనుతా॥ ౭ క॥ సప్తద్వీపంబులనీ । సప్తాశ్వకులాబ్ధిపూర్ణచ
క్రినిచేతం । దీప్తినేలింపఁగ సం । సప్తకుఁడను నైతినది యశక్యంబనకన్॥ ౮ గీ॥
చక్రమనగాని యిలయెల్ల సాధ్యమగునె । పాపఁగ నామాటఁ జెల్లింపఁ బూనితేని
జక్రమిప్పించి యీతని చక్రవర్తి । జేసి కరుణింపుమనన విశ్రీధరుండు॥ ౯ ఉ॥ ఆవల
జేరఁ దొంగోరులయండకుఁ జక్రముమప్పఁ బూనినై । నావినురాజెదందలఁచినప్పుడెకే
గమవచ్చుసాధ్యముల్ । గావలెనన్న చోటులకు గ్రక్కున లేఖలువ్రాసికట్టిపో । స్మి
నఁబోయి యాజ్ఞ ఘటియించును యీవిభుకైవశంబుగన్॥ ౧౦ క॥ కావునఁ జక్రము
నెవ్వఁడు గావలసినవచ్చుననుచుఁ గమలానాథుం । డావరమునితోఁ బలుకుచు ।
భూవిభుమంత్రోపదేశమునఁ గరుణింపన్॥ ౧౧ క॥ సమ్మతినిఁ జెందిమానియు । న
మ్మనుజేశ్వరు నిజాచయఖిలోర్వీయుని । స్వామ్ముల నేలింత ననుట । క్షమ్మహిమము నీకు రాఘ
టించితిమిటులన్॥ ౧౨ క॥ ఆచక్రవాళమెనయన్ । భూచక్రంబేలునట్టి పుణ్యాత్ముఁ
డుగాఁ । డాచక్రవర్తిగావున । నీచతురాస్యాదు లెఱుఁగ నేలుధరిత్రిన్॥ ౧౩ క॥ న
రవరనాపుణ్యములో । గుఱుతుగ సగి మిచ్చెదనైకొనుమి దెతుదనీ । ధర ఘాయక నిను నిం
ద్రిని । సరిగద్దియసునుతుదికజసంఘము బొగడన్॥ ౧౪ గీ॥ అనుచుఁ గౌశికమహి
తానాడినట్టి । మాటచెల్లించుబుషులెల్లమదినుతింప । హరిహరబ్రహ్మముఖ్యులునానన
య్య । ఘనహరిశ్చంద్రుఁ బట్టంబు గట్టిరేమ॥ ౧౫ గీ॥ స్థిరతరంబుగ రాజ్యంబు సేయు
మనుచుఁ । జెరిబహువిధములను నాశీర్వదించి । యోహరిశ్చంద్ర యేగుమయో
కీవు వ్రాసెదనుయిజ్ఞరత్నసివడిగ ననుచు॥ ౧౬ సీ॥ స్వస్త్యస్తుయజనాదిషట్కర్మ
రతాదిమహితవిశ్వామిత్రమహామునివరుఁడు । తనప్రియశిష్యునుత్తముని నుయజ్ఞభూదే
దీవించిపుత్తెంచినట్రు । యోజనంబెలమిన యోధ్య హరిశ్చంద్రరాజన్యునకు సర్వరా
యుక్త । ముగనిచ్చితి మిపుగుడగజరథతురంగసైన్య నిచయపరిచారకులును । రత్న
భూషణధనధాన్యరాసులెల్ల । తెలియనర్పించి నీనిగాదినములందు । రొక్కమునను
మాకర్పులలెక్కచెప్పి । రమ్మనుచుఁ గమ్మవ్రాసి చేవ్రాలుచేసి॥ ౧౭ క॥ ఒసఁగి హ
రిశ్చంద్రునిఁ డా । వెసఁబంపినసంతసమున వెన్నునకును బ్రహ్మసదాశివకౌ । శి
ముఖ । వసుధామరమణులకెల్లవడిన తలిపుచున్॥ ౧౮ ఉ॥ అంతరథాశ్వకుంజర
భటామలతోఁ జనుదెంచి కాశికా । కాంతుఁడు కాన్క లిచ్చి పొడగాంచిన మెచ్చుచ
నాదరించియు । త్వంతిచమూసమేతుఁడయి యాతఁడు పెంబడిభక్తిగొల్వరా । నిం
పుతుంకదానురథమెక్కి నృపాగ్రణి వైభవంబునన్॥ ౧౯. చ॥ తడయక కాశిఁ
గమఁ దర్శిననృపపుల్ తెరువందు సక్కడ । క్కడ బహుకానుకల్ నిచ్చి పొడగాంచి బలంబు
తోడఁ గొల్వరా । నడచి దినప్రయాణకముల నబురముల్ గహనాపగాగిరుల్ । గ
డచనమీపభూముకు తెకంబున జెందినవార్తఁ దెల్పగన్॥ ౨౦. చ॥ నగరమలంకరింప
రాజులకాజ్ఞ యొసంగుచున్ సుయ । జ్ఞగురుతపోధనుండు రథ సామజ ఘోటక

న్యరాజిమె । హ్వంగఁజనుఁ జేరమంత్రులును భూసురులాప్తులుపౌరులెల్లరా । నగణితవై
భవంబునధరాధిపమౌళినెదుర్కొనెన్ వెసన్॥ ౨౧. ఉ॥ వచ్చునుయజ్ఞుఁగాంచి జన
వల్లభుఁడంతరథంబుడిగ్గుచున్ । హెచ్చినభక్తితో సుతుఁడునాతియుఁదానునతుల్ ఘ
టింపఁగాఁ । బొచ్చములేనిప్రేమనిగమోక్తుల దీవనలిచ్చియాద్విజుం । డిచ్చనుతిం
పుచుండెననిరెన్ రవివంశశశాంకుఁడింపుగన్॥ ౨౨. క॥ గిరిమన్ ద్విజసత్తమమీ ।
గురునికటాక్షంబువలన గురుతరకీర్తి । స్సరిలేనిప్రతిభనొందితి । ధరణిన్ దవన్మహిమ
బొగడఁదరమెమహాత్మా॥ ౨౩. చ॥ అనిన సుయజ్ఞుఁడిట్లనెనృపాగ్రణి మద్గురుబుద్ధి
మందమై । తనసుతపోమహత్వము వృధాయగునంతకులేనియీర్ష్యలోఁ । బెనచుక
నెంతగాయువిధిఁబెట్టెనువిమ్ములమాకునైతమున్ । మనసులురోసెనూనులకు మచ్చర
ముల్ వగునయ్యయెచ్చటన్॥ ౨౪. క॥ సందరయుచుమీసత్యము । నిందింపఁగవచ్చి
తానె నింద వహించెన్ । బొందుగనువిదియకలువల । విందుగతిన్ మీదుమహిమ వృద్ధి
జెలంగెన్॥ ౨౫. వ॥ అనిబహుభంగులఁ బ్రస్తుతించుచు సర్వాంగసువర్ణప్రభాభా
సురంబైనసుమేరు సదృశంబగునత్యున్నతసామజరాజారూఢుంగాఁవించి కాంచనర
థంబులఁబద్భార్యాకుమారుల నరారభేరీపటహధక్కాకాహళ మృదంగసంగీతవాద్య
ప్రఘోషంబులెల్ల నెల్లదేవదుందుభిధ్వానంబులుగగనంబునం జెలంగననిమిషప్రసూన
వర్షంబులుహర్షదెసంగింప, రవిరశ్మికిన్ జోరవయీకఁ దనరుమణిబటుపటాత్కారరవి
స్ఫుటకనకకేతన వ్రాతంబులతినిబడంబుగా, మహావైభవసాంద్రుండై హరిశ్చంద్రధ
రాతలేంద్రుండునిజాగమనంబు కాంక్షించుచుఁ దత్పురంబుననుండి సుయజ్ఞుతోడంజను
దెంచినయాప్తసామంత పురోహితామాత్య బాంధవ పౌరజనపరిచారికశ్రేణులవిశ్ర
తకటాక్షవీక్షణామృతధారాభిషిక్తులంజేసి మధురవచనరచనలనాదరించుచుఁ దరలి
విష్ణుసహస్రారసుదర్శనసాధితంబుగాఁ గలసప్తద్వీపావృతక్షోణీ చక్రంబునకుము
న్నైనాగలోకోర్ధ్వలోకసప్తద్వయంబాక్రమించినిజస్వామియగు బామరస బాంధవా
న్వయసుధాధామునాజ్ఞ జెల్లింపంబూనియున్న చందంబుననొప్పగభీరపరిఖావలయి
తనవరత్నానేకసహస్రశిఖరోన్నతావరణచక్రంబునం దనరారుచునిజాగ్ర కనకకల
శంబుల నూతనజాతరూపజలజాతంబులోయ నిగగనాపగాసంభూతకమలసంచర
చ్చంచరీకపంచయంబు విభ్రాంతినిరంతరంబునుం బరివేష్టింపఁడద్భుతులకద్భుతంబుల
డరనకాలతిమిరోదయంబునకుఁ గారణంబులేమియోయనయనుగాఁ దదినీలాంబువోద
యంచనియుడుప జనంబులకు సంశయంబులుగల్పించుచు నంబరచుంబితజాంబూనద చం
ద్రకాంతనవ్యదివ్యమణిమయ బహువిధశోభితసౌధయూథంబులఁ బెలువొందుచు, మం
దారమాకందచందన కర్పూరకదళికా ఖర్జూరమాలూరకుధువకా గురుమల్లికా క్రము
పున్నాగనారికేళదాడిమీ చంపకాదినానాతరుసంతాన వాసనాభిరామంబులై చై
త్రోద్యాన సమానంబులగు కేళికారామంబుల దీప్యమానమానససనత్సన్నిభంబులగు

సరోవరంబులఁబోలు పలరుచు నైరావత సార్వభౌమనిభంబులగు నిభంబులఁ బుష్పక
మాన విమానంబులగు దివ్యరథసంతానంబులఁగు రంగవాహజవాభంగ సంగతం
లగు తురంగంబుల నకుంఠిత శౌర్యరసోల్లుంఠిత కంఠీరవకిశోరంబులగు వీరానీకంబు
కందనర్పుచు, నిగమశాస్త్రవిభూతిసంపన్నులగు ద్విజబాహుజోరుజాంఘ్రిజజన సమా
జంబుల జెన్నలరుచు, మణిమయగోపురప్రాకారోపరిభాగవిహారోత్సాహ మయూర
రంబులకు నాట్యసంరంభంబు గల్పించుచు భర్మ్యహర్మ్య ఖచితమహేంద్రోపలాగ్ర ప్రభా
మేఘాఘంబులకుఁ బోలు కరిమెఱుంగుఁదీగల నొజ మెలఁగు వారాంగనారత్నంబుల
న్మానగుచు, శశికాంత పద్మరాగ ప్రదీప్తంబులై కర్పూరకుంకుమంపుబూఁతలరంగలరు
ద్వారప్రదేశంబులను మృగమదంబున నలికి ప్రుగ్గులిడిన వడువున ముక్తామణిరంగవల్లికలను
ల్లు మణిమయవేదికాస్థలంబులను హల్లకమల్లికా చంపకోత్ఫుల్లకమలప్రసూననానా
త్రాంబరవితానంబులదంబగు రాజమార్గంబులను నారికేళకదళికాక్రముకేక్షుదండంబు
నిండారు గృహద్వారంబులను మరకతసందోహబంధుర తోరణంబుల నందంబులగు
ర్వవిశిఖంబుల శోభితంబగు నయోధ్యాపురంబుజొచ్చి పురలక్ష్మిపను పునసంకుమద కుం
కుమమృగమదోపేత బహువిధకుసుమపరిమళ మిళితాభిరామంబై భృంగసంగీత
ద్యంబులతో వోట్లాడనివచ్చుటకై నెమరొ్కనులీల నొలయు మందమంద మలయ పవ
మానానుకూలాగమనంబున కానందంబందుచు రాజమార్గంబునం జను దెంచు సమయం
బున ॥ ౨౬. చ ॥ మణిమయసౌధవీథుల సమంచిత వైఖరులన్ పురాంగనా । మణు
నిమేషులై వరవిమానములందగు దేవకామినీ । మణులోయనంగ నిల్చి గరిమన్ నిర
డు మెచ్చగానభో । మణికులజుంద్రశంకుని కుమారకుమారసమాన విగ్రహు
వ ॥ అప్పుడు తమలో నిట్లనిరి ॥ ౨౭. సీ ॥ ఈరాజ యేమాని యిడుముబాధలకు నోర్చి స
త్యంబుఁదప్పని చక్రవర్తి । యీధన్యుఁడా యింతినట్టనమ్మి కొనినయైన సత్యంబుఁదప
నిచక్రవర్తి । యీవదాన్యుండ యేయిలయెల్ల నర్పించి సత్యంబుఁదప్పని చక్రవర్తి । యీ
పుణ్యుఁడా నీచు నేలికగాఁగొల్చి సత్యంబుఁదప్పని చక్రవర్తి । యీనయజ్ఞుఁడా యీ
గఁగారాని లేని । యప్పుమైఁబూని కొనితీర్చి మెప్పుఁగాంచి । సత్యసమ్మూర్తి యైనట్టి చ
క్రవర్తి । సత్యవాక్యంబె కద సర్వసాధనంబు ॥ ౨౮. సీ ॥ ఈచక్రవర్తి దానమార మే
లకాద్యర్థులవర నూనులకుఁదలవంపుగాదె । యీవితరణమాది శావల్లభామేయచింతా
మణులకెల్లసిగ్గుగాదె । యీశౌర్యమాయుమాధిశ [illegible] విక్రమాటోపములకన్న మే
టిగాదె । యీవైభవంబు దేవేంద్ర ధనాధిపవిశ్రుతశ్రీలకు వెగటుగాదె । యిట్టి సత్పు
తచారిత్రునిట్టి సుతుని । నిట్టి నిత్యసత్యవ్రతునిట్టి రాజ । సార్వభౌమ హరిశ్చంద్ర చక్రవ
సాటిగలర యెఱుఁగమీజగములోన ॥ ౨౯. శా ॥ విశ్వామిత్రుఁడు వోహితస్థై చలమ
నక్వేధించెద వైఖరిని । విశ్వంబున్వగదొందనంచనుట భావించన్ నిజంబంను
విశ్వామిత్రుఁడుగాఁడు యిట్టి సకలోర్వీశేశుసత్కీర్తిచే । విశ్వంబెల్లన లంకరింప దయ

గావించెం జగంబెంచఁగన్ ॥ ౩౦. చ ॥ అవలితపంబు హెచ్చి తుదనాఁగఁ గనీయక జు
ట్టుగట్టుపై । రవికిరణాళితస్థలసిరతుయొనర్చుచు బాయనన్నిశల్ । బవలుగ సంఘటిం
చియొసఁబాయకఁ గాయు నిరంతరంబునీ । యవని పుసత్ప్రతాపనిబిడాతపమద్భుతమం
దఁజేయుచున్ ॥ ౩౧. ఉ ॥ ఇక్కడ జూడరమ్మ రథమెక్కి నృపాగ్రణి డాసివచ్చెనీ ॥
చక్కదనాల జెంకి నవసారసగంధము టుంకి చొక్కపున్ । జక్కెరవిల్తు చేతి నెఱ చా
యల వంకిసిరుల్ దొలంకనీ । చిక్కని నిక్కు జక్కవల చిన్నెల చన్నుల పొంకి మెచ్చఁగన్ ॥
౩౨. ఉ ॥ చంద్రసహస్రసాంద్రరుచిజాలము నేలెడు నాననాబ్జమున్ । జంద్రశిలాకని
గ్గులపసల్ నిరసించు మనోహరాంగమున్ । జంద్రసమానగంధసహజత్వ మహత్త్వము
గల్గఁగాఁ జుమీ । చంద్రమతీసమాఖ్యననిశంబును నీసతి దాల్చియుండుటల్ ॥ ౩౩. సీ ॥
ఆననాబ్జము మందహాసరోచులు చంద్రచంద్రికాన్యాయవిశ్రాంతి నెసఁగ । సుధ జిందు
మోవిపై నుడియు తేనియ పల్కు క్షీరోదకన్యాయసౌరమెనయ । దంతకోరకపఙ్క్తి
తాంబూలమును రసాత్రిరత్నకాంతి న్యాయరంజితముగఁ । గోమలాంగంబు కుంకుమ గం
ధగంధమై సుమసౌరభన్యాయసమత నొంద । నంగశృంగారసంగతులమరు రీతిఁ । బ
తికి దేహాజినీన్యాయపటిమ నొంది । రమణిమణి డాఁ బతివ్రతాగ్రత్నము గుట । న్యాయధ
ర్మంబు లెందును బాయదౌర ॥ ౩౪. ఉ ॥ లాలితసార్వభౌమ శుభలక్షణసవ్యది సేంద్ర
తేజునిన్ । ఫాలనటద్విరేఫనిభభాసురకుంతలుఁ జంద్రబింబలి । లాలపనాబ్జనూతన
విలాసమనోభవు ముద్దులాడునీ । బాలుఁ బసు చెక్కు మీటినను బాలు వొలంకవటమ్మ చూ
డరే ॥ ౩౫. ఉ ॥ అమ్మ రాసేసు గాపునకు నచ్చెను భాగ్యము నేఁడు జూడఁగా । నమ్మటు
మాయమాని యిడుసాపదలన్వనరాను లేఁదిన । త్యాజ్యను నొందఁ జేకొని నృపాగ్రణి తా
వరిజేర్పమువ్వురి । ట్లిమ్ముల గూడి రామహిమ లెంచఁ దరంబె జగత్త్రయంబునన్ ॥ ౩౬.
మ ॥ ఎలమిన్ బుణ్యసతీమణుల్ పుంములతో నీరాజిపఁ గ్గింపుచున్ । ...లిమ త్రెంబుల సేస
జల్లమటి భూదేవవ్రాత్రి రక్ష్ల్లవం । బులశోభిల్లు సువర్ణపూర్ణకలశంబుల్ గొంచు నే
తెంచి స్వ । స్తిలసద్వాక్యములుల్లసిల్లఁగను నాశీర్వాదముల్ సేయఁగన్ ॥ ౩౭. తే. గీ.
రాజవీథులనే తెంచి రాజధాని । రాజసమున హరిశ్చంద్రరాజమౌళి । రాజవదనలొ
నంగని రాజనములు । రాజసదనంబు కడఁగరి రాజుడిగి ॥ ౩౮. సీ ॥ అంగణంబు జవా
జినలికి శృంగారించి గంబురాముగ్గులు ఘుమ్మరనఁగ । మాణిక్యవజ్రసన్మణికుడ్యముల
కావి నున్నంపుఁ బట్టైల సౌబగుమించ । రకపు పంతపు హజారంబునకును బచ్చతోర
ణంబులు లసద్ద్యుతులు నింపఁ । గ్రొమ్ము కేతుకదళికా కాండముల్ మేల్ కట్లచిత్రాంబర
ములకు సిరులొసంగఁ । బసిఁడి నిద్దంపు గొప్పరుప్పరి నొప్ప । ద్వారసీమ టుశుభ
ముహూర్తమున జొచ్చి । రథము డిగి వెంట సఖిను పుల్ తాగనంతి । పురిఁ బ్రవేసించె
[illegible] ॥

సాయంతనవర్ణనము

౩౯. గీ॥ తనదుభూభారమితఁడు చేకొనియె భళిరె । చూతమంచు హరిశ్చం
ద్రుఁ జూడవచ్చు । ప్రణుతఫణిరాట్ఫణామణిప్రభయనంగ । నపరగిరినిల్చె నినుఁడప్పు
డరుణరుచుల॥ ౪౦. సీ॥ పటిమ నస్తకోపరి పరిధవల్లికు దింపనౌరయ సూర్యఫలంబు గొ
డుగనంగ । నస్తాచలంబున కవ్వలనుషిభుసాక్షి సంఘటించఁగ బోవు చక్రమనగ । ధర
బర్విపాతాళతలము జొచ్చు నృపాలచటులప్రతాపపుంజంబనంగఁ । దనకిఁక యిది
యొప్పదని కౌశికుఁడు బుచ్చియబ్ధిలో వైచు క్రోధార్చియనఁగఁ । గుంకెనపరాంబు
రాశి నకు వలయారి । మనునిభుండగు మనుమని మహితభూతి । గంటినిపుడనియను
రాగకలితుఁడగుచుఁ । గనుఁగొనుచునుండఁ జనియె నోయనఁగ నంత ॥ ౪౧. మ॥ అ
పరద్వీపగతావనీతల రిపుక్ష్మాధీశ దేశంబులన్ । విపులానేకపురాళిరాజు లనుపన్ వీ
బోయి చక్రంబుగా । ఉపఁదత్పావకలీలఁ జెర్చినిగుడెన్ లోకంబులాశ్చర్యమం । దప
టుప్రాభవలీలసాంద్రనరె సంధ్యారాగముద్వేలమై ॥ ౪౨. సీ॥ సత్యజ్ఞుఁడగు హరిశ్చం
ద్రుని వేధించిన త్తిల్లు కౌశికకీర్తితతియొ । ఆంత్యజాకృతి నేలితనుచు నేరము బోవనధిపుఁ
గొల్వఁగవచ్చు యమునిరుచియొ । పట్టాభిషేకంబు పతికొనర్పఁగఁ జనునదుల మున్గా
ను యమునాప్రదీప్తొ । తనరత్నవంశవర్ధను వైభవము గాంచ నరుదెంచు నట్టి నర్వాం
బరంబో । యనఁగ మదభృంగసర్వాంగఘనకురంగ । నాభపాకభిమపలక్షణాతరం
గ । రంగదహివైరిసంగతాభంగకాంతి । నల్లుకొనియె తమంబు బ్రహ్మాండమెల్ల ॥ ౪౩
చ॥ నిరుపమ మిత్రవంశకరు నిర్మలమానసమగ్ధవార్ధినే । మరకలకౌశికుండనెడు మం
దరమాఁగిమధింపుచుండ భూ । సురులకుఁ దృప్తిగొల్పెడు యశోమృతముల్ జనియింప
దుంపురుల్ । జెరసిన రీతియంతఁ గనుపించెను తారలు దారతన్ దివిన్ ॥ ౪౪ చ ॥ రవి
కులవర్యుఁ డెవ్వఁడో తిరంబుగ నన్నడకించు కీర్తిచే । భువిదనరారి నంచలుకఁ బొందుచు
రోషకషాయదీధితిన్ । దివితలయెత్తి చూచియది తేకువతోఁగని వెల్లనాగతిన్ । ధవళిమ
తోనెసంగె శశిత ప్రమితోదయకాంతి నంతటన్ ॥ ౪౫ వ ॥ హరిశ్చంద్ర ధరాతలేంద్రుం
డును నత్తెఱంగున నిజరాజగృహంబు ప్రవేశించి సంపూర్ణచంద్రదర్శనంబున కానం
దంబునం బొందు కుముదచకోరబృందంబుల తెఱంగున నలరుచున్న నంతఃపురకాంతా
జనదాసదాసీవృద్ధకుబ్జవ్రాతంబుల నత్యంతంబు నాదరించి యంతకుమున్న భూసురసహ
స్రంబులకు సమారాధనలసంతృప్తియొనర్చి సుయజ్ఞుఁడు నియమించిన తెఱంగున రా
జయోగ్యంబులగు పంచభక్ష్యప్రసాయత్తంబులగు పాకయత్నంబులాయత్తంబైయుం
డ విశ్వామిత్రశిష్యుండు వేగిరింప నిపుణులగు సూపకారులు కాంచనకదళీకాపత్రం
బుల వడ్డింప నింపుగా వారణాశీపురీశ్వరసమేతంబుగా బాంధవామాత్యసామంతరాజ
న్యసైన్యయోధముఖ్యసర్వజనసంఘంబులతో భార్యాసుతసహితుండై భోజనంబు చేసి

వచ్చినవారందఱుఁ దృప్తిం జెంది యందంబు పండువెన్నెలబయలఁ గూర్చుండి కర్పూర తాంబూలవినయమధురవచనరచనల నాదరింపుచుం బంచి కాశిరాజుం బ్రియభాషణపూర్వకంబుగా విడిదికిం బుచ్చి మణిమయశోభితంబగు కేళికాగృహంబున హంసతూలికాతల్పంబున భార్యాసమేతుండై యిష్టోపభోగంబులం దనరి సుఖనిద్రం జెందు నయ్యెడ॥

ప్రాతఃకాల వర్ణనము.

౪౬ చ ॥ తనువు గుణత్రయాప్తిఁ దగు తామసరాజససాత్త్వికాఖ్యనే । మనుజులకైన చో నధమమధ్యమనుత్తమరీతి నొప్పనీ । మనుకులసార్వభౌమ నకు మత్స్వరవైఖరి యట్టు లంచు వే । గుని సిరి త్రిభంగి యుక్తముగఁ గూసెను నప్పుడు కుక్కుటౌఘముల్ ॥ ౪౭॥ చ॥ అవనికిఁ దేజమిచ్చుచు నహర్నిశముల్ దనదీప్తి మాపఁగాఁ । బవనసఖుండు దక్కె నుహుభాంగుల చే గృహరాజి డాగినన్ । బ్రవిమలకీర్తి పేర్గఁ జోరబారి యెంతయు నాక్రమించెనో । భువిన నదీపముల్ తెలుపు బాంచెను కుందను కట్టు లద్యుతిన్ ॥ ౪౮ చ ॥ సదమలదివ్యతేజు రవిసత్కులపావనసార్వభౌము న । భ్యుదయము గోరి సర్వజనులుం ద్విమనోంబురుహాళి రంజిలన్ । ముదము వెలుంగు సైఖరి సమున్నతులై వికసించెఁ బద్మముల్ । మదముల డంగి తద్రిపుల మాటిక్కి నిహల్లకముల్ ముడుంగఁగన్ ॥ ౪౯ గీ ॥ అపరళతఁ దోఁచు పూర్వదిగ్ధవళిమంపు । ఠధిపు సత్కీర్తికన్నెఁ దా నాడినట్టి । యింద్రనీలంపు చెండ్లనా నెగరి వ్రాలిబు । చుండెఁ గోలకులఁ దుమ్మెదపిండులపుడు ॥ ౫౦ మ ॥ స్థిరపారుం దగు రాజపాలనమునన్ శ్రీమించు తద్వృత్తిచే । నరిషడ్వర్గములం జయించగల వున్యాత్ముల్ గదా భూమినం । దరునా శౌర్యము జెల్లునే మిగుల పంతం బేలనింకం చునో । తెఱ గొప్పన్ రతి చేతికిచ్చె మరుడర్థిం దుంటవిల్లంతటన్ ॥ ౫౧ ఉ ॥ చక్రము పంపు సేయ పర చక్రము కైవశమందుచుండఁగాఁ । జక్రధరాభమూర్తి రవిసత్కులదీపక చక్రవర్తి భూ । చక్రము నేలుచుండ పరిచక్రసమాఖ్యను నొందమాకహో । శక్రమహత్త్వమబ్బెనని సంతసిలెన్ భువి జక్రవాకముల్ ॥ ౫౨ చ ॥ తొలుత టిదిక్కుదీవులటు లోడనె భూధవునాజ్ఞ చేకొన । న్మలయక నిల్చు తద్ధవళిమంబను తెల్లని శాని చేరువన్ । వెలిగెడు పద్మరాగయుతవిచిత్రితకాంచనకుంభమో యనన్ । జలరుహబాంధవుం డుదయశైలము పైఁ గనుపట్టె నయ్యెడన్ ॥ ౫౩ గీ ॥ వందిమాగధపాఠకవైణికాది । నాదముల మేలుకాంచి గంధోదకముల । స్నానమొనరించి సంధ్యయు జపము హోమ । విధులు సలుపుచుఁ బూజించి విప్రవరుల ॥ ౫౪ సీ ॥ తెలిమించు పెన్నెల వెలిగించు ముత్యాల గొప్పచౌకట్లు చెక్కుల నటింపఁ । దొగ రెచ్చు నెఱసంజ జిగి దెచ్చు మాణిక్య పతకంబు గళసీమఁ బరిఢవిల్ల । నురువంటి మణికంఠసరి నంటి నవతార హారదామంబు లొయ్యారమొసఁగ । బలుపచ్చ బెడఁగు నిగ్గుల రచ్చ తుదగల్గు ఘనకిరీటము మస్తకమున నలర్పఁ । గలిత కేయూర రత్నకంకణవిశేష । లలితరుచికోల్పు శృంగారకలితుఁ డగుచు । పసిఁడితేకుల నొప్పు నప్పటి చెఱంగు । దొలకుచుండంగ రత్నపాదుకలఁ ద్రొక్కి ॥ ౫౫ క ॥ అడపము ఖ

ద్గముబంగరు । పడిగము చేఁబట్టి వెంటు ఖాషలునడువఁగ । వడిరత్నకంకణార్భటిను । లడరంజామరలు గొందఱువిసరువినఁగ ॥ ౧౬ సీ ॥ జిగిజిగింకెంపుతేటమగఱాలసిగనిగలో దీటుచోట్లాతపోద్వృత్తిఁదెలుపఁ । జకచకల్ ప్రకటించు చికిలిమాణిక్యాలరకపుచోటులసంజరంజిలంగ । మధ్యసంశోభితముక్తికేంద్రోపలతతకాంతులు దయుక్తతమమునింప । దట్టంపుజాబిల్లిచుట్టుపట్టెల్లలను నిద్దంపుచెందువెన్నెలఘటింపఁ । గలితజీవరత్నప్రభాకాంతమగుచుఁ । బగలు రేయును నచట నేర్పరుపరాక । బరిఢవిలునట్టినిజసభాభవనమునకు । నరుగనరుదెంచె నాహరిశ్చంద్రనృపతి ॥ ౧౭ క ॥ ముందుగమణిమయపీఠము । నందచటవసించు నలసుయజ్ఞుని కెలమిఁ । వందనము జేసి యూతఁడు । పొందుగ నాశీర్వదింప భూమిధవుండున్ ॥ ౧౮ క ॥ రంగగు ముత్యపుమగఱా । కంగుల వైడూర్యపీఠకపు పైఁజనుఁగన్ । బంగారపు సింగారపు । సింగంపుంగద్దియ నువసించుచు వేడ్కన్ ॥ ౧౯ సీ ॥ సామంతరాజన్యసకలదిగ్వల్లభుల్ పటుయోధగణసాంగపర్వతములు । సత్పరిచారికాసాకారనదులును వలగృహస్తాశ్రమపరమమునులు । సభనితాసితమణిప్రభలహర్నిశలును తనియకగను జనులనిమిషులును । గాయకసంగీతగాంధర్వగానములు ద్విజవరాశీర్వాదవేదఘోష । నలువ మరవజ్రసింహాసనప్రదీప్త । శారదాసక్తుఁడై రాజసంబుమీఱ । సత్యపరిపాలనోన్నతనిత్యుఁడగుట । బ్రహ్మవైఖరిఁగొలువుండెఁ బార్థివుండు ॥ ౨౦ ఉ ॥ అప్పుడు సత్యకీర్తిసచివాగ్రణిశత్రుభవంబు జూచి నా । డొప్పగ వేటబోవుదినమంటికి కొల్వున దేవమీరయిా । చొప్పన నట్లనేటికిని చూడఁగఁగ ల్గెనటంచు భాష్పముల్ । గుప్పనఁగన్గొలంకులను గుర్కుచుఁ బల్కెన ప్రేమపొల్పఁగన్ ॥ ౨౧ చ ॥ వినుమిఁక సత్యకీర్తిపవేదనదేటికి పూర్వకర్మముల్ । వెనుతవులంగఁ దామనుభవింపక కూడదు మొట్టివారికిన్ । దనకొకకీడు వచ్చుతఱిఁ దద్దయు సౌఖ్యము నొందు వేళలన్ । మనుజుఁడు ఖేదమోదము నమత్తిలు జేయ వివేకమెన్నడున్ ॥ ౨౨ ఉ ॥ ఎంచఁగఁగాశికుండు యిలనీఁగఁగరానిఋణంబు దీర్పనన్ । బంచికలంచు నెల్లయది బాలునిఁ బెక్కలిగొట్టి పాలుద్రాగించిన లీలగాఁ దలఁతు కీడని తోచదు నేను మాకు నా । సంచితపుణ్యచేఁగలిగెఁ జారుతరోభయలోకసౌఖ్యముల్ ॥ ౨౩ క ॥ ఆనిమంత్రిమనస్తాపము । తనదు వివేకవచనామృతమున నడుపుచున్ । వనమలరఁ గౌశికుండి । చ్చిన లేఖం గొని సుయజ్ఞు చేతికొసంగన్ ॥ ౨౪ క ॥ గురునానుశిరము వాల్చుచుఁ । ద్వరగాఁ బురినంపు నమ్మునఁ గున ధికార్లన్ । బురజనులనురప్పించుచుఁ । గరణాలుం లెక్కచెప్పగాఁ గ్రమమొనరన్ ॥ ౨౫ క ॥ గడిదుర్గంబులకోటల । నిడుతాణపుసారలకెల్ల నెప్పుడు జెల్లే । పుడమియుచున్నవజీర్ణకు । నడుచుముఖాసాలు గాకనగరిసరిత్రిన్ ॥ ౨౬ సీ ॥ అమితమాదేవదాయబ్రహ్మదాయముల్ భట్టవృత్తులు చితకట్టుబళ్లు । నగ్రహారశ్రోత్రియంబులు జాతులమాన్యంబులును సర్వమాన్యములును । కదద్రోచిన్యాయంబు కాలుదప్పనికోరు వారతీర్వలవల్లవచ్చు ధాన్య । ములును వర్గా

దాయములును సద్గ్రామలనుడియు బేహారులనుంకములును । గుత్తసీమలపల్లను కో
ట్లసంఖ్య । సకలదేశంబులను గన్న సర్వధనము । పరమహీపతులంపినపగిదిరొక్క ।
మెక్కడెక్కడియాదాయ మిదియటంచు ॥ ౬౭ సీ ॥ విష్ణుశివాలయ విభవోత్సవము
లకుఁ బడితరంబులకును బ్రత్యహంబు । నిలవిప్రకోట్లకు నిడు నన్నసత్రవర్షాశన సత
త యజ్ఞాదులకును । మందురావాటిక మత్తేభసందోహములకును నానా ప్రబలములకు
ను । సైన్యనాయకమాన్య సచివపురోహిత బంధువర్గములపుంబళికెలకును । నూ
డిగంబులకును వినియోగములకు । వర్తనలకు నగరి మనోవర్తులకును । జిల్లరల
ముద్రకర్తల జీతములకు । వివిధమైనట్టివ్రయములు నివియటంచు ॥ ౬౮ చ ॥ మునున
నుకౌశికుండు తనముద్రలుగా నియమించుటొక్కటే । మునివ్రయమేమిలేదు దినముం
భుజియింపఁగ మాంహవిస్సుకుం । దనియఁగ బియ్యముంబయకుఁదప్పఁగఁగట్టిన రెం
డుధోవతుల్ । వినుఁడిదె కాని పట్టినది లేదఱవీసముమీధనంబునన్ ॥ ౬౯ క ॥ ఇఁక
నొకటిస్వబుద్ధిరికా । శిరుననుమతిలేకమీకు శ్రేయస్కరమై । ప్రకటితమగుసద్వ్రియ
ము । కకలంకుఁడు సత్యకీర్తియత్నమునఁదగన్ ॥ ౭౦ చ ॥ తరలకవచ్చుమీయవిధిఁ
దల్చి భవద్గ్రహచారదోషముల్ । బరువడిబోనవగ్రహజపంబులు హెూమములన్
కరామరే । శ్వరులకుభోజనంబులును సల్పఘటింప సహస్రసంఖ్యలై । స్థిరముగఁజె
ల్లిద్రవ్యములఁ జేకొనఁగావలెమాఁపయిందయన్ ॥ ౭౧ తే-గీ ॥ కొదవ నిల్చినవి
యఁచుఁ గోట్లసంఖ్య । లోనర ధనధాన్యరాసుల నొప్పగించి । పూర్వమేమున్న
పోషము బొక్కసముల । రొక్కములుమీరె యదిమేమెఱుంగమనఘ ॥ ౭౨ క ॥ మే
మిసినేఁబాలించితి । నీదినమున్వఱకుఁజాలహెచ్చరికలతో । వైదికుఁడను నాచేతం । గా
మగదాయెట్టులున్నఁగైకొనవలయున్ ॥ ౭౩ క ॥ ధరణీశ్వరయిఁకనెలవా । యరిగెద
గురునికడకు ననిన నుయజ్ఞున్ । వరమణిఁగనుఁగొని యిట్లనె । సరసహరిశ్చంద్రుఁ
డపుడు సానయుఁడగుచున్ ॥ ౭౪ ఉ ॥ ఓవసుధామరేంద్ర సకలోర్వియు మేము
మ మీయధీనముల్ । గావెయిటేలఁబల్కనఱగా మదినెంచకు నెప్పటట్లనే । భూవ
లయాధిపత్యమిటుబూని దయామతినిల్వవయ్యమీ । శేవిధిఁబంపినన్ నడతు నింతయు
నక్కము నుమ్మునాపుడున్ ॥ ౭౫ మ ॥ పరతత్త్వప్రకటాగమాంతరచనా పాండి
త్యమో, సంతతా । ధ్వరసాధ్వర్యధురంధరత్వమొ, హరిధ్యానప్రభావంబొ, బంధు
యోగాసన ధీరతాభ్యసనమో, దోర్వీర్యరాజన్యమో । గ్వరసాభావము బూను
పెడ ద్విజవర్గంబెడ రాజోత్తమా ॥ ౭౬ ॥ అనవిని మొక్కుచుననఘా । నను ధ
న్యునిఁజేయఁదలఁచినన్ గొన్నాళ్లై । నను మీరింపుండఁగవలె । ననివేఁడన్ మంచిదని
సుయజ్ఞుఁడునిలిచెన్ ॥ ౭౭ చ ॥ అదివఱకెల్లఁదప్పరి సుయజ్ఞునియాజ్ఞకు లొగ్గి
యుత్తై । యొసుగుచుఁ దల్లిలేని ప్రజలోయననుండిరి గాననాగరుల్ । మవిసఱ లేక

రాజునకు మాటికివందనముల్ ఘటింపుచుఁ । బదనముఁజూచిచేరి యనివారితు లైత గఁబల్కిరందఱుం ॥ ౭౮ చ ॥ ధరధవిదోచకున్న నవతామరసంబులభంగి, దవ్వుగా । వరుఁడుజనన్ సతీమణులవైఖరిఁ, జందురుడురానిహల్లకో । త్కరములరీతి, దిక్కెడలి తారుచు శుక్తులుస్వాతివానకై । యరయుచునుందునట్లు భవదాగమనంబతికాంక్షఁగోరుచుక్ ॥ ౭౯ క ॥ ఉంటిమిమీపాదంబులు । కంటిమి యిన్నాళ్ళ కేము ధన్యులమై । మంటిమి యీబాపనిచే । నంటిన యాపదలుగడచె నభయాంభిపా ॥ ౮౦ తే - గీ ॥ సదనముల దేవతామహోత్సవములకును । బ్రాహ్మణ సహస్రములసమారాధనములు । సకలసామగ్రిలను మోసి సంతతంబు । బడలితిమి సుయజ్ఞనియాజ్ఞఁగడవరాదు ॥ ౮౧ చ ॥ అనవినిరాజునవ్వుచు సుయజ్ఞని యాజ్ఞ భూసురార్థమై । యనిశముమీరలందఱుఁబ్రయాసవహించినదెల్ల వ్యర్థమం । దునె సులభంబునందొఱకెఁదోడుత నేను కృతంబులెల్లనె । కొంకను సుఖలీలనుందుఁడఁ కూరిమిఁబౌరులనాదరింపుచుఁ ॥ ౮౨ క ॥ జాంబూనదాంబరంబులు । తాంబూలములునొసంగి దయఁబంపుచున । య్యంబరరత్నాన్వయకల । శాంబుధి సంపూర్ణశశిమహావిభవమునఁ ॥ ౮౩ చ ॥ చకితమనస్కులై విభుని చక్రముగర్వములఁ హరింపఁగా । నిఁకదిగులేలనంచు లవణేత్తుసురాజ్యదధిప్రదుగ్ధశు । ద్ధకమల సర్వసాగరవృతక్షితినాథులు కాన్కలిచ్చివా । రకఁగొలువంగనేలెన్ ధరాతలమెల్లను ర్వభౌముఁడై ॥

ఆశ్వాసాంతము.

మ ॥ అమరేశావనశీల శీలవిమతాగ్యస్తోత్ర పాత్రక్రియో
త్తమరాజద్గుణవార వారణపురాధ్యక్షాత్మగర్వాపహ
క్రమధుర్యోన్నతరూప రూపముఖపాళించస్ఫురత్తాళగ
మ్యమహద్వేణునినాద నాదయుత భావానంద సందోహదా ॥
క ॥ వరపారద శరనారద । వరశారదనీరదాహి వరహీరసుధా
కరశారదాహిమాచల । హారిసన్నిభకీర్తిధవళితాజాండఘటా ॥

స్వాగతవృత్తము.

యాదవాన్వయసుధాంబుధిచంద్రా
వేదవేద్యసుకవిస్తుతసాంద్రా
సాదరావనలసత్త్రిదశేంద్రా
ఆదిదేవవిభవార్థ్చియేంద్రా ॥

గద్యము.

ఇది శ్రీమద్వేంకటేశ్వరవరప్రసాదలబ్ధ సారస్వతవిచిత్ర హరితసగో
త్రాపస్తంబసూత్ర శృంగారకవిత్వవైభవ తక్కెళ్ళపాటి వేం
కటపతితనూభవసరసపాండిత్యలింగనామాత్యప్రణీతం
బైన నుత్తర హరిశ్చంద్ర కథయను మహాప్రబం
ధంబునందుఁ గాశికాపట్టణంబున హరిహర
బ్రహ్మాదుల సాన్నిధ్యంబున విశ్వామిత్రుం
డు హరిశ్చంద్రునకుఁదనతపంబులో
సగముబంచియిచ్చుటయు, విష్ణుదే
వునిఁబ్రార్థించి చక్రంబునతని
కి సహాయంబుగా ననుగ్ర
హింపఁజేసి చక్రవర్తిఁ
గావించి పట్టంబుఁగ
ట్టుటయుహరిశ్చం
ద్రుండునయోధ్యానగరం
బుఁబ్రవేశించి సింహాసనా
సీనుండై సకల రాజ్యంబు
నైకొనుటయు ననుకథలం
గలది ప్రథమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీశ్రీనరామునమః

ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము. పద్యకావ్యము.

ద్వితీయాశ్వాసము.

౧. క ॥ శ్రీరుక్మిణీచరణలా । క్షారసశోభితనిజాగ్రసౌధవిహారో । దారప్రమోద
చందన । హీరామలకీర్తిబృందకృష్ణముకుందా ॥ ౨. వ ॥ దేవాయవధరింపుము, పాం
డవేయాగ్రజునకు మార్కండేయుండిట్లనియె ॥ ౩. క ॥ నరవరయొకశుభదినమునఁ।
బరఁగహరిశ్చంద్రవిభుఁడుపమవడియంతః।పురివెడలి నెలంతలుచా।మరములువీవంగఁగ
దలిమహిమోన్నతుఁడై ॥ ౪. సీ ॥ అంగణంబుడుశోభితాంబరంబనహస్తిమదయుక్త
నవహారమణులెసంగఁ । గమదాత్మముకుటసంగతుల సామంతులుసొపగ్గచూగ్గవ
సంతమాడ । ముకుళాబ్జములగతిమొగపుఁగేల్గవలతోఁ బరరాచగుమిసలోవరముసేన
య । వందితారికిరీటబృందేంద్రమణిరాజనిజపదాబ్జగతాళినికరములుగ । ఖచితశశి
కాంతదర్పణకలితచంచి । తంబగుచుబహురూపముల్ దాల్చియున్న । మహితదివ్యప్ర
భాసభామంటపమున । నవ్యమణిదివ్యసింహాసనమ్మునందు ॥ ౫. సీ ॥ జంబూతరుద్వీ
పజననాయకులువీరు ప్లక్షవృక్షద్వీపపతులువారు । కుశమహీజద్వీప కువలయేశులువీరు
క్రౌంచనగద్వీపఘనులువారు । శాకశాఖిద్వీపలోకేశ్వరులువీరు శాల్మలద్రుమద్వీపసమి
తివారు । పుష్కరాగద్వీపభూరితేజులువీరువిశ్వతోపద్వీపవిభులువారు । వాసవాగ్ని
యమసురపవరుణపవన । ధనపతీశానదిక్పతుల్ ఘనతఁబంపు । కాన్కలివిపరాకసిం
త్రికరులుదెల్ప । నాయవనిభర్తకొలువుండునవసరమున ॥ ౬. మ ॥ సరసీజోద్భవుతే
జమో,ద్యుమణియో,స్వాహావధూభర్తయో । ధరకేతెంచుటకేమిహేతువనిచిత్తంబు
బుల్ మహాశ్చర్యంబు । ధరమైయుండఁబూడఁగాఁజదలిపెఁదోవ్రతన్ సమీపోర్వికిన్ ।
వెరవొప్పన్ డిగినట్టినాత్మగురునిన్వీక్షించుమోదంబునన్ ॥ ౭. క ॥ గద్దియవడిడిగ్గు
చుఁదన । వద్దసభాసదులులేచువారసిభక్తిన్ । సద్దిడకనతులొనర్పన్ । దద్దయుపం
దనముఁజేసెఁదాముసుకొనుచున్ ॥ ౮. క ॥ వందనమొనర్చిమోదముఁ । జెందినమది
నొడనావసిష్ఠమునీంద్రున్ । గుండనపుఁబీఠికనునిడి । పొందుగనర్ఘ్యమునఁబాద్యము
ఁబూజించెన్ ॥ ౯. వ ॥ అప్పుడావసిష్ఠుండిట్లనియె ॥ ౧౦. చ. పంచపాది ॥

జలరుహబాంధవాన్వయనిశాధవ, యోనరనాథ, నేఁడుగా । ఫలితములయ్యె నాక్రతుజపవ్రతహోమతపఃప్రభావముల్ । కలఁగిమహాపదల్ గడచి కాంతయు మీరును పుత్రరత్నముఁ । ఫలితసుకీర్తియుం గలుఁగఁ బంతముతో నొనరించెఁ గౌశికుం । డలరఁ దయావిభూతిఁ దర మానుతి సేయఁగఁ దత్ప్రభావముల్ ॥ ౧౧. క ॥ గురువును దైవము దాతయు । నరయఁగ గాధేయుఁడతని యానతిమదిలోఁ । దరలక నాపదఁ గడచితి । సిరసంపదలన్ శుభంబుఁ జెందెద వింకన్ ॥ ౧౨. క ॥ అనవిని త్రిశంకునందనుఁ । డనఘా మీ రానతిచ్చినట్టుల గాధే । యునిదయయు మీకటాక్షము । ననువుగ నను ధన్యుఁ జేసె నను సమయమునన్ ॥ ౧౩. సీ ॥ తుఱుము సెమ్మి గ్రహింపఁదుదఁ జిక్కులేఁ జిల్వపడగ నాఁ జేర్చు క్కబరిథపల్లఁ । జేర్చుక్కలిక్కలమచ్చిక గూడఁబున్న మకలువవిందన మోముకళలనీన । మోము నెత్తమ్మి నిమ్ములజాలుహిమబిందుదీప్తి నానాసముత్యంబు దనర । నాసికానవకాంచనమ్యతిగతిభీతిగొరలు తేఁట్లనఁగ ముంగుఱులు జెదరఁ । గుబ్బలమబ్బునవిడివడు మెఱుపులటుల । కమ్మపౌజులతళతళల్ గ్రమ్ముకొనఁగ । సభకుఁజను దెంచె వెయ్యాషఖులు గొలువ । శ్రీలలితధామ చంద్రమతీలలామ ॥ ౧౪. క ॥ చనుదెంచి గురుస్వామికి । నయంబున నతులొనర్చి నేమని చేదీ । వనలుబడ సినిజనాథుని । వెనుకను వసియించె నొత్నపీఠికవేడ్కన్ ॥ ౧౫. చ ॥ అపుడు వసిష్ఠమౌనియు సుయజ్ఞునిఁ గన్గొని విప్రవర్యయే తపములు యజ్ఞకర్మములు ధర్మములెన్నియునైన నీసతీ । విపులపతివ్రతామహిమ వేయొకపాలికిఁ బోలదే కదా । నృపతి మహాపదల్ గడపు టెల్లఁ దదుత్తమశీలతంజుమీ ॥ ౧౬. క ॥ నావుఁడుఁ గౌశికశిష్యుఁడు । భావమురంజిల్ల మీరు పలుకులు నిజమౌ । తావకకటాక్షమహిమకుఁ । దావలమౌ వీరిమహిమఁ దరమె నుతింపన్ ॥ ౧౭. చ ॥ పరమమునీంద్రయే నొకటిఁ బల్కఁదలంచెద నానతీవలెన్ । గరుణ నిజాధినాథున కెగాని నిజంబుగ నీజగంబున్ । మఱుగయి యీశుభాంగి గళమంగళసూత్రము చిత్రవైఖరిన్ । బరులకు నేరికైన గనుపట్టక నుండుట కేమిహేతువో ॥ ౧౮. చ ॥ అదియునుఁ గాక తత్సుకుఁడ హంక్నేటికి లోహితాస్యుని । వదములఁ జెన్కఁ బ్రేతపతి నైచ్యకులప్రభవాధిపాకృతిన్ । దగక నాన్యపాలు వెలకుంగొన గారణమేమి, దాసిగా । సుదతిని బ్రాహ్మణుండయి సూయశనైశ్చరుఁ డేలుచేమకో ॥ ౧౯. క ॥ ఇంతయును దెల్పఁగవలె । నెంతయు యతోఁడుతకన్ మునీంద్రవినఁగన । త్యంతము ముదమయ్యెదుభువి । వింతలు మీకెఱుఁగరానివియును గలవే ॥ ౨౦. క ॥ అనవిని వసిష్ఠమౌనియు । వినుమని సకలంబు నీకు వివరించెద వే । డ్కనుమంచి ప్రశ్న వేఁడితి । పనివడఁగ సుయజ్ఞ నీకుఁ బ్రజ్ఞ జెలంగన్ ॥

చంద్రమతి పూర్వచరిత్రము.

౨౧. సీ ॥ ధీరుండు కోసలదేశాధినాథుండు ఘనుఁడు జ్యోతిష్మంతుఁడనెడు వీరుఁ । డెలయు ధరిత్రి పైపైవిరారి రాజన్యతతతమఃపటలమార్తాండుఁ డగుచు । భోగవైభ—

ఘులఁబురుహూతుఁడనమించి భూదేవదేవతాపూజనముల । వితరణసద్గుణవివిధధర్మం
బులనగణితసత్కీర్తినలరియతఁడు । చింతసంతానహీనతచేఁగలంగి । శంకరునిగొల్వ
నాస్వామిసత్కృపాత్త । లీలనిజభార్యయగుమాగధీలతాంగి । కల్లచిత్తంబుబొంగఁగ
న్నాళ్ళకెలమి ॥ ౨౨. క ॥ నెలమసలెనునానాతికి । వలుదయ్యెన్ గానువేగవళులున
శించెన్ । గలకలమగునెమ్మోమున । నలరెనుబాండిమముమేననలసటబొడమెన్ ॥
౨౩. క ॥ శృంగారరసమునింపుచు । బంగరుబరిణెలనుపంచబాణుఁడుయమరిం । చెన్
౨౪. గీ ॥ సమయమ గదనీలపుబిరడల । సంగాఁగుచచూచుకములునలుపగుఁజెలికిన్ ॥
ర్యెఁబ్రసూతికిఁజాసమేన । నంటియుండుటకొదవింకననుచువెడలి । పచ్చ్రయౌవనశే
ఖనామచ్చకంటి । కారుగనుపట్టెకప్పునూగారుమిగుల ॥ ౨౫. ఉ ॥ ప్రొద్దులమాస
ముల్ గడ్చువపొఁదుగమాగధిగాంచెఁబైఁడిరే । కుద్దియనాశశాంకుకళయోయనమేల్
రతనంపుమిన్నచే । దిద్దినబొమ్మనాసొబగుదీపియనాశుభలక్షణాకృతిన్ । ముద్దుజెలంగ
బాలికనుమోదముతోనొకనాఁడువేడుకన్ ॥ ౨౬. మ ॥ తొలుతన్ జేసినసాపకర్మఫ
లముల్ ధాత్రియన్ దురంబాశుభో । జ్జ్వలరూపాధికలక్షణాకృతులహావర్ణించుచొట్లూ
హాచ్చేఁ । దలిదండ్రుల్ ధనరాజ్యయుక్తముగనంతంగిడునుంజెందన । చ్చెలిజన్మించుట
దుష్టలగ్నమగుటంజింతించివిప్రోత్తముల్ ॥ ౨౭. క ॥ సంతానములేదనిమది । సంతత
మునుజింతసేయశంకరుకరుణన్ । సంతానముగలిగియునది । సంతాపజహేతువయ్యె
జనపతికకటా ॥ ౨౮. గీ ॥ ఏటికిదిదెల్పననిపురోహితులుయూర । కుండిరంతటఁద
లిదండ్రులుల్లమలర । శిశువునకునామకరణంబుజేసిచంద్ర । మతియనఁగఁబెంచియని
శంబుమమతతోడ ॥ ౨౯. సీ ॥ తండ్రిభంగములచేఁదీండ్రింపఁజనియించు శ్రీరమాసతి
కన్నఁజెలువుఁగాంచి । ఆత్మగురుండువజ్రాహతినొందంగ నొప్పునపర్ణతోనుద్దిగాం
చి । యజ్ఞంబునజనకుఁడువధిబొందఁగవృద్ధి గాంచురోహిణితోడగరిమమించి । జనని
యుల్లప్రకాశతనొందనెగడినశారదామణితోడసమతఁగాంచి । నట్టులనెపుట్టినింటికిఁ
బెట్టయగుచు । సంపదలసద్గుణంబులఁజక్కదనముఁ । జదువునఁబ్రసిద్ధిఁగాంచుచునె
దుగుచుండె । లీలనుప్పొంగిచంద్రమతీలతాంగి ॥ ౩౦. చ ॥ అనిశమువక్త్రసీమనుర
మందఅమేననుభాయకుండునం । గనలనుపీడగానుపమగానకఁగుందుచునుండురాత్మ
లో । వనజభవాబ్జలోచనభవప్రముఖుల్ వినిరాకుమారకై । మనుజులనెన్ననేలతర
మాసరిమానవతింగణింపఁగన్ ॥ ౩౧. చ ॥ విధుకళఁబోలెఁజంద్రమతివేగమనోవిభ
వాభిరామయై । ప్రథమరజస్వలయ్యెనదిబాంధవమిత్రులుతల్లిదండ్రులున్ । రథగజ
వాజిసైన్యములురాజ్యమునాశముబొందితానునున్ । విధవగునట్టిదుష్టదినవేళగుటన్
గనితత్పురోహితుల్ ॥ ౩౨. సీ ॥ ఈసుద్దిదెల్పకనిఁకదాఁచిననుద్రోహమనుచుజ్యోతి
తిమ్మ,ఁతుఁడాప్తమంత్రి । సహితుఁడైమితపరిజనయుక్తుఁడైయుండఁగనికొంకుచునుని

ట్టులనిరి దేవ। వినుచంద్రమతితోడ్డఁ జనియించుదినలగ్నమతిదుష్టమగుటఁ జెప్పితిమి సాం
డు। నేఁడు నాసతిసముత్పాదించినవేళ యనంతకిన్నను గూర్మి రమ డవచింప। నోరుయాడదు
యీ రాజ్య వారణాశ్వ। సైన్యధనధాన్యసామంత సచివయుతము। గాఁగఁ దలిదండ్రు
లకటశ్రమముగఁ గీడు। నొందఁ దాను సుపథ పర్యేయుండఁగలదు ॥ ౩౩. క॥ జనియించిన
మొదలుగ నా। శనమయ్యెను నాకటి యొకటి సంతలమునిద। ర్శనముగ నిది హేతువు
గా। మనమునఁ దోఁచనిది యొకటి మనుజాధీశా ॥ ౩౪. క ॥ అక్కటయీ సతి దానిఁ
క। నిక్కడఁ బ్రతికిననుగడమ యెల్లనశించుక్। గ్రక్కున మోమాటము మదిఁ। దక్కివ
ఢించెదము దూలుదప్పినఁ జాలుక్ ॥ ౩౫. గీ ॥ సుతయనఁగఁ గాదు మృత్యువా సుదతినుం
చఁ। దగదనుచు ఘూసుమల్ దెల్ప జెగడి వేగ। నటకఁ బడినట్టి వృత్తంబు తెలఁగుఁ దోఁ
ప। ధరణిపైఁ బడిమూర్ఛిల్లె ధరణివిభుఁడు ॥ ౩౬. క ॥ వినియఁటయంతఃపురమున। ఘ
నశోకము మెసఁగెనంతఁ గాంతలు వేగక్। జనుదెంచి సేదఁ దేర్పఁగ। జనపతి దెప్పిరిలిమి
గులసంతాపమునక్ ॥ ౩౭. చ ॥ కనికరమెంచి మంత్రులను గాంచి తరించని దుఃఖవార్ధి
లో। మునిఁగితి నెట్టులింకఁ దుడము ట్టెడఁ బుట్టిన నాఁడె దెల్పరై। రనుపమ సద్గుణాన్వి
తనిజాత్మజఁ బాయి యపు ముద్దుపట్టినె। ట్టనఁ దెగఁ జూడనక్కటక టా మును నెంతటి పా
పకర్మినో ॥ ౩౮. వ ॥ అమాత్యులారా, మీరస్మదీయంబగు హానివృద్ధులకు బాధ్యులరు
గాన మీబుద్ధిక్రమంబునం బ్రవర్తించెదఁ దరుణోపాయం బేమియని వేడిన నీయమ్మ జని
యించుటాదిగాఁ బ్రాప్తంబులయిన యనర్థంబులు ద్యోతంబులౌగదా, దుహితయ
నియొక్కనిమిత్తంబున సర్వనాశ స్వనాశంబులనోర్వవచ్చునే కృపజేయుటకు నర్హంబు
గాదను వారును, యెక్కడి మాట జ్యోస్య సాముద్రిక శకున స్వప్నంబులు సరిపడు సరి
పడవు గావున నిశ్చయంబనఁ గూడునె తోడిఁ బడ నాకటి చేసికడ పటుదుఃఖపడవలయుఁ
గావునఁ బదరుటకు చితంబు గాదను వారును, దురితహేతువులగు నిట్టి కర్మంబులితరులు ని
ర్దేశించు చెల్లు, మీచిత్తవృత్తికివచ్చినట్లు ప్రవర్తింపవలయునను వారుగాఁ బరిపరి రీతులఁ
దెల్పు మంత్రుల వారించి నయవిశారదుండను సచివవరుండప్పుడమితేనికిట్లనియె ॥
౩౯. గీ ॥ దబ్బ అనరాదు శాస్త్రంబు ధరణివంశ। హానిఘటియించునను నిందనతివ దాల్చె।
స్త్రీలవధియింపరాదు వర్జింపవలయుఁ। గాననిందుకు నొకకథ కలదు వినుఁడు॥

※ మణిమాలికావృత్తాంతము. ※

౪౦. క ॥ మధురసనింధు నిరంతర। మధురంజిత పుష్పితాగమహితవనంబై।
మధురాపురమన నిలఁడగు। మధురక్షోవైరినారి మందిరలీలక్ ॥ ౪౧. ఉ ॥ ఆపురమే
లుచుండు వినయాన్వితుఁడాహవదీపితారిసం। తాపకర ప్రతాపవితతద్యుతిభానుఁడు
చిత్రభానుఁడక్। భూపవరేణ్యుఁడా నృపతిపుత్రిదగుక్ మణిమాలికాఖ్యచే। రూపక
ళావయోవిభవరూపసనోహరసన్నుతాంగియై ॥ ౪౨. ఉ ॥ కాముని తూపు చంద్రకళ,

కమ్మని పైఁడిసలాకు, మోహపున్ । దీపము, కాఱుక్రొమ్మెఱపుఁదీవియ, తావులదీ
విసదుర్చి। గ్రామణిజీవపున్ జికిలిరత్నము చిల్కలకొల్కి నాఁ దగున్। సామజరాజయా
నయొలజవ్వనపున్ సిరినివ్వటిల్లఁగన్ ॥ ౪౩. ఉ॥ శుకమా పల్కు, కళంకుఁగన్నడ నిమం
చున్ జోడుయందం బెనె । మ్మెకమా, మేనుకడానివన్నియ పుటంబుల్ డించ మేల్ సఁ
చపున్ । రేకమా, యక్కమలాక్షి మోవి వెలఁదీర్పన్ రాని నాణెంపుమా । నికమా, వా
నికిసేడ నంగలదె వర్ణింపన్ ద్రిలోకంబులన్ ॥ ౪౪. ఉ॥ హామికఁ జొచ్చి బాల్యమనునా
టకొలంకుఁగలంచి యిచ్చగా । నామికగామిడై నిలిచి యావలయెత్తి జెలంగుతద్వయో
సామజరాజకుంభవిలసద్గతి నొప్పెఁగుచద్వయంబు నా । రీమణికారయారుదన రేఖ గళి
తాంచితదానధారయై ॥ ౪౫. చ॥ లలనముఖంబుసాటిగఁ గళంకముఁ బాపు డటంచుఁ
గోరివే । ల్పులకు విధుండొసంగు దినముల్ నిజసంపద చేతఁగామివా । రలు మగుడంగని
త్తురుతిరంబుగనిట్లుడియాస లేటికిన్ । జలమునవీడరాభ్రమతచంద్రసురౌఘము పామరు
ల్గదా ॥ ౪౬. ఉ॥ నాతిమనోహరాకృతి వినం గడుచోద్యము జెందుచున్ మనో । జా
తసుమాస్త్రఘాతములజాలి వహించుచు సర్వమేదినీ । నేతలు రాయభారములు నిత్యము
బంపఁగవచ్చినట్టి త ।ద్దూతజనౌఘముం దొలఁగఁ దోఁయఁగఁ గూడదు తద్గృహంబునన్ ॥
౪౭. గీ॥ అదిగణింపఁగ నేమికయమరనాథుఁ । డాదిదిక్పతులొకరొకరను పరాయ ।
భారముల సంచరించు యానారదునకు । దినమునొకచోటనిల్వఁగాఁ దీఱదయ్యె॥ ౪౮.
సీ॥ చటులేంద్రవరనీలసాంద్రచారుప్రభాపూరంబులాప్పు బోఁతి వేణి । మగఱాలర
వలకొన్ని గనిగ సొగసు మేల్ వగఁగుల్కు నింతిపల్వరుస కాంతి । పద్మరాగోజ్జ్వలప్రతి
భచేఁ జెన్నొందు మురిపెంబు ముదిత కెమ్మోవికెవి । సన్నంబు రతిజాతివన్నె పచ్చలసరం
బౌరయా నారినూగారుతీరు । చాలముత్యాలలే చాళ్లు చానగోళ్లు । కంబుగళ పాదము
లుపగడంబు డంబు । గానసతి కొప్పె మణిమాలికా సమాఖ్య । తళుకు మైకుందనంపు సం
తనజెలంగ ॥ ౪౯. ఉ॥ ఎవ్వరినివ్వరించు మనసెంచుక లేనికుమారి కామణీ । యావనస్ని
గ్ధసుందర శుభాకృతికిన్ దగు మోహనాంగుఁడేఁ । డిప్పనరాశివేష్టితమహీతలనాకములం
దులేకఁదా । నెవ్వగఁజిత్రభానుఁడెద నిత్యముఁ జింతిలుచుండెనయ్యెడన్ ॥ ౫౦. క॥
వనజాక్షిభాగ్యమెట్టిదొ । విని వైకుంఠనగరంబు వెలువడి మఘుసూ । దనుఁడిలకుడిగ్గి మ
ధురకు । ఘనమతిఁ జనుదెంచె మాయఁ గైకొని వేడ్కన్ ॥ ౫౧. సీ॥ ముడికందసిశిరోజ
ములు దువ్వి వెనకకల్లనఁ జొన్పి రాచకుళ్ళాయి బెట్టి । జిగిచుక్కనామంబు శ్రీచూర్ణరేఖచే
హొయలుగానుదుటఁ జెన్నొందఁదీర్చి । కుంకుమనీటిసోఁకుల పైఁడిసరిపెణల్ దీంద్రించు జం
టజందెంబమర్చి । గడిదంబుమట్టిచల్లడము పైబంగారుసాటి చెంగులొకింత జాఱఁగట్టి ।
చెవులహురుమంజిచౌకట్లు చిందుఁదొఁకఁ । జికిలివన్నె సానకత్తి చేతఘల్లు । రసఁ
గనొక్కరాజకుమారుఁ డైపురంబుఁ । జేరె హరిజగన్మోహనాకారలీల ॥ ౫౨. క॥ నలు

దిక్కులనిజతేజం । బలరఁగమత్తేభయానషులవడఁజనుదేఁ । దెలియంగనివీధులగుం ।
పులుగొనియద్భుతములలరఁబురజను లెలమిన్ ॥ ౫౩. ఉ ॥ ఎక్కడనైనఁగన్నడె నెయి
మ్మహిలోనిటువంటిరాజహో । యక్కుసుమాయుధాత్ముఁడో, సురాధిపరేణ్యుఁడో,
శంబరారియో । చుక్కలఱేఁడొ, గాకనృపసూనుఁడొ చిత్తరువందువ్రాయరా । ఎ
క్కటువీనిచక్కదనమమ్మ రెయంచునుతించునయ్యెడన్ ॥ ౫౪. సీ ॥ నిరుపమచంద్ర
స్నిభముఖాబ్జమువానిధవళాబ్జపత్ర నేత్రములవాని । మెఱుఁగుఁజామనిచాయమేనియ
దమువానిఁగంబుసౌందర్యకంఠంబువాని । సవురైన పటుతరరాజానుబాహుల వానిఁ
జారువిశాలవక్షంబువానిఁ । జెలువంపుఁజిన్నారిసింహమధ్యమువానిఁగరికరాభోరుయు
గ్మంబువానిఁ । గడిఁదిసాధనహొయలు నెన్నడలవాని । రాజవీధులవచ్చునారాకుమా
రు । సౌధముననుండి కాంచెనాశ్చర్యకలిత । మానసాంభోజయై చిత్రభానుపుత్రి ॥ ౫౫.
ఉ ॥ అక్కలకంఠకంఠి తెలియన్గనినప్పుడె ధిక్కరింపుచున్ । జక్కెరఖాణపుద్దరికిసా
హిణిచాయలజంటదారిమేల్ । జొక్కపువాఁడిచెంగలువసూరి కటారినిఁబోటువ్రే
సెం । పెక్కఁగ నొక్కఁటన్ వలిపుటిక్కువఁబక్కున రేచియార్చినన్ ॥ ౫౬. గీ ॥
టులఁగనిద్వితీయవ్యథకగ్గమగుచుఁ । గడమయెల్లనులీనమైక్షణములోనఁ । దుదయవ
స్థకఁజాల్పడితోయజాక్షి । మఱచినెమ్మేనుజెలిమీఁదనొఱఁగెనపుడు ॥ ౫౭. ఉ ॥ క
న్నియపాటుఁజూచికడఁకన్మదినద్భుతమందిలొమ్మున । న్దిన్నగఁజేర్చిపట్టియొక నేర్పు
నఁదెప్పిలఁజేసియేమెనీ । కున్నటులుండియిట్టులఁబయోరుహలోచననాగ, మెల్లవా ।
ల్గన్నులఁదేలవైచిచెలికత్తియఁగన్గొనిపల్కఁగొంకుచున్ ॥ ౫౮. క ॥ ఓయమ్మ చూడ
లేదా । కాయజశతకోటిరూపకౌశలుఁడదెర । థ్యాయతమార్గంబుననెట । కోయరు
గుచున్నరాచకొమరునిఁదరుణీ ॥ ౫౯. క ॥ కంటిగదావింటివెనా । వెంటనువడినం
టితుంటవింటితులవవా । ల్గంటియటువంటినృపసుతుఁ । జంటిమొనర్జేర్చుకున్ననైఁ
గఁగలనే ॥ ౬౦. క ॥ అనిమగుడనునదిమూర్ఛ । ల్లిననొకనేర్పునను దేర్చిలేమలుజనిత.
జ్జననీజనకులకెఱిమిన్ । వినుపించిరిదాఁచకతివవృత్తాంతంబున్ ॥ ౬౧. ఉ ॥ వారలు
భ్రమించియెటువంటిమనోహరరూపవైభవా । కారునినైననొల్లనిలతామహితాంగివ
చుమోహనా । కారుఁడు నేటికిన్గలిగెఁగానిపుడంచును నెంచికీర్తివి ! స్తారుఁడుచి
త్రభానుఁడుహజారముఁజేరఁగవచ్చిగ్రక్కునన్ ॥ ౬౨. గీ ॥ కొలువులోనుండియాప్తుల
బిలువనంపి । క్రొత్తగానెవ్వఁడోరాచకొమరుఁడొకఁడు । మనపురికివచ్చియున్నవాఁ
డనుచుఁబలికె । యనిపెఁదగువారిఁదోడితెమ్మనుచునపుడు ॥ ౬౩. చ ॥ తనదుమ
హారాకృతికిఁదద్దయునద్భుతమందిపౌరులె । ల్లనుగుమిఁగూడిచూడఁగవిలాసగతిన్
రిలోవిచిత్రముల్ । గనుఁగొనుచున్నరాకొమరుఁగాంచినృపాలుఁడుమిమ్ముఁబిల్వఁగాఁ
బనిచెనటంచువారుదెలుపన్విని యాతఁడువచ్చునయ్యెడన్ ॥ ౬౪. వ ॥ తత్తేజోవిశేష

బులకద్భుతాదిసంతోషమానసుండై, చిత్రభానుండుదవ్వులఁగాంచి, లేచి, యెదుర్కొని, తోడి తెచ్చి సమీపంబునమణిమయపీఠంబునందునిల్పి, తానునిజాసనంబునఁగూర్చుండి, యెందుండివచ్చితిరి, మిమ్ముభావింపదేవతాశ్రేష్ఠుండవనుచుఁదోఁచుచున్నయది, మీసత్కులనామంబులు నిజంబునవచియింపఁదగుననినఁ దత్కుహానామహీవరకుమారుండిట్లనియె ॥ ౧౫. క ॥ నిజములుబల్కెడువారును । నిజమనుచునుదెల్పనదియనిజమనువారుఁ । ద్రిజగములనైనఁగలరే । నిజమనితెల్పెదముమీకునిజమోకాదో ॥

❊ కుహనాభూధరునిచరిత్రము. ❊

౧౬. సీ ॥ ఇలనాడుపేరువెన్నెలగంటిశ్రీపతిరాజందరుత్తమరాజకులుఁడ । బలియుండొకండుజెంపఁగఁజెరిగినవాఁడఁదలిదండ్రులుందురుదలఁచిచూడ । నదితీరమణినకశ్యపమునివరగోత్రధరుఁడరత్నాకరపురముమాది । యిలభోగిరాజునుయిమ్మడిపిట్రాజుపడకనఁకలఁగాపాడుచంద్రు । ధీరమతులెన్నమాయన్నదేవరాజు । రంగపతిరాజువెంగళరాజువరద । రాజులుందురుదేహంబుప్రాణములును । నాకటిగాఖారమేమునైయుర్వివెలయ ॥ ౧౭. క ॥ కమలపతిరాజుకూఁతురు । కమలాఖ్యనుజిన్ననాఁడెక్కుడువేడుకతోఁ । గ్రమముననువివాహంబై । తిమిదానికిఫలవియేమిదెల్పెదునృపతీ ॥ ౧౮. గీ ॥ ఇందురమ్మన్నవేగఁబొమ్మెక్క,మందె । మేలమునలోకమాతవుమేలటంచుఁ । బొగడులోకులకిచ్చుమెప్పుగధనంబు । నెల్లఁజపలతవిహరించునింటనిలదు ॥ ౧౯. సీ ॥ కలిగెఁగొడుకొకఁడంగంబుమాలినవాఁడుక్షయరోగమునబావకడుఁగృశించు । ధనరత్నరాసులుదాఁచుకమామామయప్పలచేభంగమందుచుఁడు । నిటువంటిసాంగత్యమెప్పుడుబాయుదునంచునేనిల్లఁటముండియుండి । వేసరిమదిరోసివెడలివచ్చితిగదా కలిమిబలుములయందుఁగాంక్షలేక । సన్నవస్త్రంబుజాలునన్నాదరించి । నిల్పుచుట్టంబుగల్గిననిలుతుననుచు । సకలపట్టణభూములుసంచరింపు । చున్నవాఁడననసదుగానెన్నవలదు ॥ ౨౦. సీ ॥ చలమువచ్చినఁజొత్తుజలరాశిలోనైననగము పైఁబడిననుసానుకొందుఁ । బటుసర్వమేదినీభారమైనవహింతుమనుజసింహమనంగననికిఁజొత్తు । మెఱసిమహాత్వ్యత్వమిన్నందివెలయుదుఁబంతగించినరాచపొఁజునణఁతు । బహుముఖంబులవచ్చుపగఱనైనవధింతుభేదింతుఁబురవరుల్భీతిలంగ । దుష్టజనమానినీవ్రతనిష్ఠలడఁతు । నశ్వరేవంతుఁడనఁగవాహ్యాళినడఁతుఁ । బగ్గెలనితోఁచునివియెల్లనుగ్గడింపఁ । గట్టిపెట్టితినిప్పుడాకౌశలములు ॥ ౨౧. గీ ॥ చోరవగనేర్తు, పెన్నున, మోర, గోర । నొంటిపడమున, గంద్రగొడ్డంటు, దంట । వింటు, రోకంటు, కౌగింటు, నంటిదండి । వైఖరులనోర్తుఁబోసీకవైరితతుల ॥ ౨౨. క ॥ అక్కఱమక్కువమాపై । నిక్కముగల్గిననునిచటనిల్చెదలేదా । గ్రక్కునసెలవొసఁగుఁడుమతి । యొక్కెడకన్జనఁగవలెమహోన్నతచరితా ॥ ౨౩. ఉ ॥ నావుడుఁజిత్రభానుఁడుమనంబలరన్ననిపల్కెఁగూరిమి । స్నీవిధమంతయున్దెలుప

మిక్కిలికోరికలెల్లఁ జేకుఱె । న్గావున నిల్వఁడెప్పుడును గాశ్యపగోత్రులె మాకు బంధువు। ల్భావినుతాంగి నాదు ప్రియపుత్రిని నీకిదె పెండ్లి సేసెదన్ ॥ ౨౪.క॥ ఈరాజ్యభార మెల్లను। ధీరత నువహించియుండె దిఁక రమతి నెప్పుడు । న్నారమతి నిల్పి మన్మన । వారకఁ బోషించుచుండవలయు నటన్నన్ ॥ ౨౫.ఉ ॥ ఈరలు ప్రేమమీఱ సుతనిచ్చితె అంగదినిక్క మైనసం । సారము రోసి బంధుజనసంఘముఁ బాయుచు వచ్చియుండి వే । సారక నెందుఁ బోయెదనిజంబుగఁ దల్లియుఁ దండ్రి నీవె కా । గారవ మొప్ప నెంచికల కాలము నిచ్చట నేవసించెదన్ ॥ ౨౬. క ॥ ఈరాజ్యభార మెల్లను। ధీరత వహియింపుమనిన తెఱఁగొక్కటియే। నేరను మీబుద్ధిమతు । ల్మీ అకమీవద్దనుండు మిక్కిలి భక్తిన్ ॥ ౨౭. మ ॥ అనినన్సమ్మతి మీఱఁగా నృపతి యత్యంతంపు మోదంబున । న్దనదౌ యానతి బ్రాహ్మణుల్శుభముహూర్తంబుల్విలోకింపఁగా । ఘనతన్బాంధవకోటి వచ్చుటకు రేఖల్వ్రాయుచు న్బంచియిం । పౌనరన్వీడు నలంకరించుటకు నుద్యోగంబు గావించుచున్ ॥ ౨౮. క ॥ అల్లునికి విడిదియు ల్గా । నెల్లను ఘటియించి పంపి యెలమిన్ ధరణీ । వల్లభుఁడు లేచి నగరికి । నల్లనఁ జని చెప్పె సతులకానందముగన్ ॥ ౨౯. క ॥ అంతట బాంధవ ధరణీ । కాంతులు జను దేర విప్రగణములు రా । నత్యంతవిభవ మలరఁగ డు । సంతసమున శుభముహూర్తసమయము నందున్ ॥ ౩౦. చ ॥ అమితవినోదవాద్యములు నాగమఘోషములుల్లసిల్లఁగా। మమతను చిత్రభానుఁడు కుమారికయౌ మణిమాలికా సతిన్ । విమలమనోహరాంగి నతివేడ్క వివాహ మొనర్చె హెచ్చుగాఁ । బ్రమదముతోడఁ దత్కపటరాజకుమారునకగ్నిసాక్షిగన్ ॥ ౩౧. క ॥ వేదోక్తంబుగఁ బరిణయ । మైదు దినంబులనొనర్చి యాదంపతులన్ । మోదంబలరఁగఁ బెద్దలు । సాదరమునఁ బనుపఁ గేళిసదనములోనన్ ॥ ౩౨. చ ॥ సరసాలాపములన్గుచగ్రహణచంచద్బాహువ్యూహస్తాంబుజ । స్ఫురణా శ్లిష్టమధురోష్ఠచుంబనల సమ్మోదప్రమోదంబులన్ । స్మరకేళిబహుచిత్రబంధకలనాచాతుర్యధుర్యంబులన్ । గరఁగించెన్మణిమాలికన్దయరమాకాంతుండు రాజాకృతిన్ ॥ ౩౩. ఉ ॥ కొన్నిదినంబులిట్లు నళికుంతలి నంగజరాజ్యభోగసం । పన్నతఁ దేల్చి ప్రత్యహముఁ బాయక వెన్నుఁడు యుండియుండియున్ । మన్నన గారవించు తటిమామను ప్రేమను జేరి యొక్కనాఁ । డన్నరనాథుతోడ వినయంబున నిట్లనె మంతనంబునన్ ॥ ౩౪.క ॥ నిజముగ మదీయపురిలో। స్వజనంబులు నన్ను వెదకి సంతాపమునన్ । గజిబిజియౌ దురుబంధు । వ్రజము న్వీక్షించి వేగ వచ్చెద ననినన్ ॥ ౩౫. ఉ ॥ భూతలనాయకుండు మదిఁ బొక్కుచుఁ జింతిలి కొంతసేపు జూ । మా తనుజూచి నాఁడనిన మాటలు నేటికి లేకనిట్లన। న్నీతియె యిందు నిల్తునననిక్కమటంచు నమ్మి నీకు నా । కూఁతురినియ్యఁగం టిటె నెటకుం జనలేదను టెల్ల మిథ్యయే॥౩౬. క ॥ రాజకులశ్రేష్ఠుఁడవీ । వోజ ననసత్యంబులాడ ననుచితంబగు నే । తేజము కీర్తిప్రతిభలు । రాజిల్లు నెకల్లలాడ రాజకుమారా ॥ ౩౭. శా ॥ ఆమాటల్విని రాజనందనుఁడు

నెయ్యంబెంతో కన్పట్టఁగా । మోమో సంశయమందనేమిటికిఁక న్మాబంధుసంఘంబునన్ ।
బ్రేమం జూడఁగ వత్తురో వెదకుచున్నే ముందుగాఁ బోయివా । రేమన్నన్ దగఁ బల్కి వచ్చి
యిఁటనేనెల్లప్పుడున్నిల్చెదన్ ॥ ౮౮. క ॥ అని సమ్మతిగాఁ బల్కుచు । ననుపించుక
వచ్చి యటఁ బ్రియాంగనతోడన్ । వినిపించిన మదిభగ్గన । వనితామణి మూర్ఛనొంది
వగఁ బొగలంగన్ ॥ ౮౯. ఉ ॥ తిన్నగ సేదదేర్చి, సుదతీమణి, నిన్నెడఁబాసి యుందు
నా । సన్నుతసన్నవచ్చియనిశంబును నిన్నిశలన్ రమింతునే । నన్ను లెఱుంగ రాదతిర
హస్యమటంచు నదృశ్యమయ్యెన । వ్వెన్నుఁడునట్లు యామినులవేడ్కరమించి చనున్ దద
యామతిన్ ॥ ౯౦. క ॥ పీడకనిట్టులనాళ్లై । దేఁడులు విహరించ గర్భమిరవుగ నించె ।
స్త్రీడావతికిని యాహరి । కోడిగమేమనుచుఁ దెల్పు గుణరత్ననిధీ ॥ వ ॥ అంత ॥ ౯౧. క ॥
అలువున్నెలువున్నే సట । తలఁపుఞ్జన్మానలనలువుతనుమధ్యమునం । బలువున్ హైమతె
ల్పున్ జెలి । పొలువున్నాంచిగుసగుసబఁ బోవుచుఁగాంతల్ ॥ ౯౨. క ॥ అదిఅయ్యాపో
తుటిఁగకుఁ । బాదలఁగరాదిండునిండెఁబొందఁగవలసెన్ । గదయమ్మ జెల్లయూరక ।
సుదతీరత్నమున కెట్లు చూలున్నిలిచెన్ ॥ ౯౩. చ ॥ కనుఁగొనియుండిరాజునకు గ్ర
క్కునఁ దెల్పకయింక దాఁచినన్ । మనకును ప్రాణహానియని మానక వేఁజని మంతనంబు
నన్ । వనితలు కొంకుతో భయమునన్ వినిపించిరియేమి మాయదో । మనుజవరాగ్రగ
ణ్యమణిమాలిక గర్భముఁ దాల్చె వింతగన్ ॥ ౯౪. క ॥ ఎన్నఁడు నే పాపము మా । క
న్నులఁబడలేదుమిగులఁగా పాడుచుమే । మన్నారము మీయాజ్ఞను । నెన్నఁగ దైవం
బెఱుంగు నిత్తెఱఁగనినన్ ॥ ౯౫. క ॥ అదరిపడి వినుచుధైర్యము । చెదర న్మాన్ప్రచు
వెఱఁగుఁ జెందితహతహం । బొదలుచుఁ దర్జని నాసికఁ । గదియం దలయూఁచి దీనకలితా
ననుఁడై ॥ ౯౬. ఉ ॥ మక్కువఁ దెల్పి యొక్కమటుమాయలరాకొమరుండు వచ్చితా ।
నెక్కువ చుట్టమంచు వచియించి సఖీమణిఁ బెండ్లియాడినన్ । గ్రక్కున మోసపుచ్చి బ
నైగానిఁ కనెట్లు నిసంతతంబునేఁ । బొక్కుచునున్న చోఁ బిడుగుఁ బోలిన వార్తయి దేమి
దైవమా ॥ ౯౭. క ॥ పొచ్చంబులేని కులమున । నచ్చపు మడిచీర మయిలయంటిన రీతిన్ ।
జొచ్చెన పకీర్తి నేఁడిఁట । హెచ్చుగనేమైనఁ బాయదెట్లు తరింతున్ ॥ ౯౮. గీ ॥ ఇలవి
భునిఁ బాయునాలుగై దేఁడులకును । జెలువ గర్భంబుఁ దాల్చిన చెనఁటి మాట । దాఁగునే
పుత్త్రియని దయఁదలఁపరాదు । పరులెఱుఁగకుండ వేగమే పరిహరింతు ॥ ౯౯. మ ॥
అనిరోషాగ్రహవృత్తినాత్మసుతనిద్రాసక్తయైయుండఁగం । చనబంగారపుమందసం
బునను నుంచం బంచి భృత్యాళిచే । తనుసామీప్యనదీప్రవాహమునను నిర్దాక్షిణ్యతన్ వైవఁ
బం । చెను నా వెల్లువ వెంట నేనదిప్రవేశించె న్మహాంభోనిధిన్ ॥ ౧౦౦. వ ॥ అప్పుడు
ప్పరంజెగయునగణ్యశీకరపరంపరానేకతారకానికరంబులఁ జోకనాకాశంబువీఁకం దవ
గ చటుల ఘటచ్ఛటాయమాన పాఠీన కమఠ కర్కట గ్రాహసంకీర్ణసంకులంబై, ఝుళ ం

ఘూర్ణాయమానసాగరాంభోభంగమహోత్తుంగతరంగసంఘాతఘాతంబులఁ గ్రిందు మీఁదైనందండఁగొట్టుమిట్టాడుమందసంబునందదరి నిద్రమేల్కొని స్వప్నాద్యవస్థయు గాదని శయ్యయందుసుప్తుఁడెంచు తనకయోయిట్లాపత్పరంపరయేమకో దైవమా యిదిమాయయో, తోయధియో, యడవియో, యుడుపీథియో, యనివనధిగానిశ్చ యించి గుండియలుబగిలి దిగులొంది వడిఁకొట్టునందడఁబడుచెట్టియంబడిదైవకృప బ్రాణంబువెడలక యోయమ్మా, ఓయయ్యా, ఓయనుంగులారాయనిసారెసారెకుం జో మాటుఁబల్కువారెవ్వరులేక తమవారలచైతన్యంబకాయనియెన్నుచు, జ్ఞానంబుపొ మిదండగానక పుండరీకాక్షుండు దక్కఁ దక్కొరులుదిక్కుయ్యెదరేయని యుద మోఁ తనతిక్రమించురోదనంబడంచి శ్రీహరిపాదంబులు హృత్పద్మంబుఁజేరందలంచి మణిమాలికావధూరత్నంబిట్లనియె ॥ ౧౦౧. ఉ ॥ ఓజగతీవధూరమణ, యోచ రాచర్యముఖామరస్తుతా । యోజితదానవప్రకర, యోయమితాబ్జభవాండనాయకా యోజయశీల, యోవరద, యోమునిసేవిత, యోముకుంద, రా । వేజడధిన్ మునుఁ గునను వేఁగనవే, గరుణింపవేహరీ ॥ ౧౦౨. సీ ॥ తనతండ్రిచేతనత్యంతబాధలవే గుబ్రహ్లాదునేలినపరమపురుష । ఘనతరాగ్రహజలగ్రాహంబుచేఁజిక్కుద్విరదాధి తిఁబ్రోచుదీనరక్ష । కుటిలదూర్వాసునికోపాగ్నిఁబడకుండనంబరీషునిఁగాచినట్టివ ద । యమకింకరులచేతనగపడునయ్యజామిళుఁబాలించినమిత్రతేజ । యాపదలునిఱు నేనిన్నునాత్మఁదలఁప । లీలతోనేఁడునామొఱాలింపుమీవు । యబ్ధిశోకాబ్ధిలిరుఁగ నావరించె । దరినిడుకటాక్షతరినిని త్రపిమహాత్మ ॥ ౧౦౩. క ॥ అనిప్రియురాలి మొఱహరి । తనయాత్మనెఱింగిప్రేమఁదార్క్ష్యునిఁబనుపన్ । జనియతఁడువార్ధిఁదె డి । కనకపుమందసముఁదెచ్చెగ్రక్కునభక్తిన్ ॥ ౧౦౪. సీ ॥ ఇంద్రాదిదిక్పతులి వంకలవసింపఁబంకరుహభవుండుపజ్జఁజెలఁగ । స్మరవైరియతిమైత్రిసరసోక్తులను దెల్ప గోట్లసంఖ్యనుసురల్గొలిచినిల్వ । సకలవేదోక్తులసన్నుతుల్దీవింపవిద్యాధరశ్రేణివిను సేయ । గంధర్వసంఘముల్గానంబుఘటియింపనప్సరోగణములునాడుచుండఁ । జాఱ మున్నీటిదరిదివ్యభవనసీమఁ । దతమహోన్నతవజ్రసౌధంబునందుఁ । దమిఁబడగ లెత్తుచిల్వపీఁటమీఁదశేషశాయి । నిండుకొలువుండుచక్రిసన్నిధిని నిల్పె ॥ ౧౦౫. క ॥ వ రనగధరుఁడప్పుడ । ముదానందాత్ముఁడగుచుమందస్మితుఁడై । మందసముఁదానెఱుం యన్ । మందసగమనయును వెడలి మదినద్భుతగన్ ॥ ౧౦౬. సీ ॥ నవ్యకోటీరనానామణి ప్రభలచేఁజిత్రద్యుతులమిన్నుచెన్నుగొలఁక । గరుణారసోద్భూతగరిమవాల్గన్నులుఘ వళాబ్జసుమవృష్టిఘటియింపఁ । గవకేలశంఖచక్రంబులుపటుసాంద్రచంద్రికా ఘూతిసంఘటింప । మేనిపైఁదాల్చుకడానివన్నియసాలు జిగిహరిత్తులకునుసిరులొసం జంద్రశతకోటిముఖవిలాసంబుతోడఁ । గౌస్తుభోజ్జ్వలచారువక్షంబుతోడ । నొప్పు

భదచరిత్రుఁబమోదగాత్రు। నిందిరాభర్తఁ గాంచెఁబూర్ణేందువదన ॥ ౧౦౭. క ॥ తళతళలుమీఱుబంగరు। కలశంబులబీఱు సేయుగబ్బిచనుఁగవఁ । దొలఁగెడుపయ్యెదఁజయ్యన। నెలకొల్పుచుఁజూచిపొగడనిరుపమఫణితిన్ ॥ ౧౦౮. మాలిని ॥ జయజయశుభనామా సర్వలోకాభిరామా। జయజయరవిధామా చారుసత్కీర్తిసోమా। జయజయజగతీశా సాధుభావప్రకాశా। జయజయయదునాశాశత్రురాట్కంఠపాశా॥ ౧౦౯. సీ ॥ శాంకరీధవమిత్ర, సన్నుతచారిత్ర, పరమపవిత్ర, పంకరుహనేత్ర। పాలితసురజాల, భవ్యసద్గుణశీల, కరుణాలవాల, రాత్రుసవిశాల। సర్వలోకాధ్యక్ష, గర్వితరిపుశిక్ష, సజ్జనరక్ష, విశాలవక్ష। శమనసన్నిభకోప, చటులబాహాటోప, స్మరకోటిసమరూప, శార్ఙ్గచాప। మకరకుండలకేయూర,మంజుభావ। శరణుశరణయ్యెననుఁబ్రోవుసాధుపోష। భక్తమందార,కాతరభయవిదూర। జలధరశ్యామ,దేవతాసార్వభౌమ ॥ ౧౧౦. మత్తకోకిల ॥ దేవనీచరణాంబుజంబులుధీరతంగనుఁగొంటినో। నావజాయుతరూపపాపముఁబాయధన్యతనొందితిన్। గావుమంటిమొఱాలకింపుముఁగంధిమున్గఁగనీకనా। జీవముఁదయనిల్వఁజేసితిచేరిమ్రొక్కెదశ్రీహరీ ॥ ౧౧౧. ఉ॥ సన్నపమూలకింపుబృథివిన్ మధురాపురమేలుసత్యసం। పన్నుఁడుచిత్రభానుఁడనుపార్థివుపుత్రికనోదయానిధీ। మన్ననసొక్క రాజసుకుమారునికిం జనకుండు వేడ్కతో। నన్నటుపెండ్లిజేసెనుమనంబుననామదిఁగోర్కెఁగాంచుచున్ ॥ ౧౧౨. క ॥ ఆరానుతుఁడందఱితో। నూరికిఁబోయెదనిపోయియొకనాఁడునసై। చ్వారెలుఁగకుండనిశలన్। గూరిమినన్నుఁగూడిజరుగుగుణరత్ననిధీ ॥ ౧౧౩. గీ ॥ ఒరులకత్తెఱఁగెఱుఁగకుండఁపవెఱచియుంటి। నట్లుజరిగెనుబహుకాలమరయనిపుడు। యేమిహేతువోమాతండ్రికింతయైనఁ। గరుణవొడమకనిద్రింపఁగడలివైచె ॥ ౧౧౪. ఉ ॥ ఓపరమాత్మప్రాణములనొందఁగఁజేసెదరింతెతండ్రిన్। బాపవుబుద్ధిచేతనెడఁబాసెనునచ్చటికొల్లనాథుఁడా। శ్రీపతిరాజుచెంతకునుజేరఘటింపవలెన్ దయామతిన్। దాపతిఁబాసియుండుటలుధర్మువెసత్కులకాంతకెంతయున్ ॥ ౧౧౫. చ ॥ అనవిని నవ్వుచున్ సగనిజాత్ముఁడుయిట్లనిపల్కెనాఁడునీ। యనుపమసుందరాకృతివిహాత్ములుసన్నుతిసేయమోహమున్। మనసుఁగలంపవచ్చిమతిమక్కువతోనినుఁబెండ్లియాడియు। ట్లనిశమురేలరాజతనయాకృతిఁగూడినవాఁడనేఁజుమీ ॥ ౧౧౬. మ ॥ వెలయన్ నీకునుగర్భమంతనిలువన్। వీక్షించితచ్చిహ్నముల్ నలినాక్షీమణినాథుఁబాసియకటా నాల్గేఁడులాయెంగదా। తెలియంజాలగుటెవొవంశమపకీర్తింజెందెగానంచునీ। తలిదండ్రుల్ త్యజియించిరంతెనినుఁగాంతాపాపముల్ జెందునే ॥ ౧౧౭. క ॥ ఏనైరప్పించినను। గానకమీవారలడలఁగాఁదగదనుచున్। మానకనిట్లొనరించితి। నానరవరరూపుఁజూడుమామానవతీ ॥ ౧౧౮. క ॥ అనుచుఁదవాకృతిఁదాల్చినఁ। గనుఁగొనినిజ

నాథుఁడగుటఁ గాంత జెలంగెన్ । దమనెవ్వరుబిల్చిరొ గ్ర । క్కునసిగ్గునయుంగవం
కొనియెన్ శిరమున్ ॥ ౧౧౯. గీ ॥ అంతనొకదివ్యభవనంబునందునిలచి । సరసపరిచా
రికాసహస్రములుగొలువ । సకలవిభవంబులొనరించిచక్రధరుఁడు । లేమనతిప్రే
మలయలాలించుచుండె ॥ ౧౨౦. క ॥ కొన్నాళ్ళకునాచెలికడు । వన్నెకుమీఱంగః
వర్ధనుఁడనుపేర్ । చిన్నికుమారునిఁగనియెన్ । వెన్నునిప్రతిబింబమగుచువృద్ధిఁ
లంగెన్ ॥ ౧౨౧ గీ ॥ ధీరమతినంతశాల్మలద్వీపమునకు । నధిపతిగఁజేసెసుతునంతనచ్యు
తుండు । నిర్జరత్వంబుదాల్చితానిత్యుఁడగుచు । నున్నవాఁడాతఁడిప్పుడోయుర్వినాథ ॥
౧౨౨. ఉ ॥ కావునస్త్రీలఁజంపుటయశంబునరేశ్వరచిత్రభానుఁడె । ట్లావిడనాడె
బుత్రినిదిటంబుగఁజంద్రమతిందృఢాత్మవై । యీవిధిచేఁద్యజింపవలెనంచునమాత్యు
డుచేరితెల్పినన్ । భూవరుఁడాత్మఁగొంతవెతఁబొక్కిమఱొక్కప్రచింతలేమికిన్
౧౨౩. క ॥ మానకనాల్గుదినంబులు । మానినినొకచోటనుంచిమగువయునుబుతు
స్నానంబుజేసిబడలికఁ । బూనఁగశయనించినిదురఁబోవుచునుండన్ ॥ ౧౨౪. క ॥
ప్పగమండపముననిడి । దెప్పరముగమునుఁగకుండఁదెప్పపయిన్నే । ర్పొప్పఁగఁ
ర్పుచుఁజేకొని । గొప్పనదిన్ వైవఁబనిచెగురుఁడదయుండై ॥ ౧౨౫. సీ ॥ గుబగుబ
నులబల్ గుట్టలపైఁబొర్లిమినిమికేళ్ళుటికితుళ్ళుడికరుళ్ళు । దుళ్లుకరుళ్ళుకంజిల్లితెల్ల
నకరణిసొరలఁదొట్టునురుఁగుతెఱలు । నురుఁగులనురనురహోరఁగిబోరునజాఱగుడి
గొంచుఁగిట్టిరనడదునుహులు । నుడులవెంబడిఁగొట్టఁబడితల్లడిలుచుండుమకరకచ్ఛప
ఝషప్రకరములును । కూరమృగవారసంచారఘోరవిపిన । గిరివరాక్రాంతపై
యురుదరులవారయు । నమ్మహాతటినీప్రవాహంబువలను । మందసంబేగుచుండెనమ
దసరణి ॥ ౧౨౬. క ॥ భంగావళిసంగోద్ధతి । భంగయుతానూనచటులపటుపేటిక
హో । యంగనమేల్కనియదితెలి । యంగనుమిన్నొఱఁగిపడినయట్లుహలియనన్ ।
౧౨౭. పంచచామరము ॥ ఛటచ్ఛటాతరంగపఙ్క్తిసారెపేటిదీటఁగా । నెటో
టొకటామున్నుఁగునేవిదిక్కటంచుతాఁ । దటాతటానగుండెసారెతల్లడించుచుండ
గాఁ । బొటాపొటానశ్రులాటుఁబోటునైహోరంగఁగాన్ ॥ ౧౨౮. ఉ ॥ చెట్ట
టించుబ్రాహ్మణులుచెప్పినమాటలునిశ్చయించిరీ । కట్టిఁడితల్లిదండ్రులకుఁగంజభవు
డదయాప్తినేటికిన్ । బుట్టఁగఁజేసెవారయినఁబుట్టినయప్పుడెచంపరాదొకో । వ
ట్టొకటెంతలోఁదనకుమూడఁగజన్మనమింతఁజేసెఁగా ॥ ౧౨౯. సీ ॥ అయిదువపాలి
లాయతిగతాగతచిత్రజలపక్షిసంకులకలకలములు । వాద్యఘోషంబులొవరవాహి
భవామందతరంగఘుమంఘుమములు । దడిమంపుఁబానుపాధాళధళ్యద్యుతుల్ విలసి
నాపగావిశ్రుతంబు । శృంగారభవనమాజిగిసంతనవునుమాని పల్కులగొప్పమ
నంబు । వేమకలరింపనేసమర్థాడినట్టి । యుత్సవంబెట్లునైఱపేయునుర్వినాథ । యు

సుఁబుట్టు వృషలియించె ననుచు నేడ్చె । నింతి యొలుఁగె త్తి కోయిలల్ రంతు సేయ॥ ౧౩౦,
తె ॥ ఓసఖులార పల్కఁగదరో వినరో తలిదండ్రులారనన్ । డాని మనుంగకుండ నక
వాదరిఁ జేర్పరె యేమి జేసితిన్ । దోసము మీకు నేటఁబడఁ ద్రోతురె పల్కక నెందు డాఁ
గినా। రాసయి కేల, వచ్చి తెగటార్పరె, యిట్లలయించ నేటికిన్ ॥ ౧౩౧, క ॥ రారేయ
మేచుంజీటయ। పారంబగు నార్తి మాఱుఁబల్కెడువారల్ । లేరైరనుచు న్బెట్టియఁ। దా
శేడు ఘణిక న్నెఁబో లెఁదల్లడపడుచున్ ॥ ౧౩౨, క॥ దశదిగ్దేవతలారా । శశిసూర్య
మహాబలాగ్ని జలనిధులారా। యశరీరాభ్రములారా । కుశలతరక్షింపుఁ డేటఁ గూలక
యుండన్ ॥ ౧౩౩, గీ ॥ దయయొకింతయు లేక మాతల్లి దండ్రి । సొరిది వైవంగ గర్భంబు
జొచ్చినాను । శిశువుగా నెంచి వేగ రక్షింపవమ్మ । కరుణ రంజిల్ల యోయాపగామతల్లి॥
౧౩౪, సీ॥ గిరులార, వరమత్తకరులార, భిల్లసుందరులార, రక్షింపుఁడరసి వేగ। గిరులా
ర, వరదరీహరులార, శైలనిర్ఝరులార, కాపాడుఁడోరిమతోడఁ। దయలార, కుసుమమం
జరులార, వాతూలహరులార, దయఁజూడుఁడర్థితోడ । హరులార, ఋతువానరులార, యి
మరకిన్నరులార, కావరే సొరఁగ కుండ । సరసులార, తపోధన సరసులార। యురగు
లార, చలద్ధునీతరఁగలార । బ్రోవఁగదరయ్య వెల్లువఁబోవకుండ । మ్రొక్కెదను రం
డు మీరె పోదిక్కు నాకు ॥ ౧౩౫, శా ॥ ఈరీతిన్ మొఱఁబెట్టి హాయనుచు నెంతె బెట్టు
గా నేడ్వఁద । త్రిరక్షోణిఁదపంబు సేయు మయుఁడర్థిన్ నేత్రముల్ విచ్చియం। దేరింగాన
కనీటమందసము దా నీక్షింపుచున్ నావతోఁ । జేరంబంపినఁబోయి శిష్యగణముల్ శీఘ్రం
బుగాఁ దెచ్చినన్ ॥ వ ॥ ఆమునీంద్రుండమ్మందసంబు వెడలించు నయ్యెడ ॥ ౧౩౬, సీ ॥
మందరమంథాయమాన దుగ్ధాంభోధిఁ దెరలి యేతెంచు నిందిరయనంగ । గంగమధ్యమున
ముసుంగుఁబాపఁ జెలంగు భూషితరూపశైలూషియనఁగ । వడిగనర్చనకుఁజా వెడలిం
పఁరాణించు కాంచనశక్తివిగ్రహమనంగ। జవసూత్రమెజిఁగింపఁ జవనికలంఘించు వృత్త
ఢిజంత్రంపు బొమ్మయనఁగ । ధరన రేంద్రుండు సొంపిడఁ గెరలి పేటి । కడమెలంగెడు
యెలనాగకన్యనాఁగఁ । దనరు యెలనాఁగఁగని యద్భుతము వహించి । మక్కువను నిట్లు
నైకరుణామయుఁడు మయుఁడు ॥ ౧౩౭, క ॥ అమ్మా రాజకొమార్తెవో । యిమ్మహి
తఘనీలలామవీవే సోని । క్కానమ్మగ వన దేవతవో । నమ్మికగను దెల్పు రోదనంబిఁక నే
లా ॥ ౧౩౮, చ ॥ అనినఁదొలంగుచుం దెడుకు చాగ్రములన్వడిఁ జేర్చు పైఁట నె । య్యె
నఁగను నీటఁబోఁగు వదనాబ్జము నొత్తుచు, వీడి వెన్నుఁగ । ప్పిన కురులొక్కచేత మెలిఁ
బెట్టి ముడుంచుచుఁ గానుబెళ్కనె । ట్టినఁ దనువింత యోరగు బెడంగు నడిగ్గన లేచి మ్రొ
క్కినన్ ॥ ౧౩౯, క ॥ మగువా దీర్ఘసుమంగలి । వగుమని దీవింపఁ గొంత యాత్మభ
యంబున్ । దిగనాడి ఖేదముడుపుచు। మొగమించుక వంచి పల్కె ముదితవ్యాసయుదై॥
౧౪౦, సీ ॥ అయ్య జ్యోతిష్మంతుఁడను నృపుమాగధి సతిసుతనగు చంద్రమతిని నేను । పు

ట్టి నింటికిఁ జేటుఁ బుట్టు నేఁ బుట్టిన దినమని యానాఁడు చెప్పఁగొంకి । రఁటయి ప్పుడే సమ
ర్తాడిన వేళ యనంతకుఁ గీడు గాన ఖిలరాజ్య । ధన ధాన్య వస్త్ర వాహన మంత్రి బాంధవ స్వ
జన యుక్తముగ నాశంబు నొంది । దానిపై పుత్రశోకంబుఁ దాల్ప నగ్నిఁ । బడఁగ వైధ
వ్యము నుబొందియ డలుచుండఁ । గలదు వర్ణింపఁ డనుచు విప్రులు వచింప । నదినిఁ ద్రో
యించె మాతండ్రి యదయుఁ డగుచు ॥ ౧౪౧, క ॥ మీ పదయుగ్మముఁ గంటిని । నాపద
లిఁకఁ దొలఁగె మ్రొక్కిన ప్పుడె యిట్లా । ప్రాపై దీవించితిరో । తాపస కులవర్య యది
యొదన్న యువకుఁడీ ॥ ౧౪౨, వ ॥ అనిన నన్నువ్వుచు యోగదృష్టి నిమయుండాత్మన్విలో
కింపుచున్ । వనితా శాస్త్రము కల్ల గాదు వినుదైవజ్ఞుల్ని దానంబు గా । వినుఁ జింపన్వి
మీ గురుం డటులఁ గావించె నన్న దారైనను । ద్వినుతాధిక్య తపో మహత్వమునఁ ద ద్వేథల్దో
లంగం చేదన్ ॥ ౧౪౩, గీ ॥ ప్రేమ నా సుత మందోదరియును నొకటి । నీవు నొకటి యె
త్తా ల్లదీవించినట్టి । పలుకుఁ జెల్లించెదను దేవతలు నుతింపఁ । దెలియు మిందుకనుపమ సా
ధ్వింతు నొకటి ॥ ౧౪౪, ఉ ॥ కాంతుఁడు నీకు కంఠమున గట్టిన మంగళసూత్ర చిహ్నమున్
గాంతరొజాడ నాతనికిఁ గానిక నంబడకుండఁ జేతుగో । రంతయు నేరికైన, విధవానను దా
పము దీఱు నంతన । త్యంత మువచ్చు నాపదలు నబ్ధములోఁ గడతేరునట్లనే ॥ ౧౪౫, ఉ
నీకు విచారమేల ఖుశీ నీ తలిదండ్రులు నేన సుమ్మయ । స్తోక చరిత్రవై విభునితో సకలాంగ
ధివేష్టితావనీ । ప్రాకట రాజ్యసంపదల భాసిలుచుండెదవమ్మ నమ్ము మీ । లోకములోఁ
వజ్జనకులున్వర వృద్ధి వహింతు రెంతయున్ ॥ ౧౪౬, క ॥ వనితా యివ్వనిఁ దపమే । నని శమ
గావింతుమ యొఁడఁ టుందురున్నన్ । దనకూరిమి దుహితలలో । ఘనముగ నిన్నెంతు
నుచుఁ గరుణ దలిర్పన్ ॥ ౧౪౭, వ ॥ అనియిట్లు య్యతివరుండూరడింపఁ బరమానం
భరితాంతఃకరణ యై ఖేదంబ పనయించుచు నితర చింత రహంతయు లేక జ్యోతిష్మంతుని
మారికారత్నంబు నమ్ముయు నాశ్రమంబున నుల్లంబలరఁ దల్లి యుం దండ్రియుం గురువు నై
వంబ తండె కా నెంచి పరిచర్యఁ జేయుచుండు నయ్యెడ ॥ ౧౪౮, సీ ॥ విద్రుమ స్తంభ స
భృత శోభితంబునై తేటవజ్రంపు దంతెలఁ జెలంగ । వణికమా మాణిక్య కొణిగలఁ జెన్నొం
ద పుష్యరాగ పువలభుల నెసంగి । నీలంపు గొప్పతిన్నెల వన్నె దులకించి వైడూర్యపు
లోపలఁ దనర్చి । కాంచనావరణ సంఘటిత మై దర్పణ కుడ్య సంతతుల చేఁ గొమరు మిగి
స్ఫటిక సోపాన మౌక్తిక జాలజాల । మరకత కలాప శశికాంత సురుచిరాగ్ర । రమ్య
యొప్పు నాశ్రమారామ సీమఁ । దగ సృజించెను దివ్య సౌధంబు మయుఁడు ॥ ౧౪౯, క
మించుం బోఁడుల సొంద । ర్యాంచిత పరిచారికా సహస్రంబుల ని । ర్మించిమ హో
చిన్ప్పుట । నుంచం జంద్రమతి యుండెను గువిభవమునన్ ॥

ద్వితీయాశ్వాసము.

ఆశ్వాసాంతము.

చ॥ కరధృతగోత్రగోత్రరిపుగర్వమదాపహ భీమభీమసో
దరవరమిత్రమిత్రకులదప్రియశోభితనేత్రనేత్రసం
భరితసువర్ణవర్ణ నశుభ్రవనామవిహారహారదా
మరుచిరకంఠకంఠజితమానితకాంబవభోగభోగదా॥

క॥ కమలాప్రియాంతరంగా
కమలాహృత్కమలభృంగ కరుణాపాంగా
కమలధరసన్నిభాంగా
విమతభయదకదనరంగవిహగతురంగా॥

వసంతతిలకము॥ రాధాకుచద్వయిచరత్కరయుగ్మపాళీ
మాధుర్యభాషితసమంచితవాక్యశీలీ
క్రోధోగ్రశౌర్యపటురోషవిహారశాలీ
శ్రీధుర్యకాంతిజితచిత్రసహస్రహేళీ॥

గద్య॥ ఇది శ్రీమద్వేంకటేశ్వరవరప్రసాదలబ్ధసారస్వతవిచిత్రహారితసగో
త్రపవిత్రాపస్తంబసూత్రశృంగారకవిత్వవైభవతకెళ్లపాటి
వేంకటమంత్రితనూభవసరసపాండిత్య లింగనామాత్యప్రణీ
తంబైననుత్తరహరిశ్చంద్రకథయనుమహాప్రబంధంబునందు
విశ్వామిత్రశిష్యుండగు సుయజ్ఞుండు వసిష్ఠమహామునిఁ
గని చంద్రమతీదేవిగళమంగళసూత్రంబు పరుల
కుఁగనుపింపకుండుటకుఁ గారణంబేమి యని
యడుగుటయుఁ జంద్రమతీజననప్రకారంబ
తనికిఁ దెల్పుటయుఁ జిత్రభానుకుమారిక
మణిమాలికయనుకన్యకను వెన్నుండుక
పటరాజవేషంబున వివాహంబైచన్న
కథావృత్తాంతంబును జంద్రమతినిఁ
దజ్జనకుండుమహానదిన్వైవంబంచి
నమయుండు వెడలించి నిజాత్మజ
గా సంరక్షించుటయు ననుకథ
లంగలిగిన ద్వితీయాశ్వా
సము సంపూర్ణము.

శ్రీ శ్రీధరాయనమః.

ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము - పద్యకావ్యము.

తృతీయాశ్వాసము.

౧. క॥ శ్రీవసుదేవసుధాపా। రావారశశాంకశంకరస్తోత్రచరి। త్రావిమలభావ
ంబు। గ్రీవాదంతజితకుందకృష్ణముకుందా ॥ ౨. వ॥ దేవాయవధరింపుము॥

వసంతర్తువర్ణనము.

౩. గీ॥ అంతటవసంతమలరెదిగంతవనల। తాంతపరిమళతోషితస్వాంతచలిత
శాంతవిరచితమధుకరాత్యంతరుతయు। తాంతకాశాగతానిలాక్రాంతమగుచు॥ ౪. మ॥
పతివెంటన్ను సుభోని నేరమెలమిన్వాయంగసర్వస్వమా। ఋతురాజుంగనిగాన్కచేయ
నతఁడారూఢిఁదయన్మెచ్చియు। న్నతమాణిక్యప్రభూషణాళిబహుమానంబియ్యఁగా
గొన్నటు। లతవృక్షంబులఁబండుటాకులురులందాల్చెన్నవీవాళంబులన్ ॥ ౫. చ॥ ఇలశ
రర్తుపైమధుఁడహీనబలోద్ధతిదాడిఁబెట్టవి। చ్చలవిడిఁజిక్కుతత్తుహీనసైన్యములం జె
ఱఁబట్టికట్టెనో। చలమునన్యానికుంజతరుజాలములన్నుపరాజిపట్టమై। యలరెనువాటిఁ
గాచుతలయారులనందిరుగాడుఁదుమ్మెదల్ ॥ ౬. చ॥ అనుపమవీర్తిఁజైత్రకుముదాప్త
వోదయసుప్రకాశత। న్వనపుటభేదనప్రకటవర్ణితభూరుహసౌధరాజిచ। క్కనగుల
తాంతసాంద్రశశికాంతపుచోట్లుగరంగిజాలుఁబేర్చినజలబిందుబృందమనఁజిందుమరంద
ములెందుఁజూచినన్ ॥ ౭. ఉ॥ స్రగ్గకఁదోఁటకోటలకుఁజైత్రుఁడు గాపుగనిల్పుపచ్చ
తా। లగ్గలదింపులోయనశలాటులుదీటగుఁగొమ్మకొమ్మలన్ । నిగ్గుగమానియంగడుల
నిల్పుశరంబులసన్నముత్యపు । స్నిగ్ధుల పచ్చపూసగుమి చాలనఁగాఁ బువుఁబిందెలేర్ప
డెన్ ॥ ౮. ఉ॥ ఒప్పునరణ్యదేశములనూర్జితరమ్యతరుప్రజాళితా। మప్పడుభక్తియుక్తి
నినిజాధిపుఁడౌఋతురాజుకియ్యఁగాఁ। గప్పములన్ హరిద్రపటఖండములఁన్మడిఁగొన్న
క్కముల్ । మెప్పుగనిల్పుముల్లెలనమించెఫలప్రతతుల్ ప్రదీప్తమై॥ ౯. ఉ॥ కొల్ల, ఫల
పసూనతతిఁగొండిదెకీరమదాళులారమీ। రొల్లరాయంచుపిల్చువగయో మనుతన్ను
నఁబెంచిపెంచియిల్ । వెళ్లగద్రోయువారిపగవేల్పులకన్నా అఁదెట్టురీతినో । పల్లవసం

పదన్పొగరుప్రల్లదమే ప్రబలెన్బికార్భటుల్ ॥ ౧౦. క ॥ మారుఁడు రాఁగలఁడని శృం|
గారము గావనుల మధుఁడు కట్టించెనొకో । తోరణములనఁగఁ జిల్కలు । చారుగఁ జ
యింపుచుండెఁ ఫలవిభ్రాంతిన్ ॥ ౧౧. చ ॥ నవసూనాంచితశాలలో మధుఁడు నానాపక్షి
హేలాత్తధ్వజ|ప్రవణోత్కిన్ శిశిరప్రసిద్ధపశువున్ బట్టించి ప్రేల్చెన్ స్మరం|దవరాజ్యాహుతి
బ్రజ్వరిల్లఁ దలిరుం దట్టంపుఁ జూతప్రభా । నవనాగ్నిం బ్రభవించు ధూమతతినో జంబర్వరో
లంబముల్ ॥ ౧౨. సీ॥ జింకతత్తడులతో జెంకినిల్వనికల్ల మేనిదిమ్మరితేర్లు మెండుకొనఁ
గఁ| జిదుగులేఁజిగురాకుచేరుడుబియ్యాలకవణంపు లేనుంగుగములు గదలఁ । గండచ
క్కెరదండిఖాణంపు లెఱకలజీనిముస్తీదు తేజీలు నడువ| పూఁదేనెజీతాలపొగరుపాటఁ
తెక్కనీలిడాల్దూ లెలగోలు నడువ । నిటు జతుర్విధదళములుద్భటము గాఁగఁ । చాయ
గాముని దళవాయి డాయవలపు| రాయలారామమునడిగ్గెర హివియోగి|సముదయవనతతి
పలాయనములు గాఁగ ॥ ౧౩, ఉ॥ అత్తఱిఁ జిత్తజాతవిజయాంకమనోహరగీతపాఠకో|
న్మత్తమధుప్రతావృత సమంచితపుష్పనికుంజపుంజర । మ్యోత్తమహా మయాశ్రమగతో
జ్జ్వలదివ్యవనాంతరంబులన్ |హత్తిన వేడ్కఁ జంద్రమతియాప్తసఖుల్గొలువన్ జరింపుచున్ ॥

వనవిహారవర్ణనము.

౧౪. సీ॥ పొన్నగున్నలనీడఁగన్నెమావులజాడ మురియుచు డాఁగిలిమూఁతలా
డు| వృక్షపుంజంబుల వివిధకుంజంబులనలరుఁదీవెలలను య్యాలలూఁగుఁ । బుప్పొడులచె
రంట్లఁగప్పరపుటనంట్లనొప్పగా వెన్నెలకుప్పలాడుఁ| బొదరింటిపట్టులఁ జదరంపునట్టు
లఁబంతు గాగోరింటబంతులాడు । వెడకిపువ్వులఁ జిదుముఁ దుమ్మెదలగదుము । ఫలరస
ములఁ బిల్చుఁ జిల్కలనుబిల్చు| సిరులు నలుదిక్కులను దీడి చెలులఁగూడి| శాళినుప్పొంగి చ
ద్రమతీలతాంగి॥ ౧౫. క॥ అంతటనొక ఋతుజ్యోతి । ష్మంతుని సుతఁ జూచి ప్రొద్దుజరుపుద
బలా| యింతులతో వనిలోఁగల| వింతలు జూతమ్ము రమ్ము వేడుకలలరన్ ॥ ౧౬. క ॥ విరి
బిండెకాయపండుల| విరివిన్వ నతరులు పిఱ్ఱపిఁగుచు ధరపై| నొఱఁగె నొకించుకగంటే ।
రిబోఁడీ నేఁడు నిక్కువిధ మేర్పడఁగన్ ॥ ౧౭, మ॥ నవసూనాంచితశాఖలా యెడనెడన్
రత్నాంకసానుప్రభం|దవులం బై గుమిఁగూడు కోయిలలు చెంతన్మేఘబృందంబు గాఁ|బ్ర
వణంబ్రాఁకులతాఁగులచ్చరలు గాభాసిల్లెడిన్ గంటెయా| చివురుంజొంపపుమావిమేరుగి
రినాఁ జెన్నొందుఁ జంద్రాననా॥ ౧౮. ఉ॥ కామిని యో యొకింత తుదఁగన్పడఁ జుట్టినపువ్వు
దండచే । నామికయొప్పు మెప్పన సితాంకసుధాకరుఁ డాల్పులీలఁ దాఁ । జామనచాయ
దొంటగిరిజావిభవంబలరారె చూడుమా । రామను ప్రోవుజేయుకపురంపుసదాశివలింగస
న్నిధిన్ ॥ ౧౯. మ ॥ పొలఁతీ వేవికసించుగాఁ గురువకంబున్ బొమ్మునం జేర్పఁగా । నల
రుం బొన్నఁగుచంబులాన విరిగో యన్నిక్కదే మేయనన్ । నలినాక్షీమణి యో ర్తునవ్వుచు

మున్నాఁగ భ్రమఱఁగాఁగిటన్। జెలిమిందాల్చినదేమొ నానదియుఁ జూచెన్నంబెకోపం
బునన్॥ ౨౦. క॥ చివురుంబయఁటఁ దెమల్చుచుఁ। బువుగుత్తుల నెడియుఱోజపుమ్మ ధుదు
గ్ధం। బవురయళిశిశువు కోసఁగెడుఁ। బ్రవిమలమతిఁ జూడుడీ వెబాలింత సఖీ॥ ౨౧. ఉ॥ క్రొ
న్ననవింటి రాయఁడదిగో చనుదెంచెనటంచుఁ జైత్రుఁడు। న్నన్నుతవైభవంబులరసంపఁగి
నూనె కురుంజునల్లడన్। బన్నినదీపపున్నిఖలబాగునఁ దత్కుసుమంబు లేర్పడన్। గన్నియ
గంటివేవిరి సెగ్రక్కునఁ దుమ్మెదజిమ్మచీఁకటుల్॥ ౨౨. క॥ స్మరతేజఃపుంజంబన। విరిమొ
గ్గలకింశుకంబు విరివిగఁ జెలఁగెన్। ధరణికివన్నెగఁ గంటే। విరహిణులీవనికిఁ జేరవెఱతు
రుసాధ్వీ॥ ౨౩. ఉ॥ అల్ల దిగోకచంబునకు నందము యీసహకారనవ్యస। త్పల్లవమెత్త
చేయనినఁ బక్కననవ్వుచుఁ బల్కెనో ర్తుయో। కల్లరియిట్లు యేలఁ బలుక న్సహకారసమీప
మొందితాఁ। బల్లవమెత్తునాయది త్రపారహితోజ్జ్వలమానసాబ్జయై॥ ౨౪. చ॥ కలకల
నవ్వి పైఁట వాలఁగన్ దమిఁ జేకొనఁ జేరునంతలోఁ। బలపలబీజపఙ్క్తిఁ గనుపట్టనొకించు
కప్రిలిదాడిమీ। ఖలమదెపక్వమైతొడిమఁ బానియిలంబడెఁ జంతగంటెనీ। పలుజిగిగు
బ్బలుంగని త్రపఁ బడిసీకటు మొక్కవైఖరిన్॥ ౨౫. సీ॥ పాటలేమిఁ బ్రియాళుపజ్జరాఁ
గదవమ్మ తెరలకఁ జూచెదు తిలకమబల। అలసితోయేల వావిలిచేతనుసురనమావిపైఁ జె
య్యేసేమ ఱవిదేమి। ప్రొద్దుఁ బుచ్చకుపొన్న వద్దసుద్దులుచేసి వదలవుయదెకురువకము విడు
వు। కలకలకొండగోఁగులసీడన స్వేదముమొగము వేల్చెదవు సంపెఁగకుఁ జేరి। పదములనుడ
స్నియయునుమి సెదవుయదియ। శోకవకుళంబులనుగింక సుడిసెనేమొ। తెఱవ సరిపోయి
వట్టువర్తింపవమ్మ। తెలియకంటిమియుక్కువ త్తెలిసెసుమ్ము॥ ౨౬. క॥ అనిపలుమఱుఁ
జంద్రమతీ। వనజాయతనేత్రితోడ వనివింతలుజ। వ్వనులంతయుఁ దెల్పుచువి। చ్చలవిడి
విరులుగోయఁ జతురత మెఱయన్॥ ౨౭. సీ॥ చివురులుగానకు మంచివురులు మరువేఁటకా
నికివిరహికిఁ గానివరయ। మళ్లియీపొన్నగొమ్మల్లగోయమునిక్కు కుందెదవేమిమాకం
దమునకు। గోరంటఁ జిదిమితోగోరంటనును గెంపు యదయితమానినీ పెదగదింపు। చంప
కం బెత్తిదాఁ చంబకపకనగి మొల్లలియ్యవదేమి మొల్ల మనియె। యేలకేదనిపాడెదోయే
లకిదిగో। చూచితిలకంబుగై కొనఁ జూచెజాణ। మావిభవమొందుఁ గేలంటమావిభవ
ము। దిరుగఁ గోయుఁడటంచు నొండొరులు నగుచు॥ ౨౮. ఉ॥ మచ్చికఁ జిన్నదొంటవడి
మాటెనుబైఁటనుబువ్వుబంతులన్। ముచ్చటజెందిపోనియక మూఁగెదరంచన నొర్తుబ
ల్కెఁ బో। ముచ్చటదీరదోయికనుముందరవత్సరమూర్పు తెచ్చుకో। త్మెచ్చగునేయటన్న
దిమిట్టి చెఱంగువిదిర్చి మెచ్చఁగన్॥ ౨౯. చ॥ లికుచఫలంబులంటియవలీలలలేమలుగో
యుచుండవా। రకయొకబోటిపయ్యెదచెఱంగుఁ దొలంగిన ముగ్ధయోర్తుకొం। చకవడి
వచ్చియచ్చెలికుచంబులు బట్టుక నుంచిపండ్లివే। యిఁకవిడనేనటంచననదేమని ఘొల్లున న

వ్విరందములన్॥ ౩౦. సీ॥ కుముదమ్ములవలనిక్కుముదమ్ములున్నవియల్లి నదదిగో యాయ
ల్లి చెంతఁ। గేతకి వెతకబోకేతతి గాడమ్మ మెఱయును దాలకరి మెఱయునపుడు। మిడిమే
లమేమి మామిడి నెక్కఁగలవ చిలుకమదె వ్రాలెఁ గింశుకముఁ గోయి । కరవీరమియ్యన
క్కరవీరలకు నేమి పొగడెదఁ జాతము పొగడలిమ్ము । మరువమెత్తకురమ్మ యామరువర
మ్మ। కన్నెరవు సేయకు వెయోండ గన్నెరకును। వేఱు సేతుర శేకురు వేరుదాఁచి। కొమ్మనవె
దాని నాకపాలుఁ గొమ్మ నీవు॥ ౩౧. క॥ అనుచుం బ్రసవాపచయం। బునఁ గోకిలశుకనినా
దములనొండొరులన్ । వనిఁ దచ్చన లాడుచుఁ జ । య్యన బడలికలొదవ వార్విహార
భ్రాంతిన్ ॥

వార్విహారవర్ణనము.

౩౨. ఉ॥ సారముఁ జంచరీకకులసారసకుక్కుటచక్రవాకసం । చారము దివ్య
గంధసుమజాతమరందరజఃప్రభావనీ । తీరముఁ బద్మినీకుముదదీపితనవ్యసుధాభనీరకా ।
సారముఁ జేరి మందవిలసత్పవనాగతశాంతఘర్మలై ॥ ౩౩. ఉ॥ కంగులడాల్చెలంగు ఆవి
కల్పడలించి చెఱంగు బంగరున్ । రంగులెసంగు వల్వలు దెరల్చుచుఁ బావడ దూముడిన్ గ
శల్ ।సింగపుఁ జిన్ని కౌనులను జిక్కఁగ దించి బిగించి కాంతులు। పొంగెడు మేనులందు దుటు
భూషలు కొన్ని దొలంగఁ జేసినన్॥ ౩౪. ఉ ॥ సందెడలంగఁ బయ్యెదలఁ జాటొకయించుక
లేక బాలికా। బృందపయోధరద్యుతులు చేర్చి సరోవరమందిరంబున । య్యిందిర వేడ్క వె
ల్వడిరహిన్ వనకేళినితీవెగుంపులోఁ । బొందుగఁ దీర్చిసట్టి నునుపుప్పొడి వెన్నెలకుప్పలో
యనన్॥ ౩౫. క ॥ జక్కవలు కొలనికైఁ దమిఁ । బక్కునగమకించుచున్నఁ బాలిండ్లెద
లన్। గ్రిక్కిరిసి పొదలసుదతులు। గ్రక్కున నీరంబుఁ జేరి కలకలనగుచున్॥ ౩౬. శా॥ ఏమే
చెల్లెబి తీనరాఁగదవెయే లేజాగు యోసక్కలో। తేమో నేవెఱతున్ భళాయెుఱుఁగమే
యీబూటకాలమ్మలా। రామెల్లం దిగరమ్మ మెట్లుకదు జీర్కాముందు గాఁబోకురా। వా
మల్లాడకనమ్మ చెల్లగదవో సమ్మానమున్ దొ్రియకే॥ ౩౭. క॥ అనుచు సరోవరమున న। వ్వ
నితలు రొుండొరులమీఁది వడిఁ జొరఁబడిర। త్యనుపమవిలాసకేళీ। జనితమహోల్లాసచ
తురసల్లాపములన్॥ వ॥ మఱియును॥ ౩౮. సీ॥ లకుముకి రీతిఁ గొంచక మున్గి నీటిచేడాలున
దవ్వులఁ దేలునదియు । నిలువకసరియీఁదఁగలవె జాలమ్మురమ్మంచు జంటమిటారి మిం
చునదియు। నెటుఁ దేలు నోయని యేమరు జెలితుళ్ళిపడ గ్రుంకి పాదంబులొడియునదియు
భయపడు విరిబోణి బలిమిలోఁ దుకు నీడ్చి పడ దొ్రిసి మొఱఁ బెట్టఁ బట్టునదియుఁ। బద్మ
లలోన మొగము నేర్పడకయుండ । గళము దొట్టంగ నిలువీఁత నిలచునదియు । శయ్యా
నొత్తగిలి జేరి జరుగునదియుఁ । గాఁగఁ జెలరేగియప్పడకఁజముఖులు ॥ ౩౯. క॥
లుఁ బొల్తుఁ జెలులు గలఁచన్ ।జలితోర్మికలంటిగదలెజలజంబులు వా। రలకుచగమనోరులు

గని। బలుపగఁ గ్రైదల్లడిల్లుపగిదిన్గోలనన్ ॥ ౮౦. ఉ॥ ఇంతియొకర్తు నీటఁబడి యీఁదఁగఁ
రాననఁ నేత్రశక్తి నా। ద్యంతము మద్విభూతి గొని హామిక నేటికిఁ జిక్కె నంచునో। వంతదొ
లంగి దాని బిసవల్లులు కాళ్ళను మేనఁజుట్టుకో। నెంతయు భీతి జెగ్గడిల నిందుముఖుల్విడిపిం
చిరయ్యెడన్ ॥ ౮౧. సీ॥ కచ్ఛపగ్రాహసైకతగభీరావర్త బిసకోకదరమీన లసితపద్మ।
శైవాలశోభిత సరసాంపగాతతుల్కంధి పైరతిసల్పు కడిమి మెఱసి। పదజంఘకటినాభిబా
హువక్షోరుహాగళనేత్రముఖవేణికలితరుచులు। సరసిపైఁ బర్వవిచ్చలవిడి తమిఁదొట్టిది
ట్టలై యీఁదుచుఁ బట్టి పెనఁగి। నీటనాఁడోరుముంచుచు నిగుడి చల్లు। లాటలను మించి
మేటులై సాటిదెరలు। బోఁటిగుమి జేరి రోటముర్జాటుకొనుచు। సలిలకేళి నివిహరించి
చంద్రముఖులు ॥ ౮౨. క॥ జలముల వెలుపడి మేనులు। నలకలు తడియొత్తి పైఁడియంచు
జెఱఁగువ। స్నెలదుప్పటములుగట్టుక। తళుకుంగంచుకము లెడలఁ దాల్చుచు పేడ్కన్ ॥
కడఁగిమునిస్త్రీలగాసిపఱచు । సతతహితమైత్రిశీలలోహితుఁడుదక్క । రక్కసుండ
దిమేదినీరాజవరుల । పేరడంచుచునెందునుమాలులేక । గరిమఁజెందుజనస్థానపురవ
నందు ॥ ౮౪. మ ॥ సవనోద్యోగములెల్ల మానితపముల్ జాలించిపెక్కేండ్లువి । ప్ర
రుల్ బ్రహ్మఋషుల్ మహర్షులుస్థలభ్రష్టత్వముల్ జెందిని । చ్చవిచారింపుచు నందఱ

గదిసిని విశ్వామిత్రునిం జేరియో। భువనఖ్యాతమహాతపోధనదయాంభోరాశిరక్షింపవే ॥ ౭౫. క ॥ వేయేలనీవెదిక్కని । డాయంజనుదెంచితిమిదిటుంబుగ దనుజుం। డీయెడమ్ముత్రిం జెండుటకును । పాయంబుఘటింపవయ్యపరమమునీంద్రా ॥ ౭౬. క ॥ అనవిని కౌశికుండిట్లనె । ననునిటుం బ్రార్థింపవలసెనా యెటుంగనాకో । దనుజుండు హరువరగర్వంబునం బ్రబలుడు వానిం జంపంబోసంగునె జగతిన్ ॥ ౭౭. మ ॥ వినుండెవ్వారికసాధ్యసింకొకటియుర్వింబాపకర్మంబులేం । పునగావింపంగ శంకనొందం డెవండో భూమీశుచేం గానివాం । డనితో బ్రస్గడు నీలలోహితుండుగాండాం యట్టివాండన్నన। ద్దనుజాధీశుండు మిత్రుండాతనికిం గాండా చాల చింతిం చంగన్ ॥ ౭౮. క ॥ అంటకునువేంజనియా నృపుం । బటుమతిబోధించియసురపాలునింబరిమా । ర్చుటకును బురికొల్పదనింక । దిటముగం జనుడంచు బంపిధీరాత్మకుండై ॥ ౭౯. సీ ॥ గాధేయముని శిష్యగణములతోం దర్లియంటనవంతీపురికరుగువేర । విని నృపాలుండెదుర్కొని నతుల్ ఘటియించి హెచ్చగుభక్తిం దోడ్తెచ్చి రత్న। పీఠంబుపైనుంచి ప్రియముతోనర్ఘ్యపాద్యమ్ములనర్చించి నధికవినయ । మునమీరువచ్చినపనిం దెల్పుం డేమిబంచిన ఘటించెదనిపుడనుచుంబలుక । మంతనంబుననికార్యమతముం దెలిపి । సమ్మతించనిజనపతిస్వాంతమలర । ధర్మబోధనం జేయునత్తపసితోడం । గూర్మినిట్లనె మదిలోని కోర్కెదెలియ ॥ ౮౦. గీ ॥ ప్రకటితాచక్రవాళపర్యంతభూమి । నేలుటకు నన్నిపుడనుగ్రహించవయ్య । సంగరావనిసఖుండైనసర్వజిత్తె । కాదుపరిమార్చదను పెట్టి ఘనునినైన ॥ ౮౧. ఉ ॥ నావినిగాధిసూనుండుమనంబుననీభువనంబులన్నియుం । గావంగడంగు కంటె నుపకారముగల్గునెమత్తపోధనం । బీవిధివెచ్చంబెట్టి కిం కసెన్నటికంచుదలంచిబల్కె భూ । పావినవయ్యనీకుసులభంబునం దన్మహిమంబుగల్గునే ॥ ౮౨. చ ॥ ఘనమతినన్ను వేండితివిగావుననట్లనె కల్గంజేతు నీ । తనువునగాందుచాలదురితంబులు చేసితివింక నొక్కనీ । జననమునందు ధర్మగుణచర్యలనాదుతపంబులో సగం । బనఘయొసంగంగైకొని నయంబున నేలుము సర్వధాత్రియున్ ॥ ౮౩. క ॥ అనియాదైత్యుని ననిం బొరిం । గొనంగానాడంబరచి నృపతిం గోరినయట్లా । ఘనదివ్యాస్త్రిచయంబులు । ననువుగనుపదేశమిచ్చి యరిగెన్ముని యున్ ॥ ౮౪. క ॥ అంతరణోద్యుక్తుండయియ। వంతీనాథుండుగూర్చవారనికడంకన్। దంతిరథతురగసద్భట । సంతానము భయదముగన సంఖ్యస్ఫురణన్ ॥ ౮౫. గీ ॥ వార్తవినిసర్వజిత్తు మర్వారుండగుచుం। బాలవంటి నానే స్తంభుంబడటు జేసి। కటకటా రాజుజడదారిగాండ్ల ముచ్చు । మాయమాటలువిని చెడిపోయెననుచు ॥ ౮౬. గీ ॥ యోధులను జూచి నరునమ్ముటుచితమగునె । హితుండనుచు గాని నీలతో హితుని నాయ । హితులకడలో హితుండౌట నెటుంగనైతి । నేనెటుంగునైతనపోటుగానితనము ॥ ౮౭. క ॥ కరుణంగాచితిగాకింకం । బోరిం గొనకనిలోనం దన్నుం బోనిచ్చెదనే । ధరననిపటుజ

యభేరిన్ । జళిపించెన్ క్షోణితలముసంక్షోభించన్ ॥ ౯౭. వ ॥ అంత శాత్రవ ప్రళయకాలనీలలోహితుండగు నీలలోహితధరాతలేంద్రుండు ప్రయాణభేరికా ధణంధణలదిగంతంబులుబగుల నగణితచతుర్విధ చమూసమూహంబులతోఁ దర్లి నిజాటోపంబు నిరాకరింపుచు జనస్థానంబుఁగడచి సర్వజిద్రక్షోనాథుండ క్షీణరాక్షసబలంబులతోఁ గదంగినంచాఁకి, సముద్రంబుసముద్రంబునుం దారసిల్లి నట్లఁక, మనుజదనుజ సేనాసందోహంబులుదలఁపడి కోదండసింజినీటంకారంబులును నుద్దండభట హూంకారంబులును నుత్తుంగరంగద్రథనేమీఘోషంబులునుదురంగహేషితంబులును మదద్విరదఘీంకారంబులును రోదసీకుహరఁబతిక్రమింపఁ బ్రదరంబులనేసియు గదలవేసియుఁ గుంతంబులగ్రుచ్చియు బట్టిసంబులఁదట్టియు శూలంబులనాత్తియుఁగరవాలంబులమొత్తియు ననేకప్రకారంబులందొమ్మిజగడంబులఁజిమ్మిరేఁగి యహర్నిశంబులు వింశతిదినంబు లెడతెగక పూర్వంబువర్ణింపనలవిగాని సుధానిమిత్తంబు బ్రవర్తించిన దేవదానవ యుద్ధంబునుకరించి భద్రదుందుభిరుద్రథకృగర్జితంబును నానావిధాయుధ ద్వాదశసూర్య ప్రకాశంబును గరుద్రవోద్వేల శిలీముఖ మహావాతంబునుమదసింధురకళేబర భూధరనరదానవశరీర మహామీనశిరోరుహ శైవాలస్యందనబృంద యానపాత్రానేక తురంగ తరంగయుతశోణిత సాగరంబుపొరల బెరయుసంగరప్రళయంబావహిల్ల యతిరథమహారథ యోధాగ్రేసర సేనానాయక సహితంబుగా ననేకాక్షౌహిణీసహస్రంబులు, ఢాకినీశాకినీభూతభేతాళానీకంబులు నోలలాడ నుభయవళంబులు నిరవశేషంబుగాఁ గ్రశ్శిన నిరువదియొక్కదినంబున మానవదానవానీకులు పొలివోని బంటుతనంబున నిల్చి దివ్యాస్త్రప్రయోగంబులు సేయుచున్న ద్వంద్వయుద్ధంబున నవంతీనాథుం డతిక్రమించి యసురమాయాడంబరంబడంచి బ్రహ్మాస్త్రప్రయోగంబున సర్వజిత్తుం దెగటార్చిన ॥

౯౮. మ ॥ కురిసెంఝల్లుననింగిమ్రానివిరిచిన్కుల్ దేవతాదుందుభుల్ । మొరసెంధిమితక్కృధిక్కృతులవేల్పుంబోంట్లయాటల్ దివిం । బెరసెన్ దైత్యునిచేజగత్త్రయము బెట్టాభయభ్రాంతమున్ । విరిసెంగాంతిజితార్కునాజిజయపృథ్వీనాథుయభ్యున్నతిన్

౯౯. చ ॥ హరిహరపంకజాసనసురాధిపముఖ్యులువచ్చిమెచ్చిభూ । వరునుతియింపఁగామునులవారితమోదరసాబ్ధిమగ్నభా । వరచితసాధువాక్యములవర్ణనసేయఁగమానవామరుల్ । మటిమటి నేఁడుగా బ్రతుకుచుండల గంటి మటంచు మ్రొక్కఁగన్

౧౦౦. చ ॥ వరమతిశిష్యకోటిగొలువన్ వడిగాధిసుతుండువచ్చిన । త్కరుణ ధరాలాధిపునిఁగౌఁగిటఁజేర్చుచువేవిధంబులన్ । గరిమనుతించినాజిమృతిఁగాంచినమానవసేననిందుఁజే । వెరఁగుగవేగమేయమృతవృష్టి ధరన్ బ్రతికించిమెప్పగన్ ॥ ౧౦౧. వనిచినహరిహరముఖ్యులు । మునులుందీవింపసారె మ్రొక్కుచువేడ్కన్ । జనసకలంబులతో। నను పమవిభవమునఁబురికినరపతియనఘా ॥ ౧౦౨. ఉ. ॥ కావునకౌశికుండు

తటిం గాంచి జగత్పరిరక్షణార్థమై । దా విభజించి యాత్మ సుకృతంబు నొసంగఁ ద్రిశంక
సూతికా । భూవిభు పావనంబయిన పూర్వభవంబున నేదయామతిన్ । నావుడు నావసిష్ఠము
నినాథునితోడ సుయజ్ఞుఁ డిట్లనెన్ ॥ ౧౦౩. క ॥ రక్షింపఁగఁదగు బాలుని । నక్షయలక్ష
ణుని లోహితాస్యు నదేలా । తక్షకుఁడు గఱచె నాశిశు । వీక్షితి నిట్లార్తిఁ బొందు టేమి
మునీంద్రా ॥ ౧౦౪. వ ॥ అనినఁ గౌశికుని శిష్యునితో మనువంశదేశిక సార్వభౌముం డిట్ల

లోహితాస్యుని పూర్వజన్మవృత్తాంతము.

నియె ॥ ౧౦౫. ఉ ॥ ఆదియుగాది నొద్దిక సురాసురులందఱు మందరాద్రిదు । గ్ధోదధి
పై చిద్రచ్చు సుధతో, రమతో, మణితో, శశాంకుతోఁ । బాదపపంచకంబుతో, యిభప్ర
భుతో, సితవర్ణ ఘోటితోఁ । బ్రోఁది గనుద్భవించి రటు పొందుగ నవ్వది వేవురచ్చర
ల్ ॥ ౧౦౬. క ॥ అందఱు లోకైకమహా । సౌందర్యశ్రీకళావిశారదులనఁ జెం । పొం
దివెలవెలఁదులయ్యుఁ బు । రందరునింగొల్తురట్టి రమణులలోనన్ ॥ ౧౦౭. క ॥ రం
భాసిభోరుచులల । రంభములన్ మౌక్తికముల రహిం గుసుమఖసం । రంభ సుమమావిజృం
భిత । రంభాయన నొప్పు నొకత రమ్యతరంబై ॥ ౧౦౮. చ ॥ వనితలు నందఱున్ మన
సువచ్చిన దేవవిటాలికూటమిన్ । దినదినమున్ సుఖింపఁగ మదిందన దృష్టి కినింపు గామి
నే । ఘనుననయినందగుల్పషక గర్వముతోఁ దన కాంతిరూపయా । వనములమాఱు లేక వి
వర్తిలె రంభ మనోహరంబుగన్ ॥ ౧౦౯. చ ॥ అలుకొకయింత లేక వడి నాజి ధరన్ దె
గినట్టి శౌర్యవం । తులనిలజన్మముల్ నియతితో ఘటియించిన సోమయాజిగుం । ఫులపతి
రంభణంబులకుఁ బొక్కుచుఁ జిత్తము కంటగించనం । దులసుఖలేశ మందక విఘూంతుద వేణి
జెలంగున ర్యొడన్ ॥ ౧౧౦. ఉ ॥ అక్కడయత్న రాజసుతుఁ డచ్చరబోటులలోన రంభ మే
ల్ । జక్కనిదంచు నచ్చటిభుజంగుల సంగతిఁ గోరదంచుఁ దా । నిక్కము విచ్చు మోహ
మెద నెక్కొనియుండఁగ నొక్కనాఁడు తన్ । గ్రక్కునఁ దంద్రియందు సముఖన్మున
కుంజనిరమ్మటంచు నన్ ॥ ౧౧౧. క ॥ అనిపించుకనఁటు రంభను । గనుఁ గొనఁ గాఁగ
ల్గినంచుఁ గడు పమకముతో । ధనదజుఁడు తర్లి వేడుక । ననిమిషపురిఁ జేరవచ్చె నతివిభ
వమునన్ ॥ ౧౧౨. ఉ ॥ ముందఱ నాహరీగడలు మ్రోయ భటావళి వెంటనంటి రా । వం
దిజనంబు గ్రమ్మి కయివారము జేయఁగ గుందనంపు మే । లందల మెక్కి వేడ్కఁ దను నచ్చ
రలందఱు మెచ్చి చూడ సం । క్రందను కొల్వుకేగ నమరావతి వీథులఁ గాంచె రంభయున్ ॥
౧౧౩. క ॥ కాంచిన్నననసానాగడ । కెంచపు మాష్టిఁ దుబెట్టు గెరలుచుఁ జెలిఁ దై ।
కొంచు నెదఁ దటాయించన్ । గొంచించక మొగలితేకు గుమ్మితిఁ జిమ్మెన్ ॥ ౧౧౪. ఉ ॥
ఉమ్మిన ధైర్యముం జెదరి చెంత సఖీమణిఁ గాంచి వింటివే । తమ్ముల దాయరూపు నై ఱతాళిఁ
గెరల్చు వసంతు నేఁపు నా । కమ్మని విల్తుకోపుఁ జెనకంగల చక్కని మోహనాంగునిన్ ।
గొమ్మ కొంచూడవమ్మ నలకూబరుఁ డాయితఁ డంబుజాననా ॥ ౧౧౫. ఉ ॥ చంద్రమఁ దా

కళంకుఁడు, వసంతుని చెల్వము రెన్నెలల్, రమా । నందనుఁడాయనంగుఁ డు, ఘనంబు
గ వారల నెంచ నేల మో । మందము నిత్యమై భవ మొయారపుఁ జక్కని ముద్దు డాలహా।
పొందెను వీనియందె సరిఁ బోల్పఁగరాదు జగత్త్రయంబునన్ ॥ ౧౧౬. ఉ॥ చక్కని దంచు
వేల్పు వెలచానల కన్నను సాటఁ బాటఁ బెం । పెక్కనటంచు దేవపతిటు లెవ్వరి సోయగ మెం
చనట్టి మేల్ । చెక్కులకత్తెనంచు దివితీవినుతింపఁగనుండు నాకయో । మక్కువ వీని
గాఁగిఁటను మత్తిలియుండినఁ గాక జెల్లునే॥ ౧౧౭. సీ॥ బహుబంధరతి కేళిపటిమ చేఁ
నిహోని పుంభావసంభోగముల బెడంగు । బాలయల్క బెడఁగు నగ్గలిక ను సుఖవారికలిత
వేళాద్వైన్యకౌశలంబు । బరిపరి పారావతరవాప్తిఁ జెలరేగి కలయుచుఁ గులికెడు గళ
వంబు । శుకము పండోడియు మచ్చికఁ జుక్కలేర్పడన ధరపానస్ఫూర్తిన డరుసొంపు ।
రసకాకోకశాస్త్రి ప్రసంగకలన । రూఢిగాంచఁగ నేర్చుమత్ప్రౌఢిమంబు। వీని కౌఁ
గిఁటఁ బ్రకటింపలేని నాఁడు । జన్నె పట్టిన ప్రాయంబు సఫలమగునె॥ ౧౧౮. మ॥ అనిదే
వేంద్రునిఁ గొల్వ నచ్చరలు రాఁగా వచ్చితా నచ్చటన్ । దనివారంగను చుండె శ్రీదజునిన
తన్ వాఁడు వీక్షించి యీ । వనితా సంతతి కెల్లఁ దాను సిరులివ్వన్ జాలి వర్తించుచ । క్క
నియాబోటి మెరంభ గావలయు భాగ్యంబచ్చెగాఁ జూడఁగన్ ॥ ౧౧౯. మ॥ దివిజు
నవ్వినన వ్వనీ, జనకుఁడుద్వృత్తిన్ బురిం జేరనీ । కపటిన్ దొ్రిచినఁ దొ్రియనీ, వినిశ్చి
శాంతుండు నన్ జుల్కఁ జే । యువగన్ జూచినఁ జూడనీ, గృహిణి దానుల్లంబునన్ ఖేద
మూ । రవె తన్ బొర్లినఁ బొర్లనీ, విడుతు నే రంభా పరీరంభమున్ ॥ ౧౨౦. చ॥ అనిమది
నిశ్చయింపుచు వియచ్చరవల్లభుఁ డాదరంబునన్ । జనిచిన సేగ వేవిడి దిపజ్జకు నంతటఁ
గొల్వు విచ్చి యా । యనిమిషభర్త యున్ జనియె నంతిపురంబునకల్లనప్సరో । జనము
లతోడ రంభయును జయ్యన నాత్మగృహంబు జేరియున్ ॥ ౧౨౧. క॥ విరహార్తిని జింతిం
పుచుఁ । బరితాపం బెలతనకు భయమానలకూ । బరురమ్మని స్మరకేళిన్ । స్థిరమతి భో
గింతు ననుచు ధీరాత్మకయై ॥ ౧౨౨. ఉ॥ శ్రీమహితప్రభావునకు శ్రీదజపౌళికి రంభ
క్తితో । వేమఱు మ్రొక్కి సేయఁగల విన్నపమే నిమలాత్మ నీపయిన్ । నామదినాటియు
న్నది ఘనంబుగ నమ్ముము రమ్ము వేగమే । యీ మెయి నీదు సొమ్ము సుమి యిప్పడె కొమ్మని
కమ్మ వ్రాయుచున్ ॥ ౧౨౩. క॥ చెలియొడిఁ బదిలము గానిడి । నలకూబరు చేతికొసఁ
గినయభాషల చేఁ । బిలుచుకరమ్మని పంచిన । వెలఁదియుఁ జనె వేగ వాని విడిదికిఁ జేరన్।
౧౨౪. మ॥ తళుకున్ జెక్కిటఁ గేలుఁ జేర్చి సఖి జెందంగ్గొట్లంచుఁ జిం । తిలుచున్నం
డియతండు దానిఁ గని నాతీ యెవ్వతే నీవనన్ । జెలి వేఁగమ్మ యొసంగి రంభ ననుఁ బంచెన్
మిమ్ముఁ దోడ్తేరమీ । రలు దావచ్చిన యప్పుడింటికిని రారా దాయ డే ఖేదమా॥ ౧౨౫
అళుకకమా యింటికి రా । వలదను చుట్టంబు నాక వాసములోనన్ । గలదో చూతము
యాచెలి । సలిగభయంబేల రమ్ము సద్గుణశీలా ॥ ౧౨౬. ఉ॥ నావుడు, నవ్వి, మోదము

మనంబునఁ బిక్కటిలంగఁ గమ్మయుఁ । భావమురంజిలంజదివిపల్మ ఉఁగన్నులనొత్తి
కొంచుభూ । పావళిలంబరంబులురయంబునబోటికినిచ్చి వేగమెం । తేవగఁ గుల్కఁ

నలకూబరశాపకారణము.

గాసొగసుదీటకనుంగవనుల్లసిల్లుచుఁ ॥ ౧౨౭. మ ॥ బురుసాకోకలుతైకజోళ్ళుసవ
రంబుల్ పున్గుజవ్వాజిక । స్తురియుఁ గుంకుమసర్వవస్తువులు భృత్యుల్ గొంచు వెన్వెంట
రాఁ । ద్వరచేఁదర్లియతండునాత్మసదనద్వారంబుదాటంగన । త్తఱిఁబామొక్కటిత
త్తుకాత్మజుఁడునుద్దండోగ్రగాత్రోన్నతిఁ ॥ ౧౨౮. చ ॥ దురదురనడ్డముంజనినదుశ్శ
కునంబనిదీనిఁజంపివేఁ। దరలిసమంచిదంచుదయఁదల్చకఁజేతిమహాసిదూసిని। బ్బరముగ
వెంబడిఁదఱిమిపంతముతోనిరుకున్కలైపడఁ । నటికిచలింపశాఘనదనందనుఁ డేగె
సురంభయింటికిఁ ॥ ౧౨౯. ఉ ॥ వచ్చిన రంభ దానెదురువచ్చిపదంబులమీఁదవ్రాలు
చుఁ । ముచ్చటగాఁగుచంబులెదమున్నబెడంగునగాటుపుందమిం । గుచ్చుచుఁ గౌఁగి
లించియటుగొంకుచుమోమరవాంచివేఁగరం । బిచ్చి విటాగ్రణిఁ బడకయింటికిఁదో
డ్కొనిపోయిపాన్పునఁ ॥ ౧౩౦. క ॥ పరమానందంబులనొం । డొరులకుఁదగ మా
నసంబులొక్కటెఱంగై । పరిరంభణసరసోక్తుల । నరమరయించుకయు లేనియంగజు
కేళిఁ ॥ ౧౩౧. సీ ॥ కులుకుగుబ్బలఱొమ్ముగ్రుమ్ము లేర్పడఁగ్రుచ్చితనివారఁగౌఁగిఁటన
నఁగిఁనఁగి । లీలనంటుకనప్పళిఁపుచునధరోష్ఠ కలితామృతముచూఱఁగొంచికొంచి ।
మణితంబులకుజొక్కిమాటికిమాటికిఁగొసరుచోఁజెక్కిలిఁగొట్టికొట్టి । కళలంటిహాయం
చుకన్నులచేలఁగానత్యంతదైన్యోక్తులాడియాడి । పరవశతఁజెందిచేష్టాప్రకరముడిం
ద । జవముసళ్ళభూపార్శ్వటముల్ సన్నగిల్లఁ । బరగుసౌఖ్యాంబుధినలకూబరునిఁదేల్చె రం
భసంభోగమునఁగడుజృంభణమున ॥ ౧౩౨. చ ॥ ఉపమఘటించుబంధములకొగ్గకయు
గ్గలికఁగడంగున । ట్టిపతిచమత్కృతుల్ వెరవుడించఁగనియ్యకనెయ్యమెట్టిదో । జ
పలతమూనియంగభవసంగరమూనిజయించుకాంతచే । నుపరతకేళిబాళివెలయుఁదె
ఱగంటిమిటారిమాటికిఁ ॥ ౧౩౩. గీ ॥ అటులనెడఁబాయలేనిమోహములవారలుం
డురానాఁడుమొదలదియుఁడనిమ్ము । తనయువృత్తాంతమావేల్పుమునివచింపఁ । దక్షు
కుఁడువించుదుఃఖించితక్షణమున ॥ ౧౩౪. చ ॥ సురపురికేగి యాధనదసూనునిఁబిల్చి
మహాగ్నికీలలఁ । గుటిఁగొనఁగాంచియోయినలకూబరనాసుతుఁ డేమిజేసెనిఁ । గ
అవఁగవచ్చెనోహాగరునంగనితిట్టెనొవట్టిహామికఁ । దెరలనిరాపరాధినివధించినకా
రణమేమిదెల్పుమా ॥ ౧౩౫. ఉ ॥ ఔర వధింపఁజేతు లెటులాడెను బాలునిఁజిట్టిగాలి
మూ । హారముగాదినాల్ గడపునట్టియనాథలుపేదలంచయో । యూరయపైతికల్మిగ
యుండుకుఁదాఁగుడువంగఁగట్టఁగాఁ । దీరగుఁగాకసిట్టియునఁదిట్టరె సన్మునులైన
గోరుచే ॥ ౧౩౬. చ ॥ మనుజుఁడవై జనించుమిఁకమర్త్యమునందఁటుతీర్చుకొందునేఁ।

బ్బనివడి నీపయిన్ బగఁ గృపారహితాయని తిట్టి యేగుచోఁ । దనయుఁడు బద్ధుఁడై ఖరిపెత్తం గ్గని దివ్యులసన్నుతిందనం । తనఁ బ్రతికించి దోడ్కొనుచుఁ దక్షకుఁ డందెను నాగలోకమున్ ॥ ౧౩౭. ఉ॥ తక్షకు శాపవేదనకుఁ దల్లడమందుచు దిక్కుఁ గానకా । యక్షకులేశ్వనందనుఁడు నార్తినిఁ జెందఁగ రంభఁ గాంచుచున్ । యక్షుఁడు కౌశికుం డతఁడు దక్కని చెవ్వరు దిక్కటంచుఁ దా । నక్షణమం దె మేనక గృహంబునకుం జనె నాథుతోడుతన్ ॥

నలకూబరశాపానుగ్రహము.

౧౩౮. సీ॥ ఘనవక్షమున సఖీ స్తనకుంకుమము మానసము దేలు కరుణారసం బనంగఁ । బచ్చి తేరెడు మోవి పలుగంట్లనని శంబు సల్పుచుం డెడు జపసరమనంగ । మొనయు కంఠము గోటి మొనఁ జీఱ ఘోషించు నిగమవిద్యారేఖ నీటనంగఁ । బ్రియ కౌఁగిలింతల మెయిగాజు నొక్కులవల జుట్టుకొను మోక్షవల్లులనఁగ । నలరి గద్దియఁ గూర్చుండి వలపుఘీంకి । కమ్మకస్తూరి చే మేనకావధూటి । వలుద గుబ్బల మకరికల్ వ్రాయుచుండఁ । గాంచెరఁటఁ శాపరహితుని గాధిసుతుని ॥ ౧౩౯. చ ॥ అఁటఁగనుచున్ బటూరబయలైన చనుంగవ పైఁటఁ జేర్పన । ట్టిటకురయంబుతోఁ డఁద్రపయీఁ డ్వఁగ ఘుల్లన నంగదంబులు । తక్కటముగ మ్రోయ దిగ్గున ముదంబున మేనక లేచి వేగన । చ్చటనిల కేగ మున్నె గని సాదరతన్ మునిరండురండనన్ ॥ ౧౪౦. క ॥ వినయంబును భయమును నె । మ్మనమునఁ జెనఁగొనఁగ వేగ మానిందు్రనకున్ । ధనదసుతుఁడు సాష్టాంగం । బెనయఁగ దండంబుఁ బెట్టి యెదుటన్ నిలువన్ ॥ ౧౪౧. చ ॥ గుదులుపిఱుందు దాక సమకుంచిత జానుయుగంబు గద్దియం । గదియఁగ మోడ్పు కేలు నొడికంబుగఁ జేర్చిన ఫాలసీమఁ ద । త్పదములు సోఁక మెల్ల భయభక్తుల మ్రొక్కుచు లేచి రంభయున్ । గొదుకుచు బాష్పవారి కనుఁ గొల్కులఁ గ్రుక్కుచు నోరగా నిలన్ ॥ ౧౪౨. చ ॥ ఇరువురు నిందువచ్చు పని యేమని మౌని యుపేక్షరంభ దా । సరగునఁ బల్కె మౌనికులచంద్ర మనాదురదృష్ట మెంతయున్ । వెఱవక విన్నవించెద దివిన్ విటవర్యుల పొందుఁ గోరకే । నరయుచు నీ కుబేరతనయాగ్రణికిన్ దగుకైతిఁ గ్రొత్తగన్ ॥ ౧౪౩. క ॥ పగవారిఁ గూడి దైవము । జగతి న్నరుఁడగుచు నితఁడు జనియింపఁగ జె । ట్టుగఁ దక్షకుఁడు శపింపన్ । దగనాకటి ఘటించెనేఁడు దయలేకనఘా ॥ ౧౪౪. ఉ ॥ ఈతనిఁ బాసి యెట్లు తరియింతు వియోగపయోధి నిందు మా । దాతయుఁ దల్లి తండ్రియును దైవము మీరని నమ్మి వచ్చితిన్ । భూతదయాసుశీలనుత పుణ్యనిధీ కడ తేర్పు మంచు రం । భాతరలాక్షి వేగఁ గడు పాదములం బడి లేవకుండినన్ ॥ ౧౪౫. శా ॥ లేలెమ్మం గనదక్షు కాజ్ఞ భువి మళ్ళింపంగ రాదైన నన్ । జాలా వేడితి గాన శ్రీదజుని యంశన్ భూమి జన్మించుఁ బో । వ్యాళాధీశుని శాపపద్ధతిగ విఖ్యాతంబుగా నొక్కరుం । డేలోకుం దెదునిం దెయుండఁగలఁడ శ్రీందాత్మజుం డెప్పడున్ ॥ ౧౪౬. వ ॥ అనియూఱడించి నలకూబరునిం గాంచి నీయంశంబున నొక్కరుండు హరిశ్చంద్రుండను చక్రవర్తికిం

నియించి బాల్యంబుననే తత్తకుశాపం బనుభవించి మగుడం బ్రతికి బహువత్సరంబులు భూతలంబునవర్ధిల్లి నిస్సుం జెందఁగలఁడుబొమ్మురంభాసంభోగంబున శాశ్వతవైభవుం డవై యుండుమనివారలంబనిచి కౌశికమునిసార్వభౌముండు మేనకం జూచి శీఘ్రింబవ చ్చెదనని కాఁగిఁటలాలిఁచి తపోవనంబునకుంజనియెసుయజ్ఞా: లోహితాస్యనకుం జెం దినతత్కోపద్రవవృత్తాంతంబు తెలిసెఁగవాయింప సేమైన నడుగవలయుదేయనినముకు శితహస్తుండై యంతకునకుఁజండాలత్వంబు ప్రాప్తంబైన కారణంబేమియనినశక్తిజ

వీరబాహునిపూర్వజన్మవృత్తాంతము.

నకుండిట్లనియె ॥ ౧౪౭. శా ॥ సాకేతాధిపుఁడౌత్రిశంకుఁడుహరిశ్చంద్రాహ్వయుం డారకా । రాకాచంద్రసభాస్యయండుఁగని వైరాగ్యంబుతోబాలున । స్తోకప్రాభవు రాజధానికినినచ్చోపట్టముంగట్టుచో । నాకాంతామణికొప్పగించిమది రాజ్యాకాంక్ష వర్జింపుచున్ ॥ ౧౪౮. చ ॥ అనుపమశాంతశీలతమదాశ్రమభూమికివచ్చిభక్తితోఁ। జనువునపత్పదంబులకుసాఁగిలి మ్రొక్కుచులేచినిల్చియో । మునికులవర్య బ్రహ్మసమ మూర్తిదయానిధిదేవనేనుగ్ర । కృనమెయితోడస్వర్గమునకుంజనునట్టు లనుగ్రహింపవే ॥ ౧౪౯. తే. గీ ॥ గురువనెడుమాత్రమేకాదుహరిహరాది । మేటివేల్పులమహిమముల్ మీకగలవు । జగములనుబ్రోవనడఁగింపఁజాలియుండి । ఘనతమెయితోడనను దివికనుపుటమదె॥ ౧౫౦. చ ॥ మతిఁగరుణించుఁడంచుఁబలుమాఱును వేఁడినవిప్రయయ్యయో । క్రతువులునూఱొనర్చినధరన్ బహువత్సరముల్ తపంబులు । ద్ధతి ఘటియించినన్ సకలదానముధర్మములెంత జేసినన్ । గుతుకముతోడ నాకమునకున్ మెయితోఁజనఁగూడదెరికిన్ ॥ ౧౫౧. క ॥ ఏపుణ్యంబులు జేసెతి। మాపదములకెరఁగినంతమయితోనేగన్ । ప్రాపించునొక్కొస్వర్గము । పోపొమ్మునృపాలవెఱ్ఱిపోకలివేలా ॥ ౧౫౨. చ ॥ మదిమదిరాజ్యమున్ విడిచిమంకుతనంబునఁజెందరానిమేల్ । పదవులుగోరఁగల్గునెతపంబుఘటింపుమొనర్చిమేనితోఁ। గదియఁగఁగూడకున్ననుసుఖస్థితిఁజెందెద వూర్ధ్వలోకమున్ । దుదియదిగాదటంచనినఁదుండుడుకేటికిఁ బొమ్ముయింటికిన్ ॥ ౧౫౩. మ ॥ అనుచున్ నీతియుఁగూర్మియున్ గనుపడంగానాడుమాపల్కులన్ । విని మార్ఖ్యంబున నాత్రిశంకుఁడనునుర్విన్ మాకు మీవంటిపా । వనుఁడౌ సద్గురుఁడుండియున్ దపముతేవంసల్పఁగానేలమి । మ్మనినేనమ్మిఁటవచ్చినందులకు బాగాయెంగదా యక్కటా ॥ ౧౫౪. క ॥ విశ్వామిత్రునివేఁడిన । నీశ్వరముఖులెల్ల మెచ్చనింతకుదయతో । శాశ్వతసశరీరస్వ । ర్గైశ్వర్యప్రాప్తిఁదనకునలవరచుఁడొకో॥ ౧౫౫. క ॥ మేలగునని యెంచకనున్న । పాలుఁడుననుఁగిన్కఁజూచిపల్కినసేనున్ । దాళకశపియించి తీఁజం । డాలుఁడవగుమంచుఁగోపమందినవింటే ॥ వ ॥ తత్షణంబ॥ ౧౫౬. సీ ॥ డొం

కునామముకుడివంకవంకరసీగకత్తియూరెయుఁదోలుఁగరమునందు। నల్ల నిపట్టియుఁగ
ళ్లుగాలునుసాఁరెఁబడఁబడబోయెడునాడలిమత్తు। మసిమంగలముచాయమై మొగంబువె
డంగునినుపకడెంబులునింగలంబు। గుఱిసెడుమిడిగుడ్లు నెఱచూపులనుసేఁపుమీఱడుమె
లిఁగొన్నకోఱమీస। లల్లనల్ల నదిండితాలెల్ల యనుడు। మేటిజవనిక జవనీటుపాటు
కెరలి। తోడఁజఱచుకొంచుబల్ కేకలిడుచుభయద। సరణిచండాలుఁడయ్యెఁద్రిశం
కుఁడపుడు॥ ౧౪౭. శా॥ మాతంగాకృతినున్న వానివిధముల్ మాకేయసహ్యంబుగాఁ।
గాతత్సన్నిధినుండకేగనతఁడుల్ గర్వంబుద్వేషంబులెం। తేఁద్రుళ్లింపఁగఁగౌశికాశ్రమ
ముకుల్ దీప్తంబుగాఁబోయియూ। ఘూతాఘప్రకటాత్ముఁగాంచిచలముల్ దుఃఖంబుశ
ట్టింపఁగన్॥ ౧౪౮. ఉ॥ సాఁగిలిమ్రొక్కి యిట్లనెఁద్రిశంకుఁడ నేనువసిష్ఠుఁ జేసిన।
న్నాగురువర్య నాకమునకున్నలిఁబంపవె మేనితోడనా। నాగమముల్ ఘటింపఁగని య
య్యయొకౌశికుఁ జెందనిఁతకున్। పగమ బ పఁడే దివికి వేఁడినయట్టులనంచుఁబల్కి
తిన్॥ ౧౪౯. క॥ మండిపడిజూచియోరీ। చండాలుఁడవగుమటంచు శపియించెను
ను। ద్దండతమాలటికంబును। దండిగనసుఁజెందెనిట్లుతత్క్షణమాత్రన్॥ ౧౫౦. గీ॥
శరణుశరణయ్యయోయతిసార్వభౌమ। నీవెదిక్కునిపచ్చుతినేఁడుదివికి। మేనితోఁబం
పెదవొలేకహీనజాతి। నైభరఁజరింపఁజేసెదో యార్యచరిత॥ ౧౫౧. క॥ మీచిత్త
మునాభాగ్యము। యేచంగఁబందనన్ను నీడేర్చెదవో। పాత్రిచర్యమహత్వంబున। నాచె
ళఁగుచుదయనుగాధినందనుఁడసిరెయెన్॥ ౧౫౨. ఉ॥ పేచనుదెంచిభక్తితనువేఁడిన
చోబలభేదిపీటికిన్। రాచసిరిన్ జెలంగుమెయిరంగలరన్ నినుఁబంపలేకనే। నీచుని
గాశపించెఁగదనీగురుఁడోయిత్రిశంకచూడునే। నాచకనిట్టిరూపముననంపెద నిన్ని
దెస్వర్గవాటికిన్॥ ౧౫౩. క॥ పొమ్మనిమంత్రమునుపడే। శమ్మొనరించిననలత్రిశం
కుఁడుకడుమో। దమ్మునఁజనెనతుత్రప। దమ్మునమునిసంఘుమద్భుతమ్మునఁజూడన్॥
౧౫౪. ఉ॥ ఈరహిఁగాధిసూనునభయంబుననేగుచుస్వర్గపట్టణ। ద్వారసమీపమొం
దనఁటువ సవుకొల్వుననుండియప్పుడే। వీరభటాళితోడఁజనుదెంచుయముండుతటాన
జూచియో। రోరిదెమాలపోఁతయటుకొందకనేడకువచ్చెదిచ్చటన్॥ ౧౫౫. వ॥ తెరువె
ఱుంగవాతోలంగుతలంగుమనఁగడుభయంబునఁగ్రక్కున మ్రొక్కుచు నయ్యా మనువం
శసంభవుండఁద్రిశంకుండనువాఁడ మద్గురుండగువసిష్ఠుంబ్రార్థింపితనుస్వర్గంబు గలు
గనను గ్రహింప మనినం దెగడిచండాలునిగా శపించినఁ బ్రాప్తంబైన తద్వికృతాకృతి
తోడఁజనుదెంచివిశ్వామిత్రునికిం దెల్పిన సన్మైత్రినాదరించి నాకంబునకుంబంచిన నేతెం
చెదమీరు విఘాతంబొనరింపకుండనుచు సకలంబు నెఱుంగఁజెప్పిన వికవికనవ్వి శమనుం
డునిజభటాళితోనిట్లనియె॥ ౧౫౬. గీ॥ రాఁజనఁగసులభమావేల్పు రాచవీడు। రాచ

సిరిమానికి నికొరాచలంబు! రాచబాపనిమాటకు రాఁజనునా కొ! రాచజడదారిలీలనీరాచమాల ‖ ౧౭౭. క ‖ నీనిమెడఁబట్టి నెట్టుఁడు । పోనీకుండనిన బింకమున నృపతియున । న్నోనీకున్నను గౌశికు । నానసుమీయనుచు నడుమనంతకుఁ డలుకన్ ‖ ౧౭౮. ఉ ‖ పూనికనింక గౌశికుఁడపోదొరయిచ్చటికొమునీంద్రుపై। నానయిడెన్ దడంబడకనక్కటయీ పెనుకొ్రత్తమాలయం । తైననుదప్పరాదమనకంచు వికావికనవ్వియుగ్రుఁడై। పీనిధరాస్థలింబడఁగ వేఁబడఁద్రోయుఁడటంచుఁబల్కినన్ ‖ ౧౭౯. క ‖ కదసి భటావలియతనిన్ । గుదియంగాఁబట్టికొట్టిగ్రుద్దుచుబలిమిన్ । బమగుదగూడుకవేడుకఁ । బదటిమిఁదలక్రిందుగాఁగఁ బడద్రోయనైషన్ ‖ ౧౮౦. సీ‖ శరణయ్యకావవే సరగ విశ్వామిత్రరక్షింపవే గాధిరాజతనయ । పాలింపవేనన్ను పరమతపోధనతామసించకఁబ్రోవవే మునీంద్ర । మొనసి స్వర్గద్వారమున నుండి పోనీక నిలఁబడఁద్రోయించె నిదిగోయముఁడు । తొప్పచుకు యెయ్యోమొ జోదిక్కు లేదిఁక నీమాట నమ్మితినిక్కమనుచు । ననిన నాలించి కౌశికుఁడాగ్రహమునఁ । జేతిజపమాలనటువైచి జింకతోలు । పెళపెళవిదిల్చుచును లేచి తెరలిజూచి । దండమండితపటుబాహుదండమెత్తి ‖ ౧౮౧. చ ‖ నిలునిలుమభ్రవీధిధరణీవరరాకుమటంచుఁబల్కినన్ । జలమున నిల్పియచ్చటఁద్రిశంకుఁడయోదివినందకేనునీ । యిలకును జెందకెందుగతియేమిమునీంద్ర వచింపవేయనన్ । గలఁగకు బ్రహ్మసృష్టి ప్రతిగా సృజియించెదమింటఁ స్వర్గమున్ ‖ ౧౮౨. సీ ‖ అనితక్షణంబున ననిమిషగ్రహతారకములనాకర్షింపఁగాధురీణ । నూర్ధ్వలోకంబెల్లనుత్తలపడజనస్థానముల్ దీటనుత్పాతమునకుఁ । గంజభవాండంబు గంపింప మేరువు గడగడవడఁకఁగాఁ బడమిగ్రుంగఁ । బొంగిపయోధులుపొరలంగఁబరికించి వనజసంభవుఁడు పేవచ్చి నిలచి। గాధినందను బ్రార్థింపగగనవాటి । నతఁడలత్రిశంకుకై స్వర్గమలవరింప । సమ్మతిల్లుచుఁగొన్ని నక్షత్రదివిజ । నికరములు బరివేష్టింపనిలిపె చనియె ‖ ౧౮౩. మ ‖ అలరన్ శాశ్వతసౌఖ్యలీలఁదలక్రిందై సంద్రిశంకుండుని । శ్చలతన్ మింటఁ జెలంగుచుండునదె విశ్వామిత్రమాహాత్మ్యమున్ । దెలియన్వింటె మునీంద్రుఁడప్పడెకదా దివ్యప్రభావంబుచే । నిలబ్రహ్మాదులసృష్టికిం బ్రతిగ నెంతేసృష్టి నిర్మించుటల్ ‖ ౧౮౪. సీ ‖ ఆఁటమ

—— శమనుని విశ్వామిత్రుఁడు చండాలునిగ శపించుట. ——

న్న కౌశికుఁడత్యంతకోపోగ్రమానసుండై రవిసూనుఁబిలచి । నాయాజ్ఞ నెంచక నన్ను దూషింపుచు శంకింపకారత్రిశంకుఁబట్టి । కుయ్యిడదివికేగనియ్యక పడఁద్రోయనెవ్వఁడవురపొట్ట కొ్రవ్వినావా । ఘాలాత్ము చేతిదెబ్బలుమానవింకనునింతవచ్చెనె గర్వమింతలోనె। యోరిచండాలయోనినినుర్విఁబుట్టు । వడిననిశపింపగడగడవడఁకియముఁడు। మసలక మహానిపాదపద్మములమీఁదఁ । దెప్పననువ్రాలి లేవక దిగులుఁ జెంది ‖ ౧౮౫. క ‖ కూ్రరుఁడగర్వోన్మత్తుఁడఁ । గారుణ్యసముద్రనీదుకడిమియెఱుంగన్ । నేరమి

శమియింపవలెన్ । ధారుణిసంత్యజుఁడఁగాఁగఁదగుదు నెయనినన్ ॥ ౧౭౬. సీ ॥ కరుణించి లేలెమ్ము తరణినందనయింక ధరణిలోనఁద్రిశంకతనయుఁడతుల । సత్యశీలుఁడు హరిశ్చంద్రుఁడు తద్రాజ్యసంపదల్ బాసియసంఖ్యమైన । యప్పుపైఁబడసర్వహీనతఁగాశికాపురములోనమ్ముడుబోవఁగలఁడు । గాననాగరఁబుఁగాఁచుతలారియాపీరసేనున కీవు వీరబాహు । వననిజాంశను జన్మించియందు నృపతి । పెలకుఁగైకొను మంతటఁ దొలఁగు శాప । మెపుడు దేహంబుతోడనె యెప్పటట్ల । నాత్మపురినుండు మాధిపత్యంబు వెలయ ॥ ౧౭౭. వ ॥ ఇంతటనైనను గర్వంబుమాని బుద్ధిమంతుఁడవై యుండు మమ్మని యానతిచ్చిన శమనుండును లేచి మ్రొక్కుచు నిజస్థానంబునకు జనియెనని చెప్పిన సుయజ్ఞుండు మునీంద్రా శనైశ్చరుండు కాలకౌశికుండగుటకుఁ గారణం బేమొకోయనిన వసిష్ఠుండిట్లనియె ॥

కాలకౌశికుని పూర్వవృత్తాంతము.

౧౭౮. గీ ॥ ఓరి త్వష్టృప్రజాపతి సారమతిని । నాత్మపుత్రి సంజ్ఞాదేవి నబ్జబాంధ । వునకుఁ బరిణయమొనరింపనినుఁడు గాంచె । నావనితయందు సమవర్తి నమనుమూర్తి ॥ ౧౭౯. సీ ॥ రవియంత నత్యంతరాగాత్ముఁడై పిక్కటుణమైనఁ బాయక సంజ్ఞతోడ । భోగింపుచుండ నప్పొలఁతియాతని మేని కాఁకలకోర్వఁగాలేకయోర్చి । యుండియుఁబుట్టినిల్లోకనాఁడు చూడనివగపును జేరి రేపమగనితోడఁ । జెప్పక తన నీడఁ జెలువగా నిర్మించి నేనె నీవై సుతుపైని నెనరు । నుంచి రక్షింపు మని యొప్పగించి యింద్రి । యింటికిని బోవ నత్తెఱఁగెల్లఁ దెలసి । నీతియేయిట్లు చనుదేర నాతికనుచు । నాత్మజను జూచి త్వష్టయనాగ్రహమున ॥ ౧౮౦. చ ॥ తురగివిగమ్ము పొమ్మనిన దుఃఖము నాచఁగలేక కాశ్యపై । నాతగియయొకడున్మమతనొందియెఱుంగక మందబుద్ధివై । త్వరపడి పుట్టినిల్లనుచు వచ్చిన చోజనకుండవయ్యునన్ । గఱకఱతో శపించితివిగా నిఁకదిక్కెవరంచు నేడ్చినన్ ॥ ౧౮౧. ఉ ॥ పుత్రిని నెత్తి వేమనసు బోర్లి దయన్వెతఁజెందకే తటి । ద్గాత్రివి తాశపించితినితప్పదు గోడిగవై సదాకురు । క్షేత్రవనాంతరంబుల వసింపుము నారసికొంచు వచ్చి నిన్ । మిత్రుఁడు ఘోటకంబయి రమించును శాపము దీరునంతటన్ ॥ ౧౮౨. క ॥ అనిపనుపఁ దురగియై యది । సనెరవియున్ జాయతోడ సంతతరతులన్ । దనిసెన్ నిజసతియనుచును । శనియను నాత్మజునిఁ గాంచెఁ జాయయు నంతన్ ॥ ౧౮౩. చ ॥ అనిశము ఛాయయున్ దనయుఁడై నశనైశ్చరుఁ జూచినట్లుధ । ర్మునియెడ ప్రేమఁ జూడదు యముండును నత్తెఱఁగెంచి యొక్కనాఁ । డనుపుగనఁకమందిడుకనాత్మజుఁ డమ్మని రాకరింపఁగాఁ । గనలుచు ప్రేసెనయ్యనుజు కాల్విఱుగన్ బడఁదన్నె నాయమున్ ॥ ౧౮౪. చ ॥ ఇనుఁడది గాంచి తాజననియేయగునేని నసూయనగ్రనం । దనునెడఁ జూచునా, యముఁడు దల్లి దియేయగునేని తన్ను నా । యనుజుని కాలుఁబోవిఱుచునా, తనభామిని గాదటంచు నె । మ్మనమున నిశ్చయింపుచును మానినిఁ గన్గొని పల్కెనుగ్రుఁడై ॥ ౧౮౫. ఉ ॥

ఎవ్వతెవీవు దెల్పుహరిణేక్షణయంచడుగన్ భయంబుచే । జవ్వనిబల్కె దేవవినుసంజ్ఞ స
దాముకురాంతరంబునన్ । నివ్వటిలంగఁదోఁచుతననీడసృజించినఛాయనయ్యమీ । కి
వ్వగఁ దెల్పఁబోకుమనియేగెనునాంటిగఁ బుట్టినింటికిన్ ॥ * ౧౮౬. శా ॥ సంజ్ఞా
భావనసైననిచ్చరతికాంక్షంగూడినన్నేలఁగాఁ । బ్రాజ్ఞత్వంబునఁజెందితిన్ దగదునన్
బ్రాణేశరక్షింపునా । యజ్ఞానంబుసహింపవేయనినసెయ్యంబొప్పవీక్షించిన । ర్వాజ్ఞుం
డయ్యునిజాంగనన్ దలఁపుచున్ రంజిల్లుమోహంబునన్ ॥ ౧౮౭. శా ॥ ఆజ్ఞోల్లంఘన
మాచరించెననిభార్యాదుర్నయంబెంచకే । యజ్ఞానుండునుబోలెనుండెనపురాయర్కుం
డుకామాతురుల్ । బ్రాజ్ఞత్వంబుఁ దలందఁజాలరుగదా బ్రహ్మాదులంతైనన । ర్వాజ్ఞుం
డున్ దనమేనుసామొసఁగఁ డేవామాక్షికిన్వేడుకన్ ॥ ౧౮౮. శా ॥ లోకంబుల్ దరి
యింపఁజేయుకడఁకన్ లోలత్వమున్ జెందకే । సాకల్ప ప్రభలన్ వెలుంగు ఘనుఁడా
సంజ్ఞావియోగాగ్నిబల్ । కాఁకన్ డస్సిమనోజతేజమునకున్ గంపించుచున్ వేగనా। ళీ
కాస్యన్ వెదకందలంచెమరుబాళిన్ హేళిదైన్యాత్ముఁడై ॥ ౧౮౯. సీ ॥ అఁటనిల్వసై
చఁకనప్పుడెతమమామయగుత్వష్టృగృహమునకరుగుదెంచి । యతనిశాపముచేతనశ్వ
మైనతెఱంగుసుదతివసించినచోటుదెలిసి । వచ్చి కురుక్షేత్రవనవాటి గోడిగై తెఱవ
యుండఁగఁదానుతేజియగుచుఁ।గడఁగిబల్మిరమింపఁగాఁదక్షణమ్మునఁగవలు నాసత్యు
లుగలిగిరంత । శాపమచ్చటదీరినసతినిసుతులఁ । దోడుకొనివచ్చిసతతంబువేడుకలర ।
సౌమ్యరుచితోడరతికేళిసంతతంబు । భానుఁ డలరించెనాసంజ్ఞభావమలర ॥ ౧౯౦.
క ॥ మునులేనిసవతినేనే । పనివడిగల్పించుకొంటిపాటించఁగరా । దనిసంజ్ఞాసతిఛా
యన్ । దనలోనిముడుకొనెనద్భుతంబుననంతన్ ॥ ౧౯౧. చ ॥ కరకరినంతనాసవతి
గన్నశనైశ్చరుఁబట్టిసంజ్ఞ స । త్వరముగనైమిశాటవినివైచినచోసమవర్తిచేతమున్ ।
విఱిగినకాలువిడిపడివేదనచేతఁదపించుచుండఁగాఁ । గరుణనుబ్రోచిరచ్చటి మృగద్వి
జసంతతులాదిసేంద్రజన్ ॥ ౧౯౨. ఉ ॥ అచ్చటికేగిగాధితనయాగ్రణిగన్గొని బాలుఁడౌశ
నిన్ । హెచ్చగుప్రేమతోడఁబదహీనుఁడుభానునిసూనుఁడంచుఁదన్ । బొచ్చెములేక
మేల్మమతఁబోషణఁజేయుచువానిభక్తికిన్ । మెచ్చిసమస్తవిద్యలనునేర్పిన సర్వకళా
ప్రవీణుఁడై ॥ ౧౯౩. సీ ॥ సకలమంత్రరహస్యచతురజ్ఞుఁడగుచుగురూపదేశముదృఢ
మూనియుర్వి । నతినిష్ఠతోనిరాహారుఁడై బహువత్సరమ్ములుతపముసుగ్రముగసలిపి ।
హరిహరవిధులచేవరములుబడయుచుగ్రహములలోమేటిగ్రహముగాఁగ । నక్షత్రమం
డలోన్నతపదంబుననుండురాశిముప్పదినెలల్ రహివసింపఁ । నటులనాశని దివ్యమహ
త్వమొంది । యఖిలజనులకుఁజాలశుభాశుభంబు । లొసఁగుచునునున్నవాఁడ దేవ్యో

---

* ఈపద్యప్రాసము విచార్యము.

మమందుఁ । బురుషభాగ్యంబు దెలియంగఁ బోలదెందు ॥ ౧౯౪. ఉ ॥ మంకుధనాశఁ
గౌశికుఁడు మా పయి నిచ్చలు మచ్చరంబునన్ । శంకవహింప కెంతయుఁ ద్రిశంకకుమా
రకుఁ డెన్నిరీతులన్ । బొంకెడునట్లు గాఁ జలము బూనుకఁ గైకొని రాజ్యమెల్ల బల్ । బిం
కపుటప్పు రాజు పయిఁ బెట్టుచుఁ గైకొనము న్నిదల్పుచున్ ॥ ౧౯౫. మ ॥ శనినిన్ బిల్చి
నవచ్చియాతఁడు నమస్కారంబుఁ గావించియో । మునిచండాంశ పని యేమి దెల్పుమని
నన్ మోదంబు సంధిల్ల నీ । వనభూమా కుపకారమొక్కటిదె సేయంగావలెన్ వింటివే।
యని తాఁ దల్చిన కార్యమెల్ల విననేకాంతంబుగాఁ దెల్పుచున్ ॥ ౧౯౬. మ ॥ వనితన్ జ
న్మసుతుం బాయునట్టి తటిం దా వాంఛింపఁ డే బొంకఁగా । జననాథాగ్రణి గావునన్ ద్విజ
నినోజన్ గాశిలోనుండి నీ । వనుమానింపక రాజుచేత వెలగా నజ్ఞాతునింబుత్రుఁ గై । కొ
ని యేలన్వలెఁ గాసిఁ బెట్టి కరినోక్తుల్ మీఱఁ గా నిత్యమున్ ॥ ౧౯౭. ఉ ॥ నా వినిమంచి
దంచుఁ జని, నాతి నొకర్తుకఁ గూర్చి రచిత్తనెం। తేవికృతాంగి భార్య గసృజించుక కాశిఁ జే
రియుండఁగాఁ । దా వెలమున్ శనైశ్చరుఁడు తప్పకఁ గైకొనెఁ గాలకౌశికుం। డై విభుచే
తఁ జంద్రమతి నప్పుడు నాత్మతనూజయుక్తగాన్ ॥ ౧౯౮. సీ ॥ ఛాయాత్మజుండైన శని
దొల్లనట్లంఘ్రిహీనుఁడై కాశికానూనకరుణఁ। బ్రబలుఁడై యున్నత పదముఁ జెందెను
నగ్రతనయుఁడై సంజ్ఞకు జననమైన । సమవర్తి పుణ్యపాపముల నేర్పరచుచు ధర్మరాజన
నెలుదక్షిణాశ । తురగియాయా సంజ్ఞతోఁ గూడి తపనుండు నశ్వాకృతి రమింప నాశ్వినే
యు । లుదయమగుచును వెజ్జులై త్రిదశకోటి । తముభజింపఁగ విఖ్యాతిఁ దనరుచున్న।
వారల గణింపనలవియే వారిజాప్త । సుతుల మహిమాతిశయము భూసురవరేణ్య ॥ ౧౯౯.
చ ॥ అనుచు సుయజ్ఞ వచ్చితడవాయెను బోయెదమంచు లేవఁజ । క్కన వడి లేచి సాగి
లఁగఁ గౌశికశిష్యుఁడు మ్రొక్కనట్లనే । జనపతియున్ సభాసదులు సమ్మతి లేచి నుతుల్
ఘటింపఁజ । య్యనఁ జని యెన్ వసిష్ఠుఁడు నిజాశ్రమభూమి కమేయతేజుఁడై ॥ ౨౦౦.
ఉ ॥ అంత నృపాగ్రణిన్ గని సుయజ్ఞుఁడు మద్గురు చెంతకేగెదన్ । స్వాంతమునందు మా
పయిన వశ్యము మీదయమఱ్వకుండుఁడీ । సంతతమంచు దీవనలొసంగిన లేచి నమస్కరిం
చి రా । జెంతొ ప్రియోక్తిఁ బంపవడి నేగుచుఁ గౌశికుఁ గాంచెనయ్యెడన్ ॥ ౨౦౧. చ॥

విశ్వామిత్రుని మనఃఖేదంబు సుయజ్ఞుండడుగుట.

జపముఁ దపంబు మానికడు జాడ్యతఁ గన్నులు మూసియొక్కపా । దపమున మెల్లనే యొ
ఱఁగి తాపము చేమదిఁ జింతఁ జేయు నా। తపసిపదాగ్రముల్ నొసలు దాకఁగ సాఁగిలి మ్రొ
క్కి లేచియో । తపనసమాన తేజ మతన్ గన వేమి విచారమేమకో ॥ ౨౦౨. ఉ ॥ తప్ప
ముద్రయంబు జేసితి వృథాయని యో, బహుమాయలెన్నియున్ । జపలత జేసినన్ నృప
తి సత్వము దప్పక నిల్చెనంచునో । నపరిమితార్తినాత్మ వెలయన్ గలఁగంగ బనేమి దెల్ప
వే । విపులమహత్వ తత్వసువివేకనిధానుఁడ వయ్యు సంయమీ ॥ ౨౦3. చ ॥ అనవిని తెప్ప

త్రిశిరుగానుతిఁ జేయుసుయజ్ఞు జూచినీ । వినయసుభాషితంబుల, వివేకముఁ జెందెనువ
చ్చుటిప్పుడా । జనపతిసుస్థిరుండయిరసాతలమేలుచునున్నవాఁడెనన్ । జెనకిన ఖేద
మీవిపుడుచెప్పినదెద్దియుఁ గాదువింటివే ॥ ౨౦౪. ఉ ॥ ఎన్నికనేతపంబుఁ బ్రయమెంత
యినన్ నృపమౌళిబొంకఁడ । ట్లున్నను దక్కవేమి యదియుండఁగనిమ్ము వసిష్ఠుపంత
మే । వన్నెకునెక్కెనెల్లి దమువచ్చెనటంచునుజూడుమాత్మనే । వన్నిటుగుండుచుంటి
నదిపాయ నుపాయములేకసద్గుణా ॥ ౨౦౫. క ॥ నావుడునవ్వివసిష్ఠుని । భావముస
ర్వజ్ఞ దెలియఁబడదేమీకున్ । దేవగణింపఁగనాతఁడు । రేవిధినిన్మిత్రుఁడనుచునెం
చన్ వలయున్ ॥ ౨౦౬. క ॥ బ్రహ్మఋషిశ్రేష్ఠుండా । బ్రహ్మసమానుండతండు ప
లుమఋని స్నే । బ్రహ్మణ్యపొగడుచుండెను । బ్రాహ్మణులకునధికమైన క్రౌర్యముగల
దే ॥ ౨౦౭. ఉ ॥ ఇంద్రునిబోటివీటిఘటియించినస్వర్గము దాల్చుమిన్నవా । గింద్రుని
సృష్టికిన్ బ్రతిసృజించినవస్తుసమృద్ధియున్ దయా । సాంద్రుఁడవై యొసంగునెడస
ర్వధరాతలమేలునాహరి । శ్చంద్రునివై భవంబునునిజంబుగమీమహిమంబుదెల్పఁగన్ ॥
౨౦౮. క ॥ నూడొక్కటియనుమటిదాఁ । గీడొక్కటియనుజగంబు కీర్తించుటకై ।
యీడొక్కటియనుగలదే । పోఁడిమిగామీకటంచుబోధించవలెన్ ॥ ౨౦౯. క ॥ తే
లెండనుశిష్యునినుడు । లాలింపుచుఁ దెలివిఁ జెంది యలరెడుమదితో । వేలేచి ప్రశాం
తుండై । దాలిమిజనెగాధిసుతుఁడుతపమునకధిపా ॥ ౨౧౦. వ ॥ అని మార్కండే
యుండుపాండవాగ్రజునితోవెండియునిట్లనెఁ దదనంతరంబ ॥ ౨౧౧. మ ॥ సరసజ్ఞుం
డనసర్వదిగ్వలయభూచక్రంబుఁ బాలించెను । స్థిరతన్ ధర్మము నాల్గుపాదములవర్తిం
చన్ బ్రకాశించివా । రిరుహప్రాకృతిఁ జక్రవాళగిరియే, క్రీడాద్రిగాఁ గేళికా । సరస
ఖ్యాతిగనంత్యవారిధిహరిశ్చంద్రుండఖండోన్నతిన్ ॥ ౨౧౨. సీ ॥ ఋగ్యజుస్సామసమృ
ద్ధఋత్విజ్మంత్రనినదమ్ములుపహ స్తనితము గాఁగ । దక్షిణాహవనీయ తతగార్హ పత్య
పానకశిఖావళితటిన్నికరములుగ । వరయూపబంధబంధురపశూత్కారఘోషనవఘ
నసంఘాంతరవము గాఁగఁ । బ్రోఁదిగ వ్రేల్చు స్వాహాదశబ్దసహితా నూనాజ్యధారలు
వానగాఁగ । హోమధూమౌఘసాంద్రపయోదకలిత । సరణిసంతతవర్ష ర్తుకరణినా
ప్ప । నెడపకడవిప్రవర్యులునడువుసవన । తంత్రబహులత కతనఁ దద్రాజ్యమనను ॥
౨౧౩ సీ ॥ జారుండుజోరుఁడాచారహీనుండునుదుర్మార్గచరుఁ డస్య దూషకుండు ।
గొండీఁడుకూరుండుగుటిలాత్మకుండును బాపుఁడుఁడునుగోపరోపమతియు । మిత్ర
వంచకుఁడుసామిద్రోహియుఁ గృతఘ్నుఁడునుదరిద్రుఁడుడంబుఁడునతిలోభి । తనవ
ర్ణధర్మంబుఁదప్పెడువాఁడును బరధనాపేక్షచేఁ బరఁగువాఁడు । లేఁ డొకండైన పు
ణ్యాత్ము లేగదయ్య । సాంద్రకీర్తిహరిశ్చంద్రచక్రవర్తి । లీలనాజ్ఞఘటిల్లఁ బాలించు స
ర్వ । సాగరావృతమేదినీచక్రమనను ॥ ౨౧౪. ఉ ॥ చిన్నలు, పెద్దలుండ మృతిఁ జెందు

టలుక్ బతిభక్తినాథుక । స్సన్నమెలంగకుండుదులలనామణియున్ వితృవాక్యపాలనా ।
భ్యున్నతిఁ జెందకుండుతనయుండునుగల్లరి నెందుఁగానమం । దెన్న త్రిశంకు నందనుఁ
డుయే లెడుసర్వధరాతలంబునన్ ॥ ౨౧౫. ఉ ॥ ఎక్కడఁ జూడ శ్రీహరిమహేశ్వరదై
వమహోత్సవంబులే । చక్కని గాంచఁ గోటిశతసంఖ్యలబ్రాహ్మణసత్రముల్ మతే । ది
క్కునజూడమార్గమున దిద్దినచెల్వగుచల్వచప్రముల్ । తక్కక నొప్పు నెప్పుడును దద్వి
భు రాజ్యమునందుఁ బొందుగన్ ॥ ౨౧౬. సీ ॥ సమయంబుఁ గోరివాసవుఁడు వాకిటనిల్వ
వీతిహోత్రుండు దీవించుచనఁగఁ । దనయాజ్ఞ భానునందనుఁ డొదలను డాల్పనురుభీతి
నైఋతియొదుగుచుండ । ఘనమణుల్ మకరవాహనుఁడిచ్చి పొగడఁగ ననిలుండు సార
భ్యమమరవీవఁ । దనపుష్పకం బిచ్చి ధనదుఁ డిచ్చకుఁడుగా హరుఁడు పల్మాఱు సఖ్యంబు
నడుప । నచ్యుతుండును నజుఁడా ప్తులగుచువచ్చి । నయములోడఁ గార్యాలోచనల్
ఘటింపఁ । బొలుపమరె హరిశ్చంద్రుప్రభుత్వమౌర । నీతిధైర్యపరాక్రమ రీతులలర ॥
౨౧౭. ఉ ॥ ఆకడగట్టుదొట్టి సకలార్ణవవేష్టితభూతలంబుశో । ర్యాకరుఁడౌ త్రిశం
కతనయాగ్రణికై వశమందియుండుటు । స్తోకచరిత్రయెక్కువమహోన్నతుఁ డౌమను
వంశచంద్రుకి । ల్లాకునఁ బంపసేతురుమహామహిసురాసురలోకపాలకుల్ ॥ ౨౧౮. మ ॥
వనజాప్తాన్వయచంద్రునాజ్ఞ దివిబర్వన్ లోఁగియే చేటఁదా । ఘనతన్ లెక్కకు మిక్కి
లౌపగిదిరొక్కంబుల్ సమర్పింపఁగా । ధనదుండయ్యెనురాజరాజురవియున్దడ త్తేజము
ద్వృత్తిగ్ర । మ్మినచెల్మిన్ జతగూడి నిల్వఁగఁగదామిత్రాఖ్యఁ జెన్నొందుటల్ ॥ ౨౧౯.
మ ॥ తురగస్యందనదంతిసద్భటచమూ దుర్వారఘోరంబుగాఁ । దరలం లేదొకనాఁడు
దిక్కులగలం దాటించఁగా మౌర్యయసం । గరభేరీధణధంధణార్భటులకై కయ్యంబులో
నోడివేఁ । బరిపంథుల్ శరణంబు వ్రాలుదురుతత్పాదాంబుజాతంబులన్ ॥ ౨౨౦. చ ॥
పరమసుఖస్థితిన్ వనజపాళిఁ జెలంగిముకుందుఁడిందిరా । సరసవినోదకేళి ననిశంబును ని
ర్భరుఁడై వసించుఁబో । సురపతియాత్రిశంకువర సూనునితో నతిమైత్రిసల్పని । ర్జరు
లను జెన్కఁగా వెఱచి రాక్షసకోటులడంగిపోవఁగన్ ॥ ౨౨౧. వ ॥ మహామహత్వం
బునఁ బుండరీకాక్షుచందంబున సకలరక్షకుండై త్రిలోకాధ్యక్షుండునుంబోలె లోకపా
లకులెల్లనెల్లప్పుడు ననుసరించుచునుండ మధ్యమలోకేశ్వరుండగు హరిశ్చంద్రుండఖండవి
భవంబున నయోధ్యాపట్టణరాజంబు రాజధానిగా భూచక్రంబుఁ బరిపాలించు నెడ ॥
౨౨౨. క ॥ సభనొక్కటి బహుసూర్య । ప్రభలం జెన్నొందిదివ్యరత్నాంశులస । ద్వి
భవముగఁ దనరమయుఁడా । విభునకు ఘటియించియిచ్చె విబుధులు మెచ్చన్ ॥ ౨౨౩.
సీ ॥ మగజాతిరతనంపుఁ ఘగఘగద్ధగితంబు మౌక్తికోద్రేకసమంచితంబు । ఘనసీల గో
మేధికవ్రాతఖచితంబు వైడూర్యమరకతవైభవంబు । వరపద్మరాగప్రవాళ బాహు
ళ్యంబు పుష్యరాగప్రభాపూరితంబు । జారుచంద్రోపల సాంద్రప్రదీప్తంబు ప్రస్ఫుట

రవికాంతిభాసురంబు । గాఁగఁబ్రాకారగోపురకలితశిఖర। వేదికాకవాటాంగణవివి
ధకుడ్య । దీపితాభ్యంతరబహుప్రదేశవితతి । గాన నగుసభ దేదీప్య మానమగుచు॥
౨౨౪. క ॥ ఇంతింతనిపరిమితమా । ద్యంతము లెంచంగఁదరమె నంబుజభవజం। భాం
తకులసభలయున్నతు । లెంతనుచునుధిక్కరించియెసఁగుక్ష్మధరణిక ॥ ౨౨౫. గీ ॥
దివ్యమాణిక్యకాంతులఁ దేజరిల్లు । కలితశిఖరాళిరేఁబగల్ దెలియనీక । స్వర్గతలమె
ల్ల వెలుఁగింపఁజాలునయ్య। దానియౌన్నత్యమెంచఁగాఁదరమెయధిప॥ ౨౨౬. ఉ ॥
ఆసభలోనవేడ్కసకలావనినాథులుగొల్వదివ్యసిం । హాసనసంస్థితుండగుచునంబుజ
సంభవువైఖరింసదా । భాసురలీలధర్మపరిపాలనఁ జేయుచుసర్వశాత్రవ । త్రాసక
రప్రతాపమహితస్ఫుటశౌర్యవిహారశీలుఁడై ॥ ౨౨౭. గీ ॥ ధర్మపత్నిచంద్రమతితో
ధరణిఁబెక్కు । లశ్వమేధముల్ విశ్వజిద్యాగముఖ్య। సవనములొనర్చుచునుహరిశ్చం
ద్రుఁడంత । నాత్మఁదలఁచెనురాజసూయంబుఁజేయ ॥ ౨౨౮. వ ॥ తలంచివసిష్ఠు రా
వించితదనుమతంబున శ్రీహరిభక్తియుక్తుండై చక్రంబునాకర్షింపఁజనుదెంచు నెడ నా
సుదర్శనంబునాజ్ఞాపించినఁబోయినిజతేజంబున నిశ్శత్రుభూయిష్ఠంబు గావించుకతంబు
న రాజసూయంబునకు సకలవిశ్వంభరాధీశులు కప్పంబులుగొనుచు నేతెంచిన ॥౨౨౯.
సీ ॥ మేరుసమానచామీకరరత్నదీప్తస్యందనంబులుపద్మసంఖ్య । మణిఘంటికాఘణం
ఘణనాదరంజితసమదసామజఘటల్ శంఖసంఖ్య । సింధుదేశారట్టగంధర్వజాతకం
ఖాణసంఘాతంబుక్షోణిసంఖ్య । వరభృత్యవర్గసుందరపరిచారవధూటికాతతికోటి
కోటిసంఖ్య । సారధనదివ్యరత్నకోశంబులెన్న । నగణితంబగుభూరిసహస్రసంఖ్య ।
తేజరిలుసర్వమేదినీరాజవరులు । గరిమఁజనుదెంచియర్పింతురికాన్కలపుడు ॥ ౨౩౦.
క ॥ ఆరూఢిహరిశ్చంద్రుఁడు । దారారత్నంబుతోడఁదగదీక్షితుఁడై । వారకటుఁబ్ర
వేశించెను । ధారమతిక్షాసవనశాలధన్యాత్మకుఁడై ॥ ౨౩౧. గీ ॥ వామదేవభరద్వా
జవాలఖిల్య । కాశ్యపాగస్త్యనారదకణ్వకుత్స।కపిలదూర్వాసజమదగ్నికౌశికులును।
నేనుమొదలుగనఖిలమునీంద్రులెల్ల ॥ ౨౩౨. క ॥ చనుదెంచితిమంతటన । వ్వనజాక్షు
శశాంకజూటవాణీశులునా । యనిమిషనాథుఁడుసకలగ । గనచరులేతెంచిరధికకౌ
తూహలులై ॥ ౨౩౩. సీ॥ కౌశికమునిబ్రహ్మగాఁగవసిష్ఠుఁడధ్వర్యుండుగనుభరద్వా
జమునియు । హోతగాగౌతముఁడుద్గాతగాఋషులెల్లఋత్విక్కులై యెసఁగసర్వ।
నిగమఘోషంబులునింగిముట్టననూనమంత్రతంత్రోద్దీర్ణమహితమగుచుఁ । బరిపూర్ణ
వస్తుసంభరితమై దేవతల్ ప్రత్యక్షముగహవిర్భాగచయము । వేడ్కఁగైకొనుచుండని
ర్విఘ్నమునను । సగణితధరాధరగజఘటాశ్వబృంద । దాసదాసీహిరణ్యగోదక్షిణ
లును । సాంగముగసల్పెయాగమాచక్రవర్తి ॥ ౨౩౪. సీ ॥ ప్రత్యహంబిడినపాత్ర
ములనునిడకనుబరగఁ బెట్టెడుపైఁడిపళ్ళెరముల । నొకయచ్చుదముబ్రాహ్మణోత్తము

శ్రీ భుజియింపనందొక్క శుకము గోవిందబెట్టు । శుకములర్బుదసంఖ్యనొకసారి గోవింద
యనమ్రోయు నొక భేరి తనకుదాన । భేరులర్బుద మొక్క పెట్టగా వడి మ్రోయ నొక ఘంట
ఘణఘణానరవమ్రోగు । నట్టి ఘంటలు నద్భుతమధ్వరంబు । నెన్నిదినములో యెడతె
గకన్నిదినము । లింపలర మ్రోయుచుండ వర్ణింపదరమె । ధరహరిశ్చంద్రుడీడున
న్నదానమహిమ ॥ ౨౩౫. చ ॥ అసమమతిం ద్రిశంకతనయాగ్రణి యిచ్చు మణీసువర్ణ
కో । ట్లసదృశకాంతిగావలసినంతయు గైకొని విప్రులర్థులున్ । మసలక నెల్లెడ
గడమ మాటిచనంగదరత్నగర్భనా । వసుమతినాధరాతలమువాడుక గాంచెను బో
నిఘంటునన్ ॥ ౨౩౬. వ ॥ అట్టి రాజసూయాధ్వరంబున బ్రహ్మాదిదేవతాధిశులును,
పాతాళోర్ధ్వలోకవాసులౌ పవనాశనవివిధసురానీకంబులును, సకలభూతంబులును,
పితృదేవతలును, మహర్షిగణంబులును, పంచాశత్కోటివిస్తీర్ణతాఖండభూమండలం
బునంగల నానావర్ణసంభూతులగు జనంబులును భక్తివినయసంభావనమణిభూషణాంబ
రధనకనక వస్తువాహన భోజనతాంబూల కుసుమపరిమళద్రవ్యాదుల దృప్తిం జెందని
వారెంమును మందునకుంగానముగదా తదనంతరంబ ॥ ౨౩౭. సీ ॥ బహువైభవంబు
తో బ్రాహ్మణోత్తములతో సదమలమతిపుణ్యనదికిజేరి । సవనాంతమున వేడ్కనవభృ
థస్నానంబు సాధ్వీభార్యామణిసహితుడగుచు । సురదుందుభులు మ్రోయ సుమవృష్టి
గురియంగ నప్సరోగణము నాట్యంబు జేయ । నయిరావతారూఢుడై ఛత్రచామరధ్వజ
సంతతులును దద్దయు వెలుంగ । వనజభవవసిష్ఠాదులు స్వస్తిజదువ । మునిజనములునా
శీర్వాదములు ఘటింప । రమ్యమైన యయోధ్యాపురంబు జొచ్చి । చేరెనారాజు నిజగృహ
ద్వారసీమ ॥ ౨౩౮. వ ॥ అంతహరిహరబ్రహ్మేంద్రాదులు బహువిధంబుల స్తుతియిం
పుచు నిజస్థానంబులకుంజనిన సర్వమేదినీరాజన్యులును హర్షంబులదమతమదేశంబు
లకనిపించుకొని నంతఃపురంబు బ్రవేశించి చంద్రమతీసమేతుండై యిష్టోపభోగంబు
ల హరిశ్చంద్రసార్వభౌముండానందంబున మేదినీచక్రంబు బరిపాలించుసమయంబున॥
౨౩౯. సీ ॥ ఇలయెల్ల వర్షించు నెలమూడు వానలు సకలసస్యములు దున్నకయె పండు ।
మొదవులు ముమ్మాఱు పిదుకుచుండును బాలు ధాన్యరాసులు యిండ్లదలుగవేడు । నవ
రత్నములు పైడి నాణెంబులును బణ్యవీథుల బ్రోవుగా వెలయుచుండు । సారవంతింబులై
సంతతంబును బూచికాచి ఫలించు వృక్షంబులెల్ల । పుండరీకోత్పలకుముదాంభోజకోక
నదమధువ్రతశుకపికనాదసహిత । నిర్మలోదకపూరితాసేకరమ్య । చారుకాసారత
తులనిచ్చలుదనర్చు ॥ ౨౪౦. గీ ॥ ఇత్తెఱంగున బహువేలయేండ్లు లాది । చక్రవర్తియ
నాహరిశ్చంద్రుడేలి । యవనినంతట నుతులొహితాస్యవేడు । కనుసయోధ్యకుబ
ట్టంబుగట్టియపుడు ॥ ౨౪౧. క ॥ అమరేశ్వరుడనిపినను । త్తమ దివ్యవిమానమెక్కి
తగ జనిసతితో । దమిస్వర్గంబుననిందుని । సమపీఠినినున్నవాడు జననాధమణీ॥

సీ॥ వినవయ్యయిప్పుడేవినుపించినట్టియుత్తరహరిశ్చంద్రకథయితిహాస। రాజ
దిపూర్వరాజన్యచరితంబుపాపవిధ్వంసంబుపరమపుణ్య। కారణంబునుసత్యకలి
తంబుసకలధర్మాచారసన్మార్గసూచకంబు। బహుశుభావాప్తియుగ్రహచారదోషసం
హరమాహవవిజయప్రదంబు। గానజాలప్రియంబుతోఁగౌరవేంద్ర। యాలకించితిథ
న్యుండవయ్యనీవు। నాహరిశ్చంద్రురీతివిఖ్యాతకీర్తి। నొందిసన్నుతిఁగాంచెదవుర్వి
లోన॥ ౨౮౩. క॥ అనిమార్కండేయమహా। మునికౌంతేయాగ్రజునకుముదమున
వినుపిం। చినయీకథవ్రాసినఁజది। విన్గఁగల్గుఁజిరాయువధికవిభవోన్నతులుం॥

※ ఆశ్వాసాంతము. ※

మ॥ యమునాతీరవిహారహారమయతారానీకఘోరత్రివి। క్రమవేషాద్యనుకారకా
రణనరాకారోద్యమప్రకటా। త్తమరామాద్యవతారతారకగిరీంద్రక్షీరచంద్రాభ
ర। మ్యమహాకీర్తితరంగరంగదురుహస్తాబ్జాగ్రగోవర్ధనా॥ క॥ జన్యాంగణజితదితిజా।
నన్యసమానబలపూతనప్రాణయుత। స్తన్యాపానకుతూహల। ధన్యాత్మాభీష్మమో
క్షదప్రావీణ్యా॥ మందాక్రాంతవృత్తము॥ శ్రీవత్సాంకాకమలనయనాసింధురాధ్యక్ష
పోషా। భావాతీతప్రగుణసుగుణాభావబాహుళ్యవేషా। జీవాభేదద్వైత్యరహితమతస్థే
మతత్వాంగభూషా। దావాగ్నిప్రాయశితశరసంధానవార్ధిప్రశోషా॥

※ గద్యము ※

ఇది శ్రీమద్వేంకటేశ్వరవరప్రసాదలబ్ధసారస్వతవిచిత్రహరితసగోత్ర పవిత్రాప
స్తంబసూత్ర శృంగారకవిత్వవైభవ తక్కెళ్ళపాటి వేంకటపతి మంత్రి తనూభవస
రసపాండిత్యలింగనామాత్యప్రణీతంబైన నుత్తరహరిశ్చంద్రకథయను మహాప్రబంధం
బునందుఁ జంద్రమతీహరిశ్చంద్రులపూర్వదేహంబున హాళికాంగనయగు కలకంఠరా
నీలలోహితరాజన్యులవృత్తాంతంబును గేదారగౌరీవ్రత మాహాత్మ్యంబును, నీలలోహి
తుండాహవంబున సర్వజత్తను దైత్యునింజెగటార్చుటయును, రంభానలకూబరసమా
గమంబునుదక్షుకశాపంబున నలకూబరుండు చంద్రమతీహరిశ్చంద్రులకులోహితాస్యుం
డై జన్మించుట యుఁద్రిశంకుండువసిష్ఠుశాపంబునఁజండాలత్వంబువహించికౌశికా
నుగ్రహంబుననంబరంబునవసియించుటయుఁగౌశికుశాపంబున యముండువీరబాహుం
డైజన్మించుటయు, సూర్యనందనులైన యమశనైశ్చరాశ్వనేయులజననప్రకారంబును,
శనైశ్చరుండు కాలకౌశికుండగుటయు, నుయజ్ఞుచేతఁదెలుపంబడి విశ్వామిత్రుండు
మనఃఖేదంబువిడిచి తపంబునకుంజనుటయు, హరిశ్చంద్రుండువసుంధరాచక్రంబుఁబా
లించుటయు, రాజసూయాధ్వరంబొనర్చుటయుఁజంద్రమతీహరిశ్చంద్రులు లోహితా
స్యునకుఁ బట్టంబుఁగట్టి స్వర్గాగమనంబునొందుటయు ననుకథలంగలది సర్వంబును

జతుర్థాశ్వాసము సంపూర్ణము.

ఈగ్రంథమందలితప్పొప్పులు.

తప్పు.	ఒప్పు.	పుట.	పద్యము.
నాఁడలను	నాడలను	3	4.
ప్రయాణకలునన్	ప్రయాణకలనన్	6	19.
సుయజ్ఞు గాంచ	సుయజ్ఞు గాంచి	7	21.
బాణుఁడుయమరిం	బాణుండమరిం	19	23.
హితులుయనూర	హితులునూర	19	28.
సర్వసుందర	నవ్యసుందర	21	49.
మహత్వత	మహత్వంబు	23	70.
గ్రాహంబుచేఁజిక్కు	గ్రహముచేఁజిక్కిన	26	102.
దూర్వాసుని	దూర్వాసోగ్ర	26	102.
యఘనాశా	ఖలనాశా	27	108.
పున్నిగ్గుల	పుజ్జగ్గుల	33	7.
ధ్వజ	ద్విజ	34	11.
దీవెలల	దీవియల	34	14.
రోటముర్	రోటముల్	37	41.
సంకు	సుంకు	37	43.
జంద్రమతీ	జంద్రమతిన్	37	44.
యిట్లనెయారాచ	యిట్లనెనారాచ	38	52.
పలరించుయధరంబు	మలరించునధరంబు	39	65.
రాలుయటంచు	రాలునటంచు	40	73.
వెక్కురువెత	నక్కఱవెత	47	154.
తిపతనూభవ	పతితనూభవ	49	గద్య.
సన్నుతులిడుచున్	లన్నుతులిడుచున్	56	67.
మెంచఁగాఁబౌలోమిసుర పతిపుట్టింపరాణియయ్యె	మెంచఁబౌలోమిసురపతికిఁ బట్టంపురాణియయ్యె	57	73.
సుఖంబుఁచేకొని	సుఖంబుఁజేకొని	58	75.
నీలలోహితుని	నీలలోహితుని	59	95.
లోకంబుల్దరి	లోకంబుల్పవి	69	188.